

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



సంపుటి 11 | సంచిక 129
సోమవారం | 5 మార్చి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : చవితి తె.3.00, చిత్త రా.10.36, వర్జ్యం ఉ.6.26 నుంచి 8.02 వరకు, తిరిగి తె.4.23 నుంచి 6.02 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు సూర్యోదయం : ఉ.6.35 గం; సూర్యాస్తమయం: సా. 6.20 గం.



నేనే లీడర్

తృతీయ ఫ్రంట్ ఏర్పాటు ఖాయమే







• జై తెలంగాణ - జై భారత్ • భారతావనికి దశాదిశా చూపిస్తా • తృతీయ కూటమికి తొలి అడుగులు పడ్డాయి • మద్దతిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఫోన్ చేసి చెప్పారు • మద్దతిస్తానని పవన్ కూడా అన్నారు • 70 ఏళ్ల కాంగ్రెస్, బీజేపీ పాలనలో ఒరిగిందేమీ లేదు • ఢిల్లీలో కూర్చుని పాలకులు తమాషా చూశారు • ప్రగతి భవన్‌లో తెలంగాణ సీఎం కేసీఆర్ • కేసీఆర్ దన్నుగా నిలిచిన మమత, హేమంత్ సోరేన్ • ఇప్పటికే సీతారాం ఏచూరితో సమాలోచనలు • బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ మద్దతునిచ్చే ఛాన్స్ • కాంగ్రెస్ బలహీనపడుతుండడం తృతీయకూటమికి ప్లస్ పాయింట్

దేశ రాజకీయాల్లో కొత్త రాజకీయ కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానన్న తెలంగాణ ముఖ్యమంత్రి, గులాబీదళపతి కేసీఆర్ ప్రకటన జాతీయ రాజకీయాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. జాతీయ రాజకీయాల్లో తృతీయ కూటమి లేదా మరో ఫ్రంట్ ఏర్పాటుకు తాను ప్రయత్నాలు ప్రారంభించానని కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో వెనువెంటనే ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఆదివారం సీఎం కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. తృతీయ కూటమి ఏర్పాటు ప్రకటన నేపథ్యంలో కేసీఆర్‌కు ఆమె ఫోన్ చేసి మాట్లాడడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశ రాజకీయాల్లో మార్పు రావాల్సిన అవసర ముందన్న మమత, దాని కోసం మనమంతా కలిసి నడుద్దామని పేర్కొన్నట్లు తెలుస్తోంది. మమతతోపాటు, బీజేపీని సైద్ధాంతికపరంగా విభేదించే శక్తులన్నీ తృతీయఫ్రంట్‌తో కలిసి నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాప్తంగా బలహీనపడుతుండడం, యూపీఏ కూటమి భాగస్వామ్యపక్షాలు కూడా ప్రత్యామ్నాయ కోసం ప్రయత్నాలు ప్రారంభిం చాయి. రానున్నా ఎన్నికల నాటికి తృతీయ కూటమి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతాయని జాతీయ రాజకీయపరిశీలకులు భావిస్తున్న తరుణంలో, కేసీఆర్ అందర్ని విస్మయానికి గురిచేస్తూ థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై ప్రకటన చేశారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. తృతీయఫ్రంట్ ఏర్పాటును పలు ప్రాంతీయపార్టీలతోపాటు, వామపక్షపార్టీ నాయకత్వం సైతం కోరుకుంటోంది. అయితే ఈఫ్రంట్‌కు నాయకత్వం ఎవరు వహిస్తారన్నదానిపై సందిగ్ధత నెలకొంది. అయితే ఇప్పుడు కేసీఆర్ నేనున్నానని ముందుకు రావడంతో, ఇన్నాళ్లూ తృతీయఫ్రంట్ ఏర్పాటును కోరుకుంటున్న దేశంలోని పలు ప్రాంతీయపార్టీలు మద్దతునిచ్చే అవకాశాలు లేకపోలేదు. థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆదివారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు మిగతా 6లో

"కేసీఆర్ చేస్తున్న ప్రయత్నం హర్షణీయం. ఆయనకు అండగా నిలుస్తాను. బీజేపీని నిలువరించాలంటే ప్రత్యామ్నాయ కూటమి ఉండాల్సిందే. కూటమిని ముందుకు నడిపించేందుకు కేసీఆర్ వంటి నేత అవసరం"
- మమతా బెనర్జీ

"థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానని కేసీఆర్ చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. దేశంలోని చిన్న పార్టీలన్నీ ఏకమవుతాయని అనుకుంటున్నాను. కేసీఆర్ నిర్ణయానికి మనస్పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నాను."
- పవన్ కల్యాణ్

మేఘాలయలోనూ ఎన్‌డిఎ

6న సిఎంగా సంగ్మా ప్రమాణం


11 లో

• పారిన బీజేపీ ఎత్తుగడ • అతిపెద్ద పార్టీగా నిలిచినా అధికారానికి దూరం కానున్న కాంగ్రెస్ • గవర్నర్‌ను కలిసిన ముఖుల్ సంగ్మా

సెటిలర్లు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలి


2 లో

• ఉద్యమ సమయంలో 'ఆంధ్రా భాగో' అని కేసీఆర్ భయపెట్టాడు • రాజకీయ ప్రయోజనాల కోసం సెటిలర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నం • కేసీఆర్ ఎత్తుగడలను ఆంధ్రా ప్రజలు గమనించాలి • బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందన చూసి కేసీఆర్‌లో తీవ్ర ఆందోళన • ఆయన ఆరోపణలన్నీ అసత్యాలే • ప్రజలను పక్కదారి పట్టిస్తున్న కేసీఆర్: ఉత్తమ్

రణరంగంగా పులివెందుల

• అగ్ని రాజేసిన అభివృద్ధి చర్చ • ఇరు పార్టీ నేతల హౌస్ అరెస్టు • అయినా పులివెందులలో వైసీపీ టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ • పోలీసుల దిగ్బంధంలో పులివెందుల • ఇతర ప్రాంతాల నుంచి పార్టీ నేతలు రాకుండా చెక్‌పోస్టులు • ఇరు పార్టీల ఘర్షణలో ట్రాఫిక్ ఎస్ఐకి గాయాలు-ఆసుపత్రికి తరలింపు

వివరాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

తొలి అస్త్రమే రాజీనామా

• అద్దంకి బహిరంగ సభలో చంద్రబాబుకు వై.ఎస్.జగన్ సవాల్
• ఎంపీలంతా రాజీనామా చేస్తే కేంద్రం దిగివస్తుంది
• జన్మభూమి కమిటీలతో లంచాలకు తెరలేపారు
• ఊసరవెల్లికే రంగులు మార్చడం నేర్పుతున్న చంద్రబాబు



(అద్దంకినుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని, హోదా వల్ల రాయితీలు వస్తాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. హోదాపై సీఎం చంద్రబాబు నాయుడు పూటకో మాట మాట్లాడుతున్నారని, ఊసరవెల్లికే రంగులు మార్చడం మిగతా 6లో

అంతా ఇంతే!



వచ్చే ఎన్నికలనాటికైనా బలం పుంజుకుంటామో లేదో..

బడ్జెట్ బడుగులదేనా?

• జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి • తెలంగాణలో 59, ఏపీలో 54 శాతం బీసీలు • జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలి • ఈ బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తే సహించేది లేదు • బీసీ సబ్-ప్లాన్ అమలు చేయాల్సిందే • బీసీ కార్పొరేషన్‌కు.. ఫెడరేషన్లకు నిధులు కేటాయించాలి • చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించేలా తెలుగు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి • బీసీల పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలి • బడ్జెట్‌లో బడుగులను విస్మరిస్తే వచ్చే ఎన్నికలల్లో గుణపాఠం తప్పదని బీసీల హెచ్చరిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు ప్రభుత్వాలు ప్రవేశపెట్టే 5వ వార్షిక బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయించాలంటూ బడుగులు డిమాండ్ చేస్తున్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న తమ సామాజిక వర్గ ఓట్లతో అధికారంలోకి వస్తున్న పార్టీలు తమ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు మిగతా 6లో

పవన్‌కు సీమ గోడు పట్టదా?

- బీజేపీ ఎదుగుదలను ఓర్వలేకే విమర్శలు
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు రమేష్ నాయుడు

అమరావతి,సూర్యబ్యూరో: దక్షిణ భారతంలో బీజేపీ ఎదుగుదలను ఓర్వలేని కొన్నిక పార్టీలు ఆంధ్రప్రదేశ్ కు ఈపార్టీ ఏమీ చేయలేదంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నాయని బీజేపీ యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షమైన బీజేపీపై టీడీపీ నేతలు ఆరోపణ చేయడం సరికాదన్నారు. పవన్ జేఎసీ నివేదిక చిన్నపిల్లలను ఆట పట్టించే విధంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. బీజేపీపై నిందలు మోపేలా జేఏసీ నివేదికలో చూపిద్దామనుకొని పవన్ ఫెయిల్ అయ్యారన్నారు. ఏపీకి ఏంకావాలో పవన్ ఢిల్లీ వెళ్లి ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో పరిశ్రమలు వస్తాయని పలువురు టీడీపీ నేతలు రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కొన్న మాట వాస్తవం కాదా? అని రమేష్ నాయుడు ప్రశ్నించాడు. పెనుగొండ మండలంలో కియా మోటార్ ప్రాంతంలో 275 ఎకరాలను పల్లె,పయ్యావుల రైతుల నుంచి బెదిరించి భూములను తీసుకున్నారని ,దీనికి సంబంధించిన ఆధారాలు తమవద్ద ఉన్నాయన్నారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న భూములపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తృతీయ ఫ్రంట్‌కు నాయకత్వం వహిస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రత్యేక హోదా ఏపీకే ఇస్తే మరోరాష్ట్రానికి కావాలని కేసీఆర్ అడగరా? అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడఖాయమని ధీమావ్యక్తంచేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు రాయలసీమ గోడు పట్టదా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. సీమలో హైకోర్టు ఏర్పాటు ప్రతిపాదనపై ఆయన వైఖరేంటో చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జనసేన పార్టీలో కాలం చెల్లిన నేతలు, స్వయంప్రకటిత మేధావులు ఉన్నారని, జేఎఫ్‌సీ నివేదిక కోసం నిర్వహించిన సమావేశం వట్టి బూటకమని ఆయన విమర్శించారు. గతంలో పవన్ కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి దాని నిర్వహణకు కోటి రూపాయలు కేటాయించారని, ఇప్పుడు ఆ డబ్బు ఏమైందో చెప్పాలని రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. మరోవైపు టీడీపీ నేతలపై కూడా ఆయన విరుచుకుపడ్డారు.

'హోదా' గోదాలో నెగ్గేదెవ్వరు?

- ప్రత్యేక హోదాపై అన్ని ప్రతిపక్షాల పోరు
- స్పీడు పెంచిన వైసీపీ
- జోరు పెంచిన కాంగ్రెస్
- అంతే దూకుడుకు సిద్ధమవుతున్న పవన్ ?
- చిన్నగా హోదా పాట పడుతున్న అధికార టీడీపీ
- హోదాపై మాత్రం మౌనం ? ప్యాకేజీకే జై కొడుతున్న కమలం ?



(ఏపీ–పొలిటికల్‌బ్యూరో): రాష్ట్రవిభజన సమయంలో పుట్టుకొచ్చిన ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఇప్పుడు రాష్ట్రంలో సెంటిమెంటు అంశంగా మారింది. అంశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు ఢిల్లీలోనూ రాజకీయ వేడిపుట్టిస్తోంది. దీంతో అనివార్యంగా అన్ని రాజకీయ పార్టీలు ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై పోరును ఉధృతం చేస్తున్నారు. మొన్నటి వరకు ఏపీకి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని స్వాగతించిన అధికార టీడీపీ సైతం ఇప్పుడు కేంద్రం చేసిన అన్యాయం నేపథ్యంలో మళ్లీ పాత పల్లవి అయిన ఏపీకి హోదాకు అనుకూలంగా స్వరంపెంచుతోంది. దీంతో ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఇప్పుడు ఈ రాష్ట్రంతోపాటు ఢిల్లీలోనూ రాజకీయ వేడి రాజుకొంటోంది. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని గతంలో మునికోటి ఆత్మహత్యచేసుకోవడంతో ఒక్కసారిగా ప్రత్యేక హోదా సెంటిమెంటుగా మారి కేంద్రంపై ఏపీ ప్రజల ఆగ్రహావేశాలు పెల్లుబిక్కాయి. కానీ మళ్లీ ఆ అంశం కనుమరుగయ్యే పరిస్థితుల్లో కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు తన ప్రైవేటు మెంబర్ బిల్లు ద్వారా హోదా అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు. దీంతో మళ్లీ ఏపీలో ప్రత్యేక హోదా అంశం బలపడటంతోపాటు క్రమంగా సెంటిమెంటుగా మారే క్రమంలో ప్రధాన ప్రతిపక్షం వైసీపీతోపాటు, జనసేన, ఏపీ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు దీనిపై దూకుడు పెంచుతున్నాయి. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరగడంతో ఇతర ప్రతిపక్షాలతో అధికార పార్టీ గుర్రుమంది. ఈ బడ్జెట్‌లో అన్యాయం అంశం టీడీపీకి కేంద్రం నుంచి దూరం అయ్యేందుకు ఉపయోగపడిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ప్రజాగ్రహానికి అనుగుణంగా ఏపికి ప్రత్యేక హోదా డిమాండ్‌తో రాష్ట్రంలోని ప్రతిపక్షాలన్నీ స్పీడు పెంచుతున్నాయి. మరోవైపు అన్ని రాజకీయ పక్షాలపై ఒత్తిడిపెంచి తద్వారా ఢిల్లీపై ఒత్తిడి పెంచేలా ప్రత్యేక హోదాకోసం ఏపీలోని అన్ని పక్షాలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాయి. కాంగ్రెస్ పార్టీతోసహా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం పార్టీ ఆందోళన ఉధృతం చేస్తోంది. జనసేన కూడా ప్రత్యేక కార్యచరణతో ఈ అంశంపై పోరాటానికి దిగుతోంది. అధికార టీడీపీ ఇప్పటికీ హోదా అంశంపై ప్రత్యేక కార్యచరణలోకి రాకపోయినా ఒకప్పుడు ఏపీకి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని స్వాగతించిన ఆ పార్టీ చిన్నగా హోదా గళాన్ని ఎత్తుకొనే ప్రయత్నం చేస్తోంది. ఇక కేంద్ర నిర్ణయానికి కట్టుబడి రాష్ట్రంలోని బీజేపీ దళం ప్యాకేజీకి జైకొడుతూ మోడీ సర్కార్ ఏపీకి ఇచ్చిన నిధుల అంశంపై ప్రచారం చేసుకొనేందుకు సిద్ధమవుతోంది. ఈ పరిస్థితుల్లో ముమ్ముందు ఏపికి ప్రత్యేక హోదా అంశంమే అన్ని పార్టీలకు ప్రాణవాయువుగా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏ పార్టీ అయిన ప్రత్యేక హోదా అంశం చేపట్టాల్సిన అనివార్య పరిస్థితి దాపురించిందని వారు గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై పోరులో ఏ పార్టీ జనంను మెప్పిస్తుందన్నది ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది. ఆ హోదా సాధన పోరాట క్రెడిట్ ఎవరు తమ ఖాతాలో వేసుకొంటారు అన్నది రానున్న పరిస్థితులే నిర్దేశించనున్నాయి.

అన్ని పార్టీలది హోదా బాటే ? : రాష్ట్ర విభజన అనంతరం కొంత నైరాశ్యంలో కొట్టిమిట్టాడిన ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆ తరువాత అన్ని పార్టీల కంటే ముందే ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో గళం విప్పింది. అక్కడక్కడా ఆ పార్టీయే నిరసన గళం పెంచింది. ఆ తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం గళం ఎత్తినా తరువాత కొంత వెనకబడిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. కాకినాడలో జరిగిన యువభేరీతో మళ్లీ ఏపికి ప్రత్యేక హోదాపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక వామపక్షా పార్టీలలో సీపీఐ ముందుగా ఈ ప్రత్యేక హోదా గళం ఎత్తుకొంది. ఆ తరువాత సీపీఎం కూడా ఈ స్వరం పెంచింది. ఎన్నికలకు రెండేళ్ల ముందుగా జనసేన పార్టీ మరోసారి రంగప్రవేశంచేసింది. మరోవైపు సినీ నటుడు శివాజీ బీజేపీని వీడాక వ్యక్తిగతంగా ప్రత్యేక హోదా విషయమై ఆయన పోరాటం చేస్తున్నారు. గతంలో తిరుపతిలో ప్రత్యేక హోదా కోసం ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునికొటి ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ అంశం కూడా ముమ్ముందు వచ్చే ఎన్నికల ప్రచారంలో భాగమయ్యే పరిస్థితి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో సోమవారంనాడు ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ఢిల్లీకి తరలివెళ్లారు. ఈ యాత్రకు పాదయాత్రలో ఉన్న వై.ఎస్.జగన్ స్వయంగా జెండా ఊపి సాగనంపారు. ముమ్ముందు కేంద్రం ఈ విషయంలో స్పందించకపోతే తమ ఎంపీల చేత రాజీనామా చేయించి వారు జనంలోకి వెళ్లేలా వైసీపీ నాయకత్వం భవిష్యత్ కార్యచరణను రూపొందించేందుకు సిద్దమవుతోంది.

నాటి నుంచే రంగంలోకి కాంగ్రెస్ ? : ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై అన్ని పార్టీల కంటే ముందుగా కేంద్ర, రాష్ట్రాలపై నిరసనకు దిగింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చెప్పవచ్చు. గతంలో తిరుపతిలో ప్రత్యేక హోదా కోసం ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునికొటి ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆ ఆత్మహత్యకు బాధ్యులు కేంద్ర, రాష్ట్రాలేనని నాడు కాంగ్రెస్ పెద్ద ఎత్తున్న నిరసనకు దిగింది. మరోవైపు మునికొటి అంతక్రియల్లో ఏపి కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొనడమే కాకుండా ఏపీ ప్రత్యేక హోదా ప్రతిపాదనను తమ పార్టీ చేర్చితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దానిని నీరుగార్చిందని ఆ పార్టీ ధ్వజమెత్తింది. జాతీయ స్థాయిలో ఏఐసీపీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతోపాటు ఆ పార్టీసీనియర్ నేతలు సమయం వచ్చినప్పుడల్లా ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై గళం ఎత్తుతునే ఉన్నారు. తాజాగా హోదా, విభజన బిల్లు అమలుకోసం జాతీయ రహదారుల దిగ్బాంధ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విషయం తెలిసిందే. ఇక రాష్ట్ర విభజనను సమర్థించిన సీపీఐ పార్టీ ఏపిలో కొంత గడు పరిస్థితిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కానీ ఏపికి ప్రత్యేక హోదా అస్త్రాన్ని ఆ పార్టీ ఉపయోగించుకొని పోరాటం ఉధృతం చేస్తోంది. ఏకంగా ఆ పార్టీ బంద్‌లకు కూడా పిలుపునిచ్చింది. పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఇక సినీనటుడు ఏ పార్టీ జెండా పట్టకుండా వ్యక్తిగతంగా ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. అటు కేంద్రంలోని బీజేపీ నాయకత్వంపై ఇటు రాష్ట్రంలోని అధికార టీడీపీపై ఆయన విమర్శలు కురిపిస్తున్నారు. ఏపి మేధావుల ఫోరం చల్లా శ్రీనివాస్ తరపున ఇప్పటికే కొందరు ఢిల్లీలో ఆందోళన చేపట్టారు.

ప్రత్యేక కార్యచరణతో పవన్?

ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్నే లక్ష్యంగా చేసుకొని జనంలోకి విస్తృతంగా వెళ్లేందుకు జనసేన పార్టీ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ తన సన్నిహితులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా వచ్చే ఎన్నికల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సాధించుకోవాలని ఆయన పరితపిస్తున్నట్లు సమాచారం.

ఆంధ్రా సెటిలర్లు కాంగ్రెస్‌కు మద్దతునివ్వాలి

టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో స్థిరపడిన ఆంధ్ర సెటిటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. గతంలో టిఆర్ఎస్ తెలంగాణ జాగో, ఆంధ్రావాలో భాగో అంటూ భయపెట్టారని ఆయన అన్నారు. ఇప్పుడు రాజకీయాల కోసం సెటిలర్లను మచ్చికగా చేసుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారన్నారు. ఈవిషయాన్ని ఆంధ్రప్రాంత సెటిటర్లు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రకు ప్రజా స్పందన చూసిన టిఆర్ ఎస్ బెంబెలెత్తి పోతుందన్న ఆయన, తమపై అనవసర ఆరోపణలు చేస్తూ అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాన్ని ఆపార్టీ నేతలు చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీకి చెందిన మాజీ శాప్ చైర్మన్ రాజ్ ఠాకూర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు పల్లె కృష్ణారెడ్డి, నిజామాబాద్ జిల్లా నాయకులు, జంట నగరాల నుంచి నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి మధుయాష్కి, మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ 2014 ఎన్నికలలో తనవద్ద డబ్బులు దొరికాయని పదే పదే టిఆర్ ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, ఆ కేసును హైకోర్టు కూడా కొట్టి వేసిందన్నారు. ఎన్నికలు అయిపోయాక ఏదో ఒక వాహనంలో లక్షా 57 వేల రూపాయలు దొరికితే అవి తనవని కేసులు పెట్టారన్నారు.

హోదా రాదని తెలిసీ వైసీపీ డ్రామాలు : టీడీపీ

ఢిల్లీ,సూర్యబ్యూరో: రాష్ట్రానికి ప్రత్యేకహోదా రాదని జగన్‌కు తెలుసునని, రాజకీయ లబ్ది కోసమే ప్రత్యేకహోదా పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని టీడీపీపీ కార్యాలయం అభిప్రాయపడింది. ఏప్రిల్‌లో వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తే ఉపయోగం లేదని కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో పేర్కొంది. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం ఓడిపోతుందన్న విషయం వైసీపీకి తెలియదా అని ప్రశ్నించింది. ప్యాకేజీ ఇస్తామని కేంద్రం మోసం చేసిందని, హామీల అమలుకు కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తెస్తున్నారని టీడీపీపీ కార్యాలయం అభిప్రాయపడింది.

గజ్వేల్‌లో అసలు కేసీఆర్ గెలుస్తారా?


★106 కాకపోతే 112 వస్తాయని చెప్పుకోండి
★ సీఎల్పీ ఉప నేత జీవన్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్నా ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు 106 కాదని, 112 వస్తాయని చెప్పుకున్న తమకేమి అభ్యంతరం లేదని సీఎల్పీ ఉపనేత, మాజీమంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. సొంత సర్వేల పేరు చెప్పి ఎన్ని సీట్లైనా వస్తాయని పేర్కొనవచ్చునని ఆయన ఎద్దేవా చేశారు. రానున్నా ఎన్నికల్లో 106 అసెంబ్లీ స్థానాలను గెలుస్తామని చెబుతున్న కేసీఆర్, అసలు గజ్వేల్‌లో ఆయన గెలిచే అవకాశాలున్నాయా?, ముందు స్పష్టం చేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని టీఆర్‌ఎస్ కబంధహస్తాల నుంచి విముక్తి చేసేందుకు, కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఐక్యం కావాలని కోరారు. తెలంగాణ అంటే టీఆర్‌ఎస్ కాదన్నారు. గజ్వేల్ ఓటమిభయంతోనే, కేసీఆర్ మరొ స్థానం నుంచి పోటీ చేయాలని చూస్తున్నారని జీవన్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకుడు ఒంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారన్న ప్రచారంతో, కేసీఆర్‌కు భయం పట్టుకుందని జీవన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదన్న మాట వాస్తవమేనని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేసీఆర్‌కు మిత్రుడైతే తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం ఎందుకు జరుగుతోందని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని మేమంటే తప్పు, మీరంటే ఒప్పా అని కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి నిలదీశారు.

కేసీఆర్‌ను ఎవరు నమ్మే పరిస్థితిలేదు

ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కి



హైదరాబాద్ మేజర్‌న్యూస్: యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కాళ్ళు మొక్కి మోసం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎంపీ మధుయాష్కి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మళ్లీ మోసం చేయడానికే కేసీఆర్ థర్డ్ ఫ్రంట్‌ను తెరపైకి తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. సీఎం అవినీతి, బండారం బయటపడుతుందనే ఉద్దేశ్యంతోనే థర్డ్ ఫ్రంట్‌ను అని కొత్తరాగాన్ని అందుకుంటున్నారని మధుయాష్కి విరుచుకుపడ్డారు. శశికళ, లాలూ ప్రసాద్ యాదవ్ మాదిరిగా కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. . కేసీఆర్ తన రాజకీయ భవిష్యత్ కోసం ఎంతటి నీచ రాజకీయాలైనా చేస్తారని, తెలంగాణకు వ్యతిరేకంగా ఓటేసిన ఎంఐఎంతో అంటకాగుతున్నారని మధుయాష్కి దుయ్యబట్టారు. మోదీకి ప్రత్యామ్నాయం రాహుల్ గాంధీ అని మధుయాష్కి పేర్కొన్నారు.

కేసీఆర్ దేశ రాజకీయాల్లో ఏం ఉద్ధరిస్తారు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో ఏం చేశారని? ఇక దేశ రాజకీయాల్లో ఏం ఉద్దరిస్తారు? అంటూ ప్రశ్నించారు. మాటల గారడితో ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని ఆయన అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వాల తీరు, ప్రత్యామ్నాయ కూటమి(ఫ్రంట్) ఏర్పాటు గురించి సీఎం కేసీఆర్ చేసిన సంచలన వ్యాఖ్యలపై లక్ష్మణ్ ఘాటుగా స్పందించారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న బీజేపీని చూసి కేసీఆర్‌కు భయం పట్టుకుందని మండిపడ్డారు. గుణాత్మక మార్పు అంటే ఏంటి? కేసీఆర్ పదేపదే గుణాత్మక మార్పు మాట చెప్పారు. దళితుణ్ని ముఖ్యమంత్రిని చేయకుంటే తల నరుక్కుంటానని, ఆ తర్వాత తానే పీఠమెక్కడం, సంతలో పశువుల్లా ఎమ్మెల్యేలను కొనడం, అన్నంపెట్టే రైతులకు బేడీలు వేయడం, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలను నిర్బంధించడం, ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం.. ఇదేనా గుణాత్మక మార్పు? ఇంతకుముందు చెప్పిన ఒక్కమాటకైనా కేసీఆర్ కట్టుబడి ఉన్నారా? కేంద్రం నిధులపై చర్చకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. 70 ఏళ్లుగా సాధ్యంకాని అభివృద్ధిని మోదీఈ 4 ఏళ్లలో చేసి చూపారు. అందుకే ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారు. కేసీఆర్.. ఓటమి అంచుల్లో కొట్టుమిట్టాడున్న పార్టీలను పోగేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకు ముందు కూడా దేశప్రజలు ఎన్నో ఫ్రంట్లను(కూటములను) చూశారు. సుస్థిరమైన నాయకత్వం కోసమే బీజేపీకి ఓటేసి నరేంద్ర మోదీని ప్రధానిని చేశారు. కేసీఆర్‌లాంటి వాళ్లు పెట్టే ఫ్రంట్లకు టెంట్లు కూడా దొరకవు అంటూ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో ఐక్యతా రాగం

- అధిష్ఠానం హెచ్చరికలతో దారికొచ్చిన పార్టీ నేతలు
- బస్సుయాత్ర నేపథ్యంలో గ్రూపు తగదాలకు స్వస్తి
- ఐక్యంగా బస్సుయాత్రలో పాల్గొనాలని పార్టీ నేతల నిర్ణయం
- రానున్న ఎన్నికల వరకూ ఈఐక్యత ఇలాగే కొనసాగేనా?
- పార్టీ నేతల్లోని మార్పుపై శ్రేణులు హర్షాతిరేకం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత రాగాన్ని అందుకున్నారు. జిల్లా పార్టీ అగ్రనేతలు ఐక్యతారాగాన్ని ఆలపించడంతో,పార్టీ శ్రేణులు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నాయి. జిల్లాలో గ్రూపు రాజకీయాలపై పార్టీ అధిష్టానం హెచ్చరికల కారణంగానే నేతల వైఖరి మారినట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా చైతన్య బస్సు జిల్లాలో కొనసాగనున్న నేపథ్యంలో గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి ఐక్యంగా యాత్రను విజయవంతం చేయాలన్న నిర్ణయానికొచ్చినట్లు సమాచారం. జిల్లాల పునర్విభజనకు ముందు అనంతరం ఆదిలాబాద్ జిల్లాలో గ్రూపు తగాదాలు తీవ్రస్థాయిలో కొనసాగాయి. పునర్విభజన అనంతరం పార్టీలో ప్రధానం గా ఆదిలాబాద్ నియోజకవర్గం చుట్టే జిల్లా రాజకీయాలు కేంద్రీకృతమైయ్యాయి. ఉమ్మడి జిల్లాకు డీసీసీ అధ్యక్షుడిగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్య వహరిస్తున్నారు. అయితే జిల్లాల విభజన తర్వాత ఆయన ఎక్కువగా తన నియోజకవర్గం నిర్మల్‌కే ప్రాధాన్యతనిస్తుండడం, పార్టీ వ్యవహారాలు చక్కబెట్టే వారే లేకుండాపోయారు. . గతంలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గా ల్లో మహేశ్వర్‌రెడ్డి తనకంటూ ఒక వర్గాన్ని పెంచి పోషిస్తున్నరన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శల నేపథ్యంలో ఆయన కూడా గత కొంతకాలంగా జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు కొంత దూరంగానే ఉంటూ వస్తున్నారు. గత సెప్టెంబర్‌లో కాంగ్రెస్ రైతుబాట కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్‌లో నిర్వహించిన సభలోనూ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి కుంతియా సమక్షంలోనే జిల్లాలోని గ్రూపు తగాదాలు బహిర్గతం అయ్యాయి. దీంతో కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలను ఒకగాటి కి తేవడం కష్టమేనన్న అభిప్రాయాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేశాయి. గత ఎన్నికల్లో ఆదిలాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి భార్గవ్‌దేశ్‌పాండేకు టికెట్ దక్కగా, సి.రాంచంద్రారెడ్డి, సుజాతలు పార్టీ టికెట్ దక్కించుకునేందుకు చివరి వరకూ పోరాడి భంగపడ్డారు. అయితే పార్టీ అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంటకలిసి నడిచినా, భార్గవ్‌దేశ్‌పాండే మూడో స్థానానికే పరిమితయ్యారు. 2014 ఎన్నికల తర్వాత జిల్లా కాంగ్రెస్ పార్టీలో కొంత స్తబ్ధత నెలకొంది. ఆ తర్వాత రాష్ట్ర పార్టీ తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాల ద్వారా జిల్లా రాజకీయాల్లో వేడి పుట్టించేలా ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకత్వం చేసింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా కాంగ్రెస్‌లో మళ్లీ గ్రూపు తగాదాలు మొదలయ్యాయి. ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి సి.రాంచంద్రారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి భార్గవ్‌దేశ్‌పాండేలు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ఎవరికి వారే అన్న చందంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. కొద్ది నెలలుగా మాజీ మంత్రి సి.రాంచంద్రారెడ్డి ఆదిలాబాద్ పట్టణంలో వార్డు వార్డు తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం, సుజాత ఇటీవల కాలంలో గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను కలుస్తూ వచ్చారు. తాజాగా భార్గవ్‌దేశ్‌పాండే పల్లెపల్లెకు కాంగ్రెస్ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మొదటిరోజు జైనథ్ మండలంలో కార్యక్ర మం చేపట్టి డీసీసీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పాల్గొననున్నారని ప్రచారం చేసుకున్నారు. అయితే మహేశ్వర్‌రెడ్డి రాకపోవడంతో నియోజకవర్గంలో కాం గ్రెస్ గ్రూపు తగాదాలే కారణమన్న అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమైంది. ఇదిలా ఉంటే పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా భార్గవ్‌దేశ్‌పాండే ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అనుకుంట గ్రా మంలో చేపట్టి ఈ కార్యక్రమానికి రాంచందర్రెడ్డి, సుజాతను కూడా ఆహ్వానించారు. అయితే వారు పాల్గొంటారో లేదోనన్న మీమాంసలో నెలకొనగా, నేతలు కలిసి రావడంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సం దర్భంగా నేతల ప్రసంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపించింది. 2019 ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చినా కలిసి పనిచేస్తామంటూ ముగ్గురు నేతలు చెప్పుకొచ్చారు. అయితే ఎన్నికల వరకు ఈ ఐక్యతారాగం కొనసాగుతుందా?, లేకపోతే మళ్లీ పరిస్థితులు మారుతాయా అన్నదానిపై వేచి శ్రేణుల్లో సందేహాలు నెలకొన్నాయి.

9న బీసీల రాష్ట్ర స్థాయి సమావేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీసీల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడానికి ఈ నెల 9న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. ఆదివారం బీసీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట సభలకు రిజర్వేషన్లు పెట్టాలని, పూర్తి ఫీజులు రీయింబర్స్‌మెంట్ చేయాలని జరిగిన ఉద్యమాలపై సమీక్ష జరుగుతుందన్నారు. అలాగే భవిష్యత్తులో ఏయే సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలనే అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఇటీవల వివిధ సామాజిక సంస్థలు జరుపుతున్న సర్వేలలో బిసి భావజాలం బాగా పెరుగుతున్నట్లు సర్వే నివేదికలు తెలుపుతున్నాయని చెప్పారు. బిసి ప్రజల ఆశయాలకు తగ్గట్లు బిసి ఉద్యమాన్ని విస్తరింప చేయడానికి బీసీ నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలల్లో బీసీలకు రాజ్యాధికారం కోసం 50శాతం సీట్లు సాధించేందుకు అన్ని పార్టీలపై ఒత్తిడి పెంచాల్సిన సమయం ఆసన్నమైందని కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, నర్సింహాగౌడ్, సి.రాజేందర్, టీఆర్ చందర్, బర్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కారక పరిశ్రమల తరలింపునకు సన్నాహాలు

- తొలివిడత కాటేదాన్ పరిశ్రమల తరలింపు
- మలివిడత ముచ్చెర్లకు మరిన్ని పరిశ్రమలు
- సన్నాహాలు చేస్తున్న టీఎస్ఐఐసీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలుష్య కారక పరిశ్రమలను దశలవారీగా నగరానికి దూరంగా తరలించేందుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ)సన్నాహాలు చేస్తోంది. ఇందులో తొలివిడతగా కాటేదాన్ పారిశ్రామిక వాడలోని సుమారు వెయ్యి కంపెనీలను వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సైతం గుర్తించినట్లు టీఎస్ఐఐసీ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత మరికొన్ని పరిశ్రమలను సైతం ముచ్చెర్ల ఫార్మా సిటీకి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిదశలో కాటేదాన్ పారిశ్రామిక వాడలోని సుమారు వెయ్యి కంపెనీలను వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలించేందుకు టీఎస్ఐఐసీ ఏర్పాట్లు చేస్తోంది. అనంతరం జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, మల్లాపూర్, బాలానగర్ తదితర ప్రాంతాల్లోని మరో వెయ్యి బల్క్‌డ్రగ్, ఫార్మా పరిశ్రమలను ముచ్చెర్లలో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీకి దశలవారీగా తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు టీఎస్ఐఐసీ వర్గాలు తెలిపాయి. అయితే పరిశ్రమల తరలింపును కాటేదాన్ పారిశ్రామిక వాడకు సంబంధించిన పరిశ్రమల వర్గాలు వ్యతిరేకిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం కాటేదాన్‌లో సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలే అధికంగా ఉన్నాయని, కాలుష్య కారక పరిశ్రమలను ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి మూసివేయించిందని వారు స్పష్టం చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో కాటేదాన్, జీడిమెట్ల, మల్లాపూర్, బాలానగర్, ఉప్పల్, పాశమైలారం తదితర పారిశ్రామిక వాడలున్నాయి. వీటిలో ప్రధానంగా ఆయిల్, ప్లాస్టిక్, రబ్బర్, ప్లాస్టిక్ విడిభాగాలు, స్టీలు విడిభాగాలు తదితర కాలుష్య కారక పరిశ్రమలకు కాటేదాన్ నిలయంగా ఉంది. ఈ పారిశ్రామిక వాడ కారణంగా స్థానికంగా ఉన్న నూర్‌మహ్మద్ కుంట కాలుష్యకాసారమైన విషయం విదితమే. అంతేకాదు ఈ వాడ జి.ఓ.111 పరిధిలోనే ఉండడంతో జంటజలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు సైతం శాపంగానే పరిణమిస్తోంది. ఈనేపథ్యంలో తొలివిడతగా ఈ పారిశ్రామిక వాడలోని కాలుష్య కారక కంపెనీలను వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలించనున్నట్లు టీఎస్ఐఐసీ వర్గాలు తెలిపాయి. కాగా తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం తరవాత నగరానికి ఆనుకొని ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్‌రింగ్‌రోడ్డుకు ఆవల 30 కి.మీ దూరం తరలించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. అయితే వీటిలో ఫార్మా, ఇంటర్మీడియెట్, బల్క్‌డ్రగ్ పరిశ్రమలను ముచ్చెర్లలో ఏర్పాటుచేయనున్న ఫార్మాసిటీకి దశలవారీగా తరలించాలని నిర్ణయించారు. కాటేదాన్‌లో ప్రస్తుతం సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలే అధికసంఖ్యలో ఉన్నాయని, వీటిలో సమీప గ్రామాలకు చెందిన వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని కాటేదాన్ పారిశ్రామికవాడ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వీటిని ఒకేసారి నగరానికి సుదూరంగా తరలిస్తే కార్మికులకు ఉపాధి దూరమౌతుందని..మరోవైపు పరిశ్రమల తరలింపు చిన్న పరిశ్రమలకు పెనుభారంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రధానంగా ఈ తరలింపును మధ్యతరహా, భారీ పరిశ్రమలకే వర్తింపజేయాలని డిమాండ్ చేస్తుండడం గమనార్హం.

టీడీపీ రౌడీ రాజకీయాలు చేస్తోంది

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

కడప, మేజర్‌న్యూస్: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాదయాత్రకి వస్తున్న ఆదరణను చూసి టీడీపీ నేతలు ఓర్వలేక పోతున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఫ్యాక్షన్ పోవాలి ప్రజాస్వామ్యం రావాలని, రౌడీయిజం పోవాలని దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని చెప్పారు. కానీ టీడీపీ నేతలు తిరిగి రౌడీయిజంను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కానీ టీడీపీ నేత సతీష్ రెడ్డి రచ్చ కైనా సిద్ధం అని వ్యాఖ్యలు చూస్తుంటే పక్కాగా గొడవలు చేసేందుకు టీడీపీ నాయకులు ముందస్తు ప్రణాళికతో కుట్ర పన్నారని తెలుస్తోంది. పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు. స్వార్థం కోసం రాజకీయాలను వాడుకోవడం ఎంత వరకు సమంజసం అని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు వైసీపీ ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి సిద్ధం అయ్యారని చెప్పారు.

వేటు వేయాల్సిందే

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతకు వైసీపీ డిమాండ్

విజయవాడ, మేజర్‌న్యూస్: ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందేనని వైసీపీ స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయించిన 22 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుకు రెండోసారి విజ్ఞానపత్రం ఇచ్చామని వైసీపీ నాయకులు వి. విజయసాయిరెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీరిరువురు విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చింతమనేనికి కోర్టు రెండేళ్లకుపైగా జైలు శిక్ష విధించినందున ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దెందులూరు అసెంబ్లీ స్థానాన్ని ఖాళీగా పేర్కొంటూ స్పీకర్ నోటిఫై చేయాల్సివుందన్నారు. దీనిపై గతంలో స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం స్పీకర్ వ్యవహరించాలని కోరామన్నారు. ఈ నెల 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని పునరుద్ఘాటించారు. ముందుగా ప్రకటించినట్టుగానే ఏప్రిల్ 6న తమ పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తారని చెప్పారు. అన్ని ఆలోచించే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

ప్రత్యేక హోదాపై స్పీడు పెంచిన పవన్

- **హోదాపై కేంద్ర, రాష్ట్రాలపై ఇక దూకుడేనా ?**
- **అన్ని పక్షాలు రంగంలోకి దిగడంతో హోదాపై ప్రత్యేక ముద్రకు జనసేనాని యత్నం ?**
- **హోదాపై స్వరం మార్చిన టీడీపీ-ఇరకాటం పెట్టే వ్యూహంలో పవన్**
- **హోదా క్రెడిట్‌పై పట్టుకు యత్నం**



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో అన్ని పార్టీలు తమ ముద్ర వేసుకొనే ప్రయత్నం చేస్తుంటే అన్నింటికంటే తాను ఈ విషయంలో ప్రత్యేకత చాటుకోవాలని జనసేన పార్టీ పావులు కదుపుతోంది. కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం ఏపీకి అన్యాయం జరిగింది అంటూ ఏపీలో రాజకీయ సెగ మొదలైంది. బడ్జెట్‌లో కేంద్రం న్యాయం చేశామని, రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాజకీయ పక్షాల విమర్శలు ప్రతి విమర్శలు పెరిగాయి. చివరికి బీజేపీ నుంచి టీడీపీ విడిపోయే వరకు వచ్చింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిధుల విషయంలో జెఫ్‌సీకి ఓ నివేధిక ఇచ్చింది. జెఫ్‌సీ కమిటి పరిశీలించి కేంద్రం అన్యాయం చేసిందని నిర్ధానకు వచ్చింది. కేంద్రమే అన్యాయం చేసిందన్న నిర్ధారణకు వచ్చిన జనసేన నాయకత్వం ప్రత్యేక హోదా విషయంలో కేంద్రానికి సమయం కేటాయిస్తూ అల్టీమేటం జారీ చేసింది. ఆకాలంకూడా దాటిపోయిన కేంద్రం పట్టించుకులేదు. దీంతో జనసేన అధినేత ప్రత్యేక హోదాపై స్పీడు పెంచాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఏపీకి ప్రత్యేక హోదాపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని కేంద్రాన్ని ప్రశ్నించడమే తమ లక్ష్యం అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అంకెల వెనుక దాక్కోని గందరగోళం సృష్టించొద్దని, ప్రజల మనోభావాల్ని డెబ్బతీయొద్దని అన్నారు. హోదా ఇస్తారా? ఇవ్వారా అనేది తెగేసి చెప్పండిఅని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈనేపథ్యంలో హోదా విషయంలో అన్ని రాజకీయపార్టీలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా కోసంప్రకటిస్తామన్నారు. వైసీపీ హోదా కోసం వైసీపీ ఎంపీలు పార్లమెంటులో పోరాడుతారని జగన్ అన్నారు. అప్పటి కేంద్రం స్పందిచకుంటే ఏప్రిల్ 6న వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా మార్చి 21న కేంద్రాపై అవిశ్వాసం పెడతామని తెలిపారు. టీడీపీ కూడా సోమవారంనుండి జరిగే పార్లమెంటు సమావేశంలో ప్రత్యేక హోదా, రాష్ట్రనికి రావాల్సిన నిధులు రాకపోతే టీడీపీ కూడా స్వరం పెంచే యోచనలో ఉంది. ఈనేపథ్యంలో జనసేన పార్టీ ప్రత్యేక హోదా కోసం ముందుండి పోరాడాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అన్ని పార్టీల మద్దతు కూడకట్టుకుని ఢిల్లీలో పోరాడతాడా అన్నది ఇంకా స్పష్టత రాలేదు. ప్రత్యేక హోదా హక్కు అనే నినాదంతో ఆంధ్ర యూనివర్శిటి విద్యార్థులకు టీషర్టులు కూడా పంపిణి చేశారు. విద్యార్థులను కూడకట్టుకొని హోదా కోసం పోరాడతాడ అనేది ఆసక్తి నెలకొంది. కేంద్రంపైజనసేనలక్ష్యం ప్రత్యేక హోదా,రాష్ట్ర బీజేపీ నాయకులు పవన్ జేఎఫ్‌సీ నివేదిక చిన్నపిల్లలను ఆట పట్టించే విధంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. బీజేపీపై నిందలు మోపేలా జేఎఫ్‌సీ నివేదికలో చూపిద్దామనుకొని పవన్ ఫెయిల్ అయ్యారన్నారు. ఏపీకీ ఏంకావాలో పవన్ డిల్లీ వెళ్లి ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. ఈనేపథ్యంలో రాష్ట్ర బీజేపి నాయకులు మాటల తీరుతో కేంద్రం మరింత స్పీడు పెంచాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

రాష్ట్రంలో మేడిపండు పాలన

సి.రామచంద్రయ్య



విశాఖపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మేడిపండు పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం లగ్జరీ, ఆడంబారాలకు పోతున్నారని మండిపడ్డారు. దుబారా ఖర్చులకు పోయి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. తెలుగుదేశం అధికారం లోకి వచ్చిన తరువాత సుమారు లక్షాముప్పై వేల కోట్లు అప్పుచేశారని, వాటి వివరాలు కూడా ప్రజలకు ఇవ్వడం లేదని ఆయన విర్శించారు. చంద్రబాబు విచ్చలవిడిగా, విశృంఖలంగా ఖర్చు చేస్తున్నాడని, రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం చంద్రబాబు, అతని కుటుంబానికేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాపట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రజలను తాగించి తద్వారా ఆదాయాన్ని పొందుతున్నారని విమర్శించారు. అధికారం చేపట్టి నేటికి నాలుగేళ్ళు అవుతున్నా ఒక్క శ్వేత పత్రం విడుదల చేయలేదని రామచంద్రయ్య వ్యాఖ్యానించారు.

ఐదు లక్షల మంది పేదలకు ఇళ్ల నిర్మాణాలు

మంత్రి నారాయణ



విశాఖపట్నం,సూర్యబ్యూరో: రాష్ట్రంలోని ఐదులోల మంది నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే అక్ష్యంతో గృహ నిర్మాణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర పురపాలకు శాక మంత్రి నారాయణ తెలిపారు. అనకాపల్లి మండలం సత్యన్నారాయణపురంలో నిర్మిస్తున్న 2450 గృహ నిర్మిణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లోగా ఇదు లక్షల మందికి ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ప్రత్యేక హోదా ఇచ్చే అంశంపై పార్లమెంటు సమావేశాలు లోపు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో కొత్త పార్టీ ఆవిర్భావం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల పార్టీ పేరిట కొత్త పార్టీ ప్రారంభించారు. అనంతరం చంద్రకుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తమ పార్టీ పని చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అందరికీ సమానావకాశాలు కల్పించడం కోసం, కులవివక్ష నిర్మూలన, నిరుపేదలందరికీ, ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడం తమ పార్టీ ఆశయాలని పేర్కొన్నారు.

టీఆర్ఎస్ సర్కార్ నిర్ణయం పట్ల యాదవుల హర్షం


మేకల రాములు యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని యాదవులకు కేటాయించాలని నిర్ణయించడం పట్ల యాదవ హక్కుల పోరాటసమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని యాదవులకు కేటాయించాలని యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామని గుర్తు చేశారు. చివరకు టీఆర్ఎస్ సర్కార్ యాదవుల మనోభావాల్ని గౌరవించాలని నిర్ణయించడం ఆనందంగా ఉందన్నారు. కొమురవెల్లి దేవస్థాన భూముల పరిరక్షించుకునేందుకు యాదవులంతా ఉద్యమించాలని రాములు యాదవ్ కోరారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం

- **అన్ని వర్గాలను మోసం చేసిన కేసిఆర్**
- **టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మోసపూరిత వాగ్దానాలు చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే వంద రోజుల్లో బోధన్ చక్కెర పరిశ్రమ పున ప్రారంభిస్తామని స్థానిక ఎంపీ కవిత, కేసీఆర్ ఎన్నికలలో వాగ్దానాలు చేశారన్నారు. నాలుగేళ్ళు అవుతున్నా ఇంతవరకు నిజాం చక్కెర పరిశ్రమ తెరిపించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. ఆదివారం నాడు బోధన్ పట్టణంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అధ్యక్షత జరిగిన కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ ప్రజలను టిఆర్ ఎస్ నాయకులు కేసిఆర్, కవితలు మోసం చేశారన్నారు. బోదన్ ప్రజలను మోసం చేసిన టిఆర్ ఎస్‌ను రానున్నా ఎన్నికల్లో బొంద పెట్టి సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెక్కర రైతులను ఆదుకునేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకంగా పనిచేసిన యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులను కేసిఆర్ ఘోరంగా మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి తన ఇంట్లోనే నాలుగు ఉద్యోగాలు ఇచ్చుకున్నాడే తప్ప రాష్ట్రంలో ఎవరికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద విద్యార్థులు ఎంత చదువుకున్నా ఒక్క పైసా కట్టే అవసరం లేకుండా చేపట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా నీరుగార్చేశారని ఆయన విమర్శించారు. దేశంలోనే రైతు ఆత్మహత్యలలో రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్న ఆయన, రాష్ట్రంలో 4 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. రైతులు ఆత్మహత్యలు చేసుకొని వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోతే కేసిఆర్ మాత్రం అవినీతి సొమ్ముతో జల్సాలు చేస్తూ అడ్డగోలుగా బలిసి కాంగ్రెస్ నాయకులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. . నేడు తెలంగాణలో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర 104వ రోజు షెడ్యూల్



ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 104వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. సోమవారం ఉదయం వైఎస్ జగన్ అద్దంకి శివారునుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. నాగులపాడు, వెంకటాపురం, అలవలపాడు మీదుగా తక్కెళ్లపాడు వరకు పాదయాత్ర కొనసాగుతుంది. వైఎస్ జగన్ రాత్రి అక్కడే బస చేస్తారు. ఈమేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం విడుదల చేశారు.


ముగిసిన పాదయాత్ర: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 103 రోజు ప్రజా సంకల్ప యాత్రను ముగించారు. రాజానగరం గిరిజన కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ, పార్వతీపురం క్రాస్, తిమ్మాయపాలెం మీదుగా అద్దంకి వరకు పాదయాత్ర సాగింది. నేడు 15.3 కిలోమీటర్లు నడిచిన జననేత మొత్తం 1398.4 కిలోమీటర్లు నడిచారు.

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్‌కు మనస్ఫూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నా

- **ఏపీకి ప్రత్యేక హెూదాపై స్పందించిన కేసీఆర్‌కు నా కృతజ్ఞతలు**
- **థర్డ్ ఫ్రంట్ కచ్చితంగా ఉండాలన్నది జనసేన అభిప్రాయం**
- **జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్**

హైదరాబాద్,సూర్యబ్యూరో: థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలన్న తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటనకు మనస్ఫూర్తిగా తన మద్దతు తెలియజేస్తున్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీకి ప్రత్యేక హోదాపై స్పందించిన కేసీఆర్ కు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

తెలుగు ప్రజలపై ఆయనకున్న, ప్రేమాభిమానాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని అన్నారు. తెలుగువారు ఎక్కడున్నా ఒకటే అనేందుకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమని కొనియాడారు. జాతీయ పార్టీల తీరు వల్లే ప్రాంతీయ పార్టీలు పుడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం అన్ని హామీలు నెరవేర్చి ఉంటే జనసేన పార్టీ పుట్టేదే కాదని అన్నారు. జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలను అర్థం చేసుకోకపోతే థర్డ్ ఫ్రంట్ పుడుతుందని, థర్డ్ ఫ్రంట్ కచ్చితంగా ఉండాలన్నది జనసేన అభిప్రాయమని అన్నారు. భారతదేశం, తెలంగాణ సమాజం, సమస్యల పట్ల చాలా బలమైన, లోతైన అవగాహన ఉన్న వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. రక్తపు చుక్క కిందపడకుండా రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని, అలాంటి నాయకుడు ఈ థర్డ్ ఫ్రంట్ కు అంకురార్పణ చేసి ముందుకు తీసుకెళ్తానంటే సాటి తెలుగువాడిగా స్వాగతిస్తున్నానని, మనస్ఫూర్తిగా తాను మద్దతు పలుకుతున్నానని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదాకు మద్దతు పలికినందుకు ప్రతిఒక్కరికి దన్యావాదాలు. వాళ్లు రైల్వే జోన్ గురించి మాట్లాడితే తాము బయ్యారం ఉక్కు కర్మాగారానికి మద్దతిస్తామని తెలిపారు. గతంలో అమిషా మాట్లాడుతూ భవిష్యత్ జాతీయ పార్టీలదేనని బీజేపీలోకి వచ్చేయమని కోరారు. అయితే ఎప్పుడైనా జాతీయ పార్టీలు ప్రజలు మనోభావాలను పట్టించుకోవో అప్పుడే ప్రాంతీయ పార్టీలు పుట్టుకొస్తాయి. ప్రాంతీయ ప్రజల ఆకాంక్షల కోసమే జనసేన పార్టీ పెట్టాం. జాతీయ పార్టీల విధానాల వల్లే మేము రోడ్ల పైకి రావాల్సిన వచ్చింది. మూడో ఫ్రంట్‌పై అన్ని వర్గాలో చర్చలు జరుగుతున్నాయి. రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయం ఉండి తీరాలి. మూడో ఫ్రంట్‌కు అంకురార్పణ చేస్తే కేసీఆర్‌కు మద్దతిస్తా. హింసకు తావు లేకుండా దశాబ్దంన్నర కాలం కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమం సాగించారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం తెరాస మద్దతు తీసుకొని టీడీపీ ,వైసీపీ ముందుకెళ్లాలి అని పవన్ కల్యాణ్ కోరారు.



ఏప్రిల్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలి

గొల్ల, కుర్మలకు మంత్రి తలసాని పిలుపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః గొల్ల, కురుమ ల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన గొల్ల, కురుమ సంఘాల ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఏప్రిల్ 29 న జింఖానా గ్రౌండ్ లో నిర్వహించనున్న బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి ప్రతి గొల్ల, కురుమ ఈ సభకు హాజరు కావాలని కోరారు. సభ విజయవంతానికి జిల్లా, మండల, గ్రామ కమిటీ లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పోస్టర్లు, వాల్ పెయింటింగ్ ద్వారా బహిరంగ సభ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. అందరు సమన్వయంతో వ్యవరించాలని సూచించారు. గొల్ల, కురుమలు రాజకీయంగా ఎంతో ఎదగడానికి ఈ బహిరంగ సభ దోహదం చేస్తుంది అని మంత్రి వివరించారు. గతంలో గొల్ల, కురుమల బాగోగులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో 5 వేల కోట్ల ఖర్చుతో గొర్రెలను పంపిణీ చేస్తున్నారన్నారు. సంక్షేమ భవనాల కోసం 10 ఎకరాల భూమి, 10 కోట్ల రూపాయలు ఇచ్చారు. అంతేకాకుండా కురుమ సంఘం అధ్యక్షుడికి , యాదవ సంఘ నాయకులు ఒకరికి రాజ్యసభ పదవి ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారన్నారు. ఇలా ఎన్నో చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే సభ గొల్ల, కురుమలు తమ బలాన్ని నిరూపించుకునేందుకు వేదిక కావాలని అన్నారు. సభ అనంతరం గొల్ల, కురుమల ప్రాధాన్యత అన్ని పార్టీలకు తెలుస్తుంది ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గొర్రెల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ రాజయ్య యాదవ్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గె మల్లేశం, యాదవ సంఘం అధ్యక్షుడు రవీందర్ యాదవ్, అంజయ్య యాదవ్, నాయకులు బాబురావు యాదవ్, జైపాల్ యాదవ్, నోముల నర్సింహయ్య, బాబురావు కురుమ, ఎడ్ల హరిబాబు యాదవ్, నాయకులు శ్రీశైలం యాదవ్, శంకర్ యాదవ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 5, మార్చి 2018

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?
శ్రీరాముడు రాలేదని అనేక విధాలుగా పరితపించిన సీత



– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

దయాహీనుడైన రావణుడి ఆజ్ఞానుసారం రాక్షస స్త్రీలు తనను అనరాని, వినరాని మాటలంటుంటే, సీతాదేవి సింహం బారినపడ్డ ఏనుగుపిల్లలా వణికిపోయింది. అంతకుముందు రావణాసురుడి బెదిరింపు మాటలను కూడా గుర్తుచేసుకుని, అడవి లోపడి కాపాడేవారులేని ఆడపిల్లలాగా ఏడ్చింది. విధి నిర్ణయించిన కాలం తీరేవరకు ప్రాణం పోదంటారు పెద్దలు. నావిషయంలో అదే నిజమవుతున్నది. కాలం రాలేదు. రావణాసురుడు నన్నిలా ఎత్తుకొచ్చి, ఈ రాక్షసులబారిన పడవేసి, వాళ్లంటున్న మాటల్తో బాధపడటానికి నేనెంత పాపం చేసానో!సుఖమాలేదాయె! దుఃఖమా అధికమవుతుండే! హృదయం వేయి తునకలై పోతుండే! రావణాసురుడు పెట్టే హింసలకు లోబడి బాధపడడం కంటే ఉరిపోసుకుని చావడం మేలు. ఆత్మహత్య చేసుకుంటే నరకానికి పోతారంటారు కాని, ఆ నరకబాధ దీనికంటే తీవ్రమయింది కాదుకదా! రావణుడి ఇష్టప్రకారం నడుచుకుందామంటే, అన్నిబాధలు తప్పించుకుందామంటే, శూద్రుడికి వేద మంత్రం ఉపదేశించే బ్రాహ్మడిలాగా, నేను రాక్షసుడికి మనసీయవచ్చా? రామ చంద్రమూర్తికి నామనసు త్రికరణశుద్ధిగా ధారపోసాను. ఆ మనస్సును ఈ నీచుడికి అర్పించడం మహా దోషం అని అనుకుంటుంది. (ఒక ఋషీశ్వరుడు శూద్రుడొకడికి వైదిక విధానంలో పితృకర్మ తెలిపి, వాడితో అట్లా చే యించి, రాజపురోహితుడిగా పుట్టినట్లు భారతంలో చెప్పబడింది. అంటే ము ముక్షువుకు భగవత్ మంత్రం చెప్పడం నిషేధం కాదు. భక్తి, ప్రపత్తి మార్గంలో మోక్షానికి అందరూ అర్హులే, అధికారులే. చెప్పడం తప్పుకాదు. కాకపోతే, వైదిక కర్మల్లో, శూద్రుడికి అధికారం లేదనీ, ఆవిధానం చెప్పరాదనీ వాల్మీకి భావన)

శత్రువు సహించలేని పరాక్రమవంతుడైన రాముడు రాకపోతే, గడువు ముగుస్తుండగానే, కోపం పెరిగిన రావణుడు, శస్త్రచికిత్స చేసే వైద్యుడు, గర్భంలో మరణించిన శిశువును కోసితీసేసినట్లే, వాడికత్తులతో నన్ను కోస్తాడుకదా! నిర్భాగ్యురాలైన నాకు, వాడిచ్చిన రెండునెలల గడువులో కూడా కొంతకాలం అప్పుడే గడిచిపోయిందే! అనుకుంటూ శోకిస్తుంది సీత.

సీతాపరితాపం ఇంకా ఇలా కొనసాగుతుంది:అయ్యో! జింకవేషంలో వున్న వంచకుడి చేతిలో నాకొరకు, రామలక్ష్మణులు, పిడుగుపాటుకు చచ్చిన సింహాల, వృషభాల జంటలా మరణించారేమో! ఇంతకంటే దుఃఖం ఏముంటుంది? ఈ అనర్థానికంతటికీ నేనే కారణం. వాళ్లిద్దరూ నన్ను విడిచిపోవడానికి నేనే కారణం గదా! తెలివిమాలి, ఎప్పుడు దురదృష్టంతో, రామలక్ష్మణులను ఎడబాటుచేసుకున్నానో, అప్పుడే మాతృదేవత జింకరూపంలో వచ్చి నన్ను మోసగించింది. ఇప్పుడనుకుని ఏం ప్రయోజనం? జీవాత్మ-పరమాత్మలిరువురూ ఎడబాసిన దేహంలాగా అయిపోయానే!

ఇంకొంచెం కటువుగా ఏంచేసే శక్తిలేనిదానిలా అనుకుంటుంది సీత: రఘురామా! నీ పూర్వీకుల యోగ్యత, కీర్తి-ప్రతిష్టలు, అలోచించు. సత్యప్రీతిగల నువ్వు వివాహసమయంలో నాకేం ప్రమాణం చేసావు? లోకానికంతటికీ చీకటి రూపుమాపి, అమృతం కురిపించి, అందర్నీ సంతోషపరిచే చంద్రుడిలాంటి ముఖమున్న నీవు నా విషయంలో ఎందుకు సార్థక నామధేయుడవు కాలేకపోతున్నావో చెప్పు? పొడగాటి చేతులున్న నీకు అందలేని దూరం ఏదైనా వుందా? ప్రపంచానికంతా మేలుకోరే నీవు, నిన్ను విడచిన నన్ను రక్షించవా? వేరే రక్షించేవారు లేరే? నీవు దేనికైనా సమర్థుడవే కద! ఒక ఆడదాన్నైన నన్ను ఆపదనుండి తప్పించలేవా? ఆసామర్థ్యం లేదా? యుద్ధ రంగంలో అరివీర భయంకరుడవే? నువ్వే తల్చుకుంటే నీముందర ఈ రాక్షసులు నిలవబడగలరా? ముల్లోకాలలోని అందరినీ రక్షించే దీక్షకలవాడవు కదా! నన్నొక్కదాన్ని రక్షించకపోతే నీవ్రతభంగంకాదా? ఓ కమలలోచనా! ఈ రాక్షసుల్లాగా నువ్వు క్రూరుడివికాదే? దయార్ద్ర దృష్టిగలవాడివే! నాపై ఎందుకు నీ దృష్టి పడలేదు? నీవుసర్వజ్ఞుడివే! నన్నిక్కడ రాక్షసులు బాధించడం నీకు తెలియదా?



నీకంటే నాకు వేరే దైవంలేదనీ, నీవే నా దైవమనీ, నిన్ను కొలుస్తున్నాను. నీ మాటలు వింటానన్న ఆశతో, రాక్షసుల పరుషవాక్యాలను సహించి వూరుకున్నాను. నీతో శయనించుదామని ఇక్కడ నేలపైన పడుకున్నానే! శ్రీరాముడే నన్ను రక్షిస్తాడన్న ధైర్యంతో, నన్ను నేను రక్షించుకునే ప్రయత్నమేమీ చేయలేదే!. పాతివ్రత్యమన్న తపస్సు తప్ప వేరే ఏమీ అలోచించలేదే! నేను నిర్భాగ్యురాలను కాబట్టి, కృతఘ్నునకు చేసినమేలులాగా అన్నీ వ్యర్థమైపోయాయి. (అందుకే, పరమ భక్తులు, ప్రపన్నులు చేయాల్సిందల్లా, భగవత్ చరిత్ర తప్ప వేరే దాని పై దృష్టి నిలపకపోవటమే. దేహ సుఖాలు కోరకూడదు. భగవంతుడే రక్షిస్తాడన్న దృఢ విశ్వాసం కలిగి, తన యోగక్షేమాలకై, తాను పాటు పడకూడదు. స్వతంత్ర బుద్ధి మానాలని అర్థం)

నాథా నీకు సంతోషం కలిగించే నా చక్కదనం పోయి, సన్యాసి దేహంలాగా బక్కచిక్కి పాలిపోయింది. ఇలా వుంటే, మునుపటి ప్రేమ వుంటుందో, లేదో! అందంగాలేని నన్ను, వెనుకటిలాగా నీవు ఆదరించక పోయినా, దూరం నుండైనా నిన్ను దర్శించగలనన్న ఆశ కూడా లేదు. నావుణ్యఫలమంతా వ్యర్థమైపోయింది. రెండు విధాల చెడ్డ రేవడిలాగా అయ్యాను. వుణ్యకర్మఫలం పోతే పర్వాలేదు. దానికి అంతగా బాధలేదు. కానీ, నన్ను రక్షిస్తుందనీ, వ్యర్థమైపోదనీ, నిన్ను చేరే తిరుగులేని ఉపాయమనీ నమ్మిన నిర్మలమైన నా పాతివ్రత్యం (భక్తి) కూడా వృథా అయిందే! దానికి దుఃఖ పడ్తున్నాను. దేహం భగవంతుడు ఆలయమన్న భావనతో అలంకరించుకోవచ్చు. భగవదర్పణం అనుకుంటూ మంచి ఆహారం తీసుకోవచ్చు. స్వబుద్ధి, స్వప్రయోజనం మటుకు నిషిద్ధం. సన్యాసుల్లాగా దేహాన్ని శుష్కింప చేసుకుని, తపస్సు చేయడం కంటే, గృహస్థ మార్గమే వుత్తమం. అయితే, దానికంటే ఇది కష్టమైన పని. ఇలా వుండలేనివాడే సన్యాసి అవుతాడు. సన్యాసులకు కలిగే బ్రహ్మలోక ప్రాప్తి కంటే వీరికి భగవత్ సాయుజ్య ప్రాప్తి తొందరగా లభిస్తుంది).

రామచంద్రమూర్తీ! నీవు సత్యసంధుడవు. తండ్రి ఆజ్ఞ ప్రకారం పధ్నాలుగు ఏళ్లు వనవాసం చేసి, లోకం మెప్పు పొంది, అయోధ్యకు తిరిగి పోయి, రాజ్యాభిషేకం చేసుకుని, కృతార్థుడవై, అనేకమంది సుందరీమణులతో కులుకుతావనుకుంటా! అట్లా చేయకుండా నువ్వెట్లా వుండగలవు? ఇంతరాజ్యం చేస్తూ విదురుడిలాగా, సన్యాసిలాగా వుండడం నీదగ్గరివాళ్లు చూస్తే వూరుకోరు. బలవంతం చేసైనా నీకు పెళ్లి చేస్తారు. నీకు పిల్లనివ్వడానికి ఎందరో రాజులు పోటీ పడ్తారు. కాబట్టి నీవు మళ్లీ పెళ్లాడి సంసార సుఖం అనుభవిస్తావనుకుంటా. ఇదంతా సరేకానీ, నీవు ఏకపత్నీవ్రత దీక్ష వున్నవాడివికదా! పట్టిన వ్రతం విడువవే! నీమీద అనురాగమున్న నన్ను ఇక్కడే చావమని చెప్పి, వ్రతభంగం చేసుకుని, మాట తప్పుతావా? అలా చేయకపోతే, నేను నీసుఖం కూడా చెడగొట్టిన దాన్నవుతానుకదా! తాను చెడి, భర్తను చెడగొట్టే నా వంటి నిర్భాగ్యురాలు లోకంలో వుంటుందా?

ఎంతటి పాపాత్ములైనా, నీమీద కొంచెం మనసుంచితే శుభం కలుగుతుందికదా! అట్లయితే, చిరకాలం నుండీ దృడంగా నీమీదే మనస్సు నిల్పిన దాన్నికదా నేను. ఎందుకీవిధంగా నశిస్తున్నాను? ఇదినీదోషం కాదు, నాదే! ఎందుకంటే, నేను నియమం తప్పకుండా చేసిన వ్రతాలన్నీ, వుణ్యం కొంచెమే చేసుకున్న దాన్నైనందున, వ్యర్థమైపోయాయి. ఏమాత్రం అదృష్టమున్న దాన్నైనా, ఇతరుల్లాగా, నిన్నాశ్రయించిన నేనుకూడా బాగుపడకపోయానా? నాదుర్దశకు నేనేకారణం, నీవు కానేకాదు

రామచంద్రా! నీవు అయోధ్యకు వెళ్లి, సుఖపడ్తావో, దుఃఖపడ్తావో కాని, దుఃఖపడకుండా, సుఖపడటానికి, నేనుమాత్రం ఏమీ చేయలేని పరిస్థితి నాది. ఇట్టిదాన్ని జీవించి ప్రయోజనం లేదు. ప్రాణం తీసుకుందామంటే, విషమో, కత్తో కావాలికదా! నేనవి ఎక్కడనుండి తేవాలి? ఈ రావణుడింట్లో ఎవరైనా నామీద ద్వేషంతో కానీ, దయతోకానీ, ఇంత విషమో, పదునైన కత్తో ఇచ్చేవారుంటే బాగుంటుంది. ఇస్తే వెంటనే ప్రాణం, తీసుకోవచ్చే! అని భర్తను నానా విధాలుగా తలచుకుంటూ, దుఃఖంతో కలవరపడ్తూ, నోరు తెరచి, నోరెండేదాకా ఏడుస్తుంది సీత. ఇక బ్రతికి ప్రయోజనం లేదని, పూచిన చెట్టు మొదట్లోకి పోయి, జడచేతుల్లోకి తీసుకుని, ఉరిపోసుకుందామన్న అభిప్రాయానికి వస్తుంది సీత.

ఉరిపోసుకోవటానికి అనుకూలమైన కొమ్మను చేతిలో పట్టుకుని, తన వంశాన్నీ, రామలక్ష్మణులను, స్మరిస్తూ, ఉరిపోసుకుండే ప్రయత్నంలో వుండగా, శోకాన్ని నశింపచేసి, ధైర్యం కలిగించే, శుభశకునాలు మునుపటిలాగానే కనిపిస్తాయి సీతాదేవికి.

శ్రీమతీ! ఐ లవ్ యూ!



నీ మెడలో
మూడు ముళ్ళు వేసినవుడు
నాకు తెలియదు
నా బతుకు బాటలో
ముళ్ళన్నీ పూలవుతాయని!

నీతో కలిసి
ఏడడుగులు నడిచినవుడు
నాకు తెలియదు
సుదూర గమ్యాలన్నీ
ఇంత చేరువవుతాయని!

మన రెండు చిటికెన వేళ్ళు
లంకె వేసుకున్నవుడు
నాకు తెలియదు
మన బంధం ఈ జన్మకే కాదు
మరో జన్మదాకా అని!

ఒంటరిగా కష్టాల్ని
ఒంటి చేత్తో మోస్తున్నవుడు
నాకు తెలియలేదు
మనం జంటగా మారాక
మరో చేయిలా నువ్వు
మారతావని!
ఆ తొలి రాత్రి
మన మనసులు
కలబోసుకున్నవుడు
నాకు తెలియలేదు
ప్రతీ రాత్రి
పండు వెన్నెల రాత్రిలా
పలకరిస్తుందని!

చేతిలో చెయ్యేసి
జీవన రహదారి మీద
మనిద్దరం నడుస్తున్నవుడు
నాకు తెలియలేదు
కడదాకా కలిసి నడిచే
స్నేహమయి దొరికిందని!

నా ప్రియమైన శ్రీమతీ!
ఇప్పుడు ఇక
మనది సంసార సాగరం కానే కాదు
అక్షరాలా అది సంతోషాల సాగరం!!

–వెన్నెల సత్యం
9440032210

మౌనానికి మాటలు



మౌనానికి మాటలు
నేర్పించినప్పుడల్లా
అది అనుభవాలపేటికన
ు పేరుస్తూనే ఉంటుంది
ఎదలోని భావాలకు వారధి
మాతృభాష
మదిలోని అనుభూతులను
చిలికినప్పుడల్లా
అనుభవం అమృతాన్ని
పంచుతూనే ఉంటుంది
కమ్మనైన భాష మన తీయని
తెలుగుభాష
మనిషి సుగంధమై
పరిమళించినప్పుడల్లా
మంచిమాట ఆణిముత్యమై
మెరుస్తూనే ఉంటుంది
భావాలకు ప్రాణవాయువు మన
మాతృభాష
అనుభవాల జ్యోతులను
వెలిగించినప్పుడల్లా
అజ్ఞానాంధకారం తొలిగిపోతూనే
ఉంటుంది
విజ్ఞాన వికాసానికి విత్తు మన
మాతృభాష
గుండెలనిండా భావాలు
పొంగినప్పుడల్లా
భాష మణిదీపమై వెలుగుతూనే
ఉంటుంది
మమత పంచు తెలుగు మన
మాతృభాష

– డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్
9032844017

పొద్దున్నే



తన కలల దుప్పటి తీసానా
దోసెడు నవ్వుల పువ్వుల్ని
నా ముఖం పై ఫెడిల్లుమని
విసురుతుంది.
బ్రష్ పై
పేస్టు పెట్టిస్తానా
ఆవులిస్తూ టీవీ ముందు కూర్చొని
డోరేమాన్ కు గుడ్ మార్నింగ్
చెవుతుంది.
తల్లి కోప్పడిందా
నిన్న సాయంత్రం తెచ్చుకున్న
చాక్లెట్లకై మారాం చేస్తుంది.
సముదాయించాలంటే పరగడుపునే
స్వీట్లు చప్పరిస్తూ శాంతి పడుతుంది.
పంచదార చిలక ల్లాంటి
రెండు ముద్దుల్ని
గులాబి రెక్కల్లాంటి కొంత నవ్వును
నా జేబులో వేసి స్కూలుకు
బయలుదేరు తుంది.
సరిగ్గా అవుడే చూస్తాను
ప్రతి ఉదయం
సీతాకోక చిలుక యూనిఫాం
వేసుకో వడం
టక్కు టై షూ వేసుకోవడం
తూనీగ రెక్కలతో
తుర్రున ఉడాయి స్తుంది.
సాయంత్రం
హోం వర్కులో తను టీచర్ అయితే
నేను స్టూడెంట్ నవుతాను.
తన చిట్టి బొమ్మలకు
నేను వళ్ళంతా పులుముకున్న
రంగుల క్రేయాన్స్ బాక్స్ నవుతాను.
నా గుండె కొమ్మపై
తూనీగలా వాలినవుడు
నేను వెన్నెల పరుచుకున్న
ఆకాశంలా మారిపోతాను.

– గరికపాటి మణీందర్
99483 26270

జయేంద్ర సరస్వతికి అక్షరాంజలులు

69వ పుట చిరిగింది

అజ్ఞానపు అంధకారాలను
జయించిన దివ్య జ్ఞాన జ్యోతి
అక్కడ ఆరిపోయింది!

అక్కడ వెలుగు కింద
కొన్ని కోట్ల నమ్మకాల గొంతులు
బిగుసుకు పోయాయి!

చీకట్లు అలుముకున్న
అందలి స్థలం ఒక్కసారిగా
నిశ్శబ్ద రోదనలు
అక్కడి హృదయాలను తాకాయి!

నిజానికి అక్కడ
ఓ ఆధ్యాత్మిక గ్రంథంలోని
69వ వుట చిరిగి
చితిమంటల్లో పడి
శివైక్యమై బూడిదై రాలిపడింది!

అక్కడ ఇప్పుడు
అన్ని ధర్మాలు ఒకటని
ప్రవచనాలు ఎవరు చెప్తారు?
జ్ఞానోపదేశాలు ఎవరు చేస్తారు?
ఆ గురువు లేని లోటు పూడ్చలేనిది!!

–కుంచె చింతాలక్ష్మీనారాయణ
9908830477.



ఆధ్యాత్మిక నది

ఆ శరీరంలో
ఆధ్యాత్మిక నదులు ఉద్భవించి
ప్రవచనాల నీరు ప్రవహించి
మన హృదయాలోచనలకు
జీవం పోస్తుంది...
ఆ నిలువెత్తు రూపం
నడుస్తుంటే...
ధర్మ వువ్వులన్నీ తీగలై
బంధాలను అల్లుకుపోతాయి...

కాషాయాన్ని కవచంగా చేసుకొని
కుంటి ధర్మానికి
వైద్యం చేస్తూ
కాలాన్ని నడిపేవారు...
నేడు ఆ జయేంద్ర శిఖరం
సరస్వతి ఒడి చేరింది...
ఆధ్యాత్మిక నది జీవం చాలించి
ఆ సర్వేశ్వరుని జటాజూటంలో
కొలువుతీరింది....

మళ్ళీ ఆ నది
ప్రవహించాలని
ఆశిస్తూ...

.అఖిలాశ, బెంగుళూరు
072595 11956,

సెలూన్

ఉరుకుల పరుగుల జీవితంలో
కొన్ని ఖాళీక్షణాలు మిగిలితే అక్కడికే వెళ్తాను
పొది నుంచి బైటబడి చేతిబండెక్కిన కత్తెరపిట్ట
ఒకడి తలమీద కిచకిచలాడుతున్నప్పుడు
ఆ బతుకుసంగీతం వినాలని వెళ్తాను!

మధ్యమధ్యలో మొండికేసిన ఫలాస్త్రని
నూర్రాయిపై అతడు సానబడుతున్నప్పుడు
ఎలాగైనా మెరవాలన్న
ఆ బతుకుపోరుని చూడాలని వెళ్తాను!

అది సెలూన్ షావు
చిన్న బ్లేడుముక్క కంచంలోని ముద్దవ్వడక్కడ
పది గడ్డాలు గీసుకుంటే మరి
బాధలతో విసుగెత్తిన జీవితముఖం
కాసేపైనా అందంగా ఆసక్తిగా మారేదక్కడే!



రెండు మూడు మర్దనలు తగిలే
బాధ్యతబరువు కొద్దిగైనా తేలికబడుతుంది!

తుప్పలు తొలగిపోయి డొంకలు పెకలింపబడి
మబ్బులు తొలగిన చంద్రుళ్లై
మగముఖాలు కాంతిని పూసుకునేదక్కడే!

ఇంతకీ చిన్నద్దాల్లో వల్లగావడంలేదని
సెలూను పెద్దద్దాల్లోనైనా
నాకు నేను దొరుకుతానని అక్కడికెళ్తాను!

కత్తెర్లకు విశ్రాంతి లభించినప్పుడల్లా
అతడూ నేనూ మాట్లాడుకుంటాం...
లోపలిస్వరాల మూటల్ని విప్పుకుంటాం!

అతడంటాడు...
తలలు కత్తిరించినట్టు మనోవికారాల్ని
కత్తిరించలేనని!
నేనన్నానుగదా..నేనున్నానని
మనసురోగాలకి అక్షరవైద్యం చేయడానికని!

చేసి చూపమన్నాడు
సెలూన్ పద్యం చేతికి అందించాను
అప్పుడన్నాడు
కలం కూడా కత్తెరలాంటిదేనని!!

– మెట్టానాగేశ్వరరావు

జగతి వీడిన జయేంద్ర

సనాతన హిందూ ధార్మిక జ్యోతి
మానవ సేవలోనే మహా శివుని దర్శించిన యతి
కులమతాల్ని గణించని మానవతా మూర్తి
ఆలయాలనే కాక,విద్యా,వైద్యాలయాల్ని పోషించిన పీఠాధిపతి
అయోధ్యలో మత సయోధ్య కోసం యత్నించిన సమవర్తి
కష్టసుఖాలను,కక్షసాధింపులను లక్ష్యపెట్టని ధృఢమతి
జాతి జాగృతి కై రగిలిన నిత్యస్ఫూర్తి..నిజమైన వేదాంతి.
ప్రణతి ప్రణతి జయేంద్ర సరస్వతీ ప్రణతి ప్రణతి!
అఖండ జ్యోతిగా వెలుగును నీ దీప్తి.

–డా. డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

సంభ్రమం

మనసుపొరలు మందమై
అందరూ
తమచుట్టూ కందకాలను
తవ్వుకొని
కోటల్ని
నిర్మించుకుంటుంటే
రాలినాకులు
రాత్రకురిసిన వానకు
తడిసి చప్పుడు
చేయటానికి
బద్ధకిస్తున్నాయి..

సరిగ్గా అప్పుడే ...
పొడచిన పొద్దుకు చీకటి
పరుగెట్టినట్టు
నాలో మొలచిన నీ
తలవుకు నిరాశ
నిట్టూర్చింది

ప్రవాహంలా సాగే
ఆలోచనసంతా
ఏకంచేస్తూ
నీపిలుపు నా ప్రతి
పలుకులో మురిసింది

నీ దర్శనంలేని
కంటికరువును
అశ్రూవులు తీరుస్తుంటే
నిబ్బరంగ నీ రూవు
చూవును తాకింది

చినుకు చినుకు ముడిపడి
ప్రవాహమైనట్టు
నీ ప్రతి భావం అలవోకగా
అక్షరమౌతోంది
మరొక్కమాట చెప్పనా..
నీవు సంబరానివి
సరిపోల్చలేని
సంబ్రమానివి ...అంతే..

కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

పరమార్థం

సాగరతలంలో
సర్పం విరజిమ్మేను విషం
సంద్రం విషమైపోవునా?

సాగరాన్ని ఈదాలన్న
సర్పరాజు కోరిక తీరేనా?

ఏడేడు సంద్రాలు దాటినా
మనిషన్న వాడు
యమకింకరుని నుండి
తన ప్రాణాలు కాపాడుకోవునా?

అందుకే...

పాపముల జోలికి పోకుండా
సద్బుద్ధిభావంతో మెలుగుతూ
సుఖసంతోషాలతో నిరంతరం
నీ ఆరోగ్యం కాపాడుకోవడమే
అందలి అర్థం పరమార్థం!!

–సీమకవి

కవితల పోటీ ఫలితాలు

ప్రపంచ కవితా పోటీ సందర్భంగా కవి సంధ్య, కవిత్వ పత్రిక పాను గంటి ఫౌండేషన్‌సహకారంతో నిర్వహించిన కవితల పోటీ ఫలితాలను నిర్వాహకులు వెలువరించారు. వీటి వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి బహుమతి (రూ3000) ర్యాలి శ్రీనివాస్, రామచంద్రాదాపురం వారు తన గాడ్స్ డెత్ సర్టిఫికెట్ కవితకు గెలుచుకున్నారు. అలాగే రెండవ బహుమతి (రూ2000లు) పి.అశోక్ కుమార్, యానాం వారు ఇంటి పాదాల వద్ద కవితకు గెలిపొందారు. ఇక మూడవ బహుమతి గా (రూ.1000లు) నల్ల కుందేలు కవిత రచయిత వరంగల్‌కు చెందిన బండారి రాజ్ కుమార్ దక్కించుకోగా ప్రత్యేక బహుమతిని 500 రూపాయల చొప్పున వివిధ జిల్లాలకు చెందిన కవులు సాంధ్యశ్రీ, నిశాపతి, దేశ రాజు సి.ఎస్.రాంబాబు, కుంచె నాగ సత్యనారాయణ, పల్లెపట్టు నాగ రాజు, మార్ని జానకి రామ చౌదరి, ఆకొండి ధన్వంతరి, కె.ఉషా సరస్వతి, టి.వెంకటేష్‌లు గెలుచుకున్నారు. ఈ కవితల పోటీలకి న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ కవి సుధామతో పాటు పోటీల కన్వీనర్, దాట్ల దేవదానం, రాజు వ్యవహరించారని విజేతలకు బహుమతులు మార్చి 21, 2018న యానాంలో జరిగే ప్రపంచ కవితా దినోత్సవం కార్యక్రమంలో ప్రదానం చేస్తామని కవిసంధ్య, యానాం వారు తమ ప్రకటనలో తెలియ జేసారు.

ఆమే సర్వ(స్వ)మ్!



ఒకప్పటి వంటింటి కుందేలు
నేడు ఎలుక(మౌస్) తోక పట్టుకుని
నెట్టింటి సామ్రాజ్యాన్నేలుతోంది!
గదిలో బంధి స్తే పిల్లి సైతం
ఎదిరిస్తుందనే
పాత సామెతను క్రొత్తగా నిజంచేస్తూ
ఎంతగా ఒదిగి వుందో అంతగా ఎదిగి
తన వునికిని తానే కాపాడుకొంటోంది
పన్నెండు చేతులు రెండు కాళ్ళు
లోకాన్నేలే జగజ్జననికైతే
రెండుచేతులు రెండుకాళ్ళతోనే
ప్రతికూల పరిస్థితుల్ని ఇంటా
బయటా
అవలీలగా నెగ్గుకొస్తోంది!
ముచ్చటగా మూడునాళ్ళైనా ఆమె
లేనిదే
మనలేదని తెలుసీ ముజ్జగానికి!
అయినా..
ముప్పైమూడుశాతం ఇవ్వాలంటేనే
ముచ్చెమటలు నేతలకి!
ఆకాశం లో మాత్రమే కాదు సగం
ఊపిరి రక్త మాంసాలను పంచిన
ఆమె
సర్వజగతికి మూలాధారమైతే
సమస్త ప్రాణికోటీ ఆమెలో కేవలం
అణుమాత్రం!
పరమాణుమాత్రం!!

– దేగల అనితాసూరి,
తెలంగాణా సెక్రటేరియట్,
9247500819.



చైనా కలెక్షన్లలో 'దంగల్'ను క్రాస్ చేసిన సల్మాన్ 'బీబీ'

న్యూఢిల్లీ: బాలీవుడ్‌లో ఖాన్‌ల మధ్య ఎప్పుడూ పోటీ ఉంటోంది. సూపర్‌స్టార్ అమీర్‌ఖాన్ నటించిన 'దంగల్' చిత్రం ఇటు ఇండియాలోనే కాక అటు చైనాలోనూ దూసుకుపోతూ కలెక్షన్ల సునామీని సృష్టిస్తోంది. చైనా బాక్సాఫీసు అందించిన సమాచారం ప్రకారం, అక్కడ అమీర్ 'దంగల్' చిత్రం సాధించిన తొలి రోజు కలెక్షన్లను సల్మాన్ ఖాన్ 'భజరంగీ భాయ్‌జాన్' చిత్రం క్రాస్ చేసేసింది. ఈ సినిమా మనదేశంలో రిలీజయిన రెండేళ్ల తర్వాత అక్కడ గత శుక్రవారం విడుదలయింది.

ఈ సినిమా తొలి రోజు అక్కడ ఏకంగా రూ.18 కోట్ల వసూళ్లను రాబట్టింది. అక్కడ విడుదలయిన మొట్టమొదటి సల్మాన్ చిత్రం ఇదే. శనివారం మధ్యాహ్నానికి ఈ చిత్రం రూ.25 కోట్ల మార్కును దాటేసింది. ప్రేక్షకుల నుంచి ఈ చిత్రానికి చక్కటి స్పందన వస్తోంది. ఈ సినిమా 'దంగల్' కలెక్షన్లను బీట్ చేసినప్పటికీ, చైనాలో చివరగా విడుదలయిన అమీర్‌ఖాన్ మరో సూపర్‌హిట్ సినిమా 'సీక్రెట్ సూపర్ స్టార్' కలెక్షన్లను మాత్రం అందుకోలేకపోయింది. 'సీక్రెట్ సూపర్‌స్టార్' చైనాలో విడుదలయిన తొలి రోజు ఏకంగా రూ.40 కోట్లను వసూలు చేసింది. అక్కడ దంగల్ మొత్తంగా రూ.1000 కోట్లను వసూలు చేసింది. సీక్రెట్ సూపర్‌స్టార్ రూ.750 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన సంగతి తెలిసిందే.

ఎదురెదురుగా కార్తీ చిదంబరం, ఇంద్రాణి ముఖర్జీ

● నాలుగు గంటల పాటు విచారించిన సీబీఐ, ఈడీ ● ఆపై పీటర్ ముఖర్జీపై ప్రశ్నల వర్షం ● తొలుత విడివిడిగా, ఆపై కలిపి విచారణ ● సీబీఐ ఒత్తిడి వల్లే ముడుపులు తీసుకున్నట్టు అంగీకరించిన ఇంద్రాణి ● ఆరోపించిన కార్తీ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ● గత వారంలో అరెస్టయిన కార్తీ

ముంబై: ఐఎన్‌ఎక్స్ మాక్స్ కేసులో కార్తి చిదంబరం విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా కార్తిని సీబీఐ అధికారులు ముంబయికి తీసుకెళ్లారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇంద్రాణి ముఖర్జీ, పీటర్ ముఖర్జీలతో విడివిడిగా 4 గంటల పాటు విచారణ జరిపారు. కాగా ముఖర్జీ ఐఎన్‌ఎక్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్. అలాగే షీనాబోరా హత్యకేసులో నిందితుడు. ఐఎన్‌ఎక్స్ మీడియా ముడుపులకు సంబంధించి ఇంద్రాణి ముఖర్జీ, పీటర్ ముఖర్జీలతో కలిపి ఆయన్ను సీబీఐ విచారిస్తున్నరు. షీనా బోరా హత్య కేసుకలో ప్రస్తుతం ఇంద్రాణి, పీటర్ ముఖర్జీ ఉంటున్న ముంబైలోని బైకుల్లా జైలుకు కార్తీని తీసుకెళ్లగా అక్కడే వారు ఆయనకు తారసపడ్డారు. కాగా, కేసుకు సంబంధించి సీబీఐ ఒత్తిడి చేయడం వల్లే కేసులో ముడుపులు తీసుకున్నట్టు ఇంద్రాణి ముఖర్జీ అంగీకరించి ఉంటుందని కార్తీ లాయర్ అభిషేక్ సింఘ్వీ ఆరోపించారు. అయితే, ఇంద్రాణి ముఖర్జీ సీబీఐ కస్టడీలో లేదన్న విషయాన్ని గుర్తించాలని సీబీఐ తరవు న్యాయవాది తుషార్ మెహతా అన్నారు. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసుకు సంబంధించి ఒకానొక సందర్భంలో పీ చిదంబరాన్ని కలిశామని, అప్పుడే తన కుమారుడు వ్యాపారానికి సహకరించాల్సిందిగా ఆయన కోరారని ఇంద్రాణి, పీటర్ ముఖర్జీ కోర్టుకు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కార్తీని వారుంటున్న జైలుకే తరలించడం ఆసక్తిగా మారింది. కాగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం కుమారుడు కార్తిని ఢిల్లీ సెషన్స్ కోర్టు గురువారం ఐదు రోజుల సీబీఐ కస్టడీకి ఆదేశించిన సంగతి తెలిసిందే. బుధవారం ఆయనను సీబీఐ చెన్నై విమానాశ్రయంలో అరెస్టు చేసింది. ఆయనను ఈ నెల 6న కోర్టుకు హాజరుపరుస్తుంది. ఐఎన్‌ఎక్స్ మీడియాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మండలి అనుమతులు రావడం వెనుక కార్తి చిదంబరం హస్తం ఉందని సీబీఐ ఆరోపించింది. ఆ సమయంలో ఆయన తండ్రి పి చిదంబరం యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేశారని తెలిపింది. సీబీఐ ఆరోపణల ప్రకారం ఇంద్రాణీ ముఖర్జియా ఆ దర్యాప్తు సంస్థకు ఇచ్చిన వాంగ్మూలంలో పి చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన కాలంలో ఆమెతోనూ, ఆమె భర్త పీటర్ ముఖర్జియాతోనూ మాట్లాడారు. తన కుమారుడు కార్తి వ్యాపారానికి సహాయపడాలని వారిని పి చిదంబరం కోరారు.





విచారిస్తున్న సీబీఐ, ఈడీ అధికారులు: ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని విచారిస్తున్న సీబీఐ అధికారులు, తదుపరి విచారణ నిమిత్తం ఆయన్ను ముంబై తరలించారు. ఐఎన్‌ఎక్స్ మీడియాలో రూ. 300 కోట్ల విదేశీ పెట్టుబడులకు అనుమతి కోసం తాను, పీటర్ ముఖర్జియా కలసి అప్పటి ఆర్థికమంత్రి చిదంబరాన్ని కలిశామని, తన కుమారుడి కంపెనీకి సహకరించాలని ఆయన కోరాడని ఇంద్రాణి ముఖర్జియా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ విచారణలో అంగీకరించిన నేపథ్యంలోనే కార్తీని ముంబై తరలించినట్టు సీబీఐ వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం మూతపడ్డ ఐఎన్‌ఎక్స్ మీడియా కార్యాలయానికి కార్తీని తీసుకెళ్లి విచారించనున్నామని, ఈడీ అధికారులు కూడా ఈ విచారణకు హాజరవుతారని అధికార వర్గాలు వెల్లడించాయి. కాగా, తన కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని, అందువల్లే తన కుమారుడిని అన్యాయంగా అరెస్ట్ చేశారని చిదంబరం ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో చిదంబరాన్ని సైతం ప్రశ్నించేందుకు సీబీఐ నోటీసులను సిద్ధం చేసిందని వార్తలు వస్తున్నాయి.

హాంకాంగ్‌లో తలదాచుకున్న నీరవ్ మోడీ?

● పీఎన్బీ అధికారులకు కోట్ల విలువైన బంగారు నాణాలు, వజ్రాభరణాలను లంచంగా ఇచ్చిన నీరవ్ ● పీఎన్బీని రూ. 12 వేల కోట్లకు ముంచేసిన నీరవ్ మోడీ ● అధికారులకు భారీ ఎత్తున లంచాలు ● ఇప్పటివరకూ 14 మంది అరెస్ట్ ● తీసుకున్న లంచాలను రికవరీ చేస్తామన్న సీబీఐ ● నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్ జారీ చేసిన ప్రత్యేక కోర్టు ● మహిళా ఉద్యోగిని అరెస్ట్ చేయడంపై ఈడీకి నీరవ్ ఘాటు లేఖ ● ఆమె అరెస్ట్ చట్టవిరుద్ధం ● దర్యాప్తులో నా భద్రత గురించి ఆందోళన ఉంది ● దర్యాప్తు ప్రక్రియను ఉల్లంఘించరాదన్న నీరవ్



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు(పీఎన్‌బీ) వేల కోట్ల రుణాలు ఎగ్గొట్టి భారత్ నుంచి పారిపోయిన వజ్రాల వ్యాపారి హాంకాంగ్‌లో ఉన్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని ముంబయిలోని పీఎంఎల్‌ఏ ప్రత్యేక న్యాయస్థానానికి శనివారం వెల్లడించారు. విచారణకు హాజరుకావాల్సిందిగా ఈడీ పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ.. ఫలితం లేకపోవడంతో ఈడీ పీఎంఎల్‌ఏలో పిటిషన్‌ను దాఖలు చేసింది. విచారించిన న్యాయస్థానం నీరవ్, ఆయన వ్యాపార భాగస్వామి మెహుల్ ఛోక్సీలపై నాన్ బెయిలబుల్ వారెంట్లను జారీ చేసింది. గతంలో నీరవ్ న్యూయార్క్‌లో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే ఆయన ఎక్కడ ఉన్నాడనేది మాత్రం స్పష్టంగా తెలియడం లేదు.

కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంకును దాదావు రూ. 12 వేల కోట్లకు పైగా ముంచేసి, విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీ, బ్యాంకు అధికారులకు భారీ ఎత్తున లంచాలు ఇచ్చారని సీబీఐ వెల్లడించింది. ఈ విషయాన్ని కోర్టుకు తెలిపిన సీబీఐ తరవు న్యాయవాది బ్యాంకులోని ఉద్యోగులకు వారి స్థాయిని బట్టి బంగారు నాణాల నుంచి వజ్రాభరణాల వరకూ నీరవ్ కానుకలుగా ఇచ్చాడని, వీటి విలువ కోట్ల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు.

బ్యాంకు తరవున తప్పుడు ఎల్ఓయూ (లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్)లు తీసుకునేందుకు లంచాలు ఇచ్చారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకూ 14 మందిని అరెస్ట్ చేశామని, వీరందరికీ నీరవ్ మోదీ, మేహుల్ చౌక్సీల నుంచి ఏదో ఒక రూపంలో లంచాలు అందాయని వెల్లడించారు. ముంబై ఫారెక్స్ విభాగంలో మేనేజర్ గా పని చేస్తున్న యశ్వంత్ జోషి అనే వ్యక్తి, నీరవ్ తనకు 60 గ్రాముల బరువున్న రెండు బంగారు నాణాలు, ఓ జత బంగారు, మరో జత వజ్రాల చెవి రింగులను ఇచ్చినట్టు అంగీకరించాడని, వాటిని ఆయన ఇంటి నుంచి రికవరీ చేశామని కోర్టుకు సీబీఐ తెలిపింది. మిగిలిన వారు తీసుకున్న ఆభరణాలు, నాణాలను కూడా రికవరీ చేసే ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొంది.

ఇదిలావుండగా, పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)కి రూ.12 ,700 కోట్ల మేర ఎగవేసి విదేశాలకు చెక్కేసిన వజ్రాల వ్యాపారులు నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్లు జారీ అయ్యాయి. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద ఏర్పాటైన ముంబైలోని న్యాయస్థానం ఈ వారంట్లు జారీ చేసింది. తమ ఎదుట హాజరు కావాల్సిందిగా పంపించిన సమన్లకు నీరవ్ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రత్యేక కోర్టును ఆశ్రయించింది. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారంట్లు జారీ చేయాల్సిందిగా గతనెల 27న ఈడీ కోర్టును ఆశ్రయించింది. బ్యాంకు కుంభకోణం కేసులో విచారణ కోసం తమ ఎదుట హాజరు కావాల్సిందిగా సమన్లు పంపినప్పటికీ వారు బేఖాతరు చేశారని కోర్టుకు తెలిపింది. ఈడీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలకు నాన్ బెయిలబుల్ వారంట్లు జారీ చేసింది.

కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.12,700 కోట్ల మేర మోసం చేసి విదేశాలకు పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి కోపం వచ్చింది. ఎందుకంటే, మోదీ కంపెనీలో పనిచేసే మహిళా ఉద్యోగి కవితా మంకికర్ ను సీబీఐ అరెస్ట్ చేయడమే. తన కంపెనీ మహిళా ఉద్యోగిని అరెస్ట్ చేసిన తీరు చట్టవిరుద్ధమని నీరవ్ అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు లేఖ రాశారు.


'నా సంస్థలో పనిచేసే మహిళా ఉద్యోగిని సీబీఐ అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధం. ఇది క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కు పూర్తి ఉల్లంఘనే. దర్యాప్తు సంస్థలు మహిళా ఉద్యోగి స్వేచ్ఛను పరిగణనలోకి తీసుకోనప్పుడు, నా భద్రత గురించే నా ఆందోళన. దర్యాప్తు ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయరాదు అని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చనా సలాయేకు గత నెల 26న నీరవ్ లేఖ రాశారు. కవిత మంకికర్ లాయర్ వాదన ప్రకారం తన క్లయింట్ ను రాత్ర 8 గంటల తర్వాత అరెస్ట్ చేశారని, చట్ట ప్రకారం సూర్యాస్తమయం తర్వాత ఓ మహిళను అరెస్ట్ చేయరాదని పేర్కొన్నారు. ఈడీ గత నెల నీరవ్ మోదీకి సమన్లు పంపగా, వాటికి ప్రతిస్పందనగా నీరవ్ మోదీ రెండు లేఖలు రాశారు. వాటిలో ఒక లేఖలో తన ఉద్యోగి అరెస్ట్ ను ఖండించారు.

మా ప్రయోజనాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోబోం: అమెరికాకు చైనా హెచ్చరిక




బీజింగ్: మా ఆర్థిక ప్రయోజనాలను అమెరికా దెబ్బతీయాలని చూస్తే ఊరుకోబోమని చైనా హెచ్చరించింది. అమెరికాలోకి దిగుమతి అయ్యే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై భారీగా పన్ను వేయనున్నట్టు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం గుర్తుండే ఉంటుంది. దీంతో చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జాంగ్ యేష్యూ స్పందిస్తూ చైనా అమెరికాతో వాణిజ్య పోరును కోరుకోవడం లేదు. ఒకవేళ అమెరికా చర్యలు చైనా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే చూస్తూ కూర్చోకుండా చైనా అవసరమైన చర్యలు తీసుకుంటుంది అని జాంగ్ చెప్పారు. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ఆర్థిక సలహాదారు లీహీ వైట్ హౌస్ లో అమెరికా అధికారులతో భేటీ అయి ఆర్థిక సంబంధాలపై చర్చలు జరిపారు.

జీసస్ గురించి ప్రస్తావించిన గాంధీ లేఖ వేలానికి



న్యూఢిల్లీ: క్రీస్తు గురించి ప్రస్తావిస్తూ మహాత్మాగాంధీ రాసిన లేఖ వేలానికి వచ్చింది. పెన్సిల్వేనియాకు చెందిన రాబ్ కలెక్షన్ సేకరించిన ఈ లేఖను వేలం వేయనున్నారు. అమెరికాలోని క్రైస్తవ మత బోధకుల్లో ఒకరైన మిల్టన్ న్యూ బెర్రీ ఫ్రాంట్జ్‌కు ఏప్రిల్ 6, 1926న గాంధీ లేఖ రాశారు. ఇప్పుడీ లేఖకు వేలంలో 50 వేల డాలర్లు పలికే అవకాశం ఉందని చెబుతున్నారు. గాంధీ రాసిన లేఖలో జీసస్‌ను ప్రస్తావిస్తూ.. మానవజాతి గొప్ప బోధకుల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. గాంధీ లేఖ గురించి రాబ్ కలెక్షన్స్ అధినేత నాథన్ రాబ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని మతాలన్నీ శాంతిని బోధిస్తాయన్న విషయాన్ని గాంధీ బాగా జీర్ణించుకున్నారని, ఆ విషయం ఈ లేఖలో ప్రస్ఫుటమవుతోందన్నారు. జీసస్ గొప్ప బోధకుడని నమ్మిన గాంధీ, తోటి వారిలో కూడా సమానత్వాన్ని చూశారని కొనియాడారు. జీసస్ గురించి గాంధీ మరే లేఖలోనూ ప్రస్తావించినట్టు తమ పరిశోధనలో వెల్లడి కాలేదని రాబ్ పేర్కొన్నారు.

ఇండియన్ మార్కెట్లో ఎదురులేని 'లెనెవో'



న్యూఢిల్లీ: యాండ్రాయిడ్ ట్యాబ్లెట్ బిజినెస్ లో ఎలక్ట్రానిక్స్ దిగ్గజం లెనెవో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. భారత్ లో అత్యధిక అమ్మకాలు జరిపిన సంస్థగా వరుసగా మూడో ఏడాది కూడా నిలిచింది. 2017 ఏడాది చివరి నాటికి ఇండియాలో 30.8 శాతం మార్కెట్ షేర్ ను కలిగిన సంస్థగా రికార్డులకెక్కింది. ఈ సందర్భంగా లెనెవో ఇండియా ఎండీ, సీఈవో రాహుల్ అగర్వాల్ మాట్లాడుతూ అమ్మకాల్లో శాంసంగ్ (మార్కెట్ షేర్ 19.9 శాతం), ఐబాల్ (17.7 శాతం) తదితర సంస్థలకు అందనంత ఎత్తులో ఉన్నామని తెలిపారు. భారత్ లో పెరుగుతున్న మార్కెట్ తో పాటు, కస్టమర్ల నమ్మకాన్ని సొంతం చేసుకోగలగడమే తమ విజయానికి కారణమని చెప్పారు. తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకోవడం, అగ్రస్థానాన్ని ఇలాగే కొనసాగించడమే తమ లక్ష్యమని అన్నారు.

ఎస్‌బీఐలో రూ. 3.3 కోట్ల మేర మోసం

న్యూఢిల్లీ: ఇప్పటికే మోసగాళ్ల బారిన పడిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉదంతం ఓ కొలిక్కి రాకముందే ఇతర బ్యాంకుల్లో జరిగిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తాజాగా ప్రపంచంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుమారు రూ. 3.3కోట్ల మేర మోసం జరిగినట్లు అధికారులు గుర్తించారు. కార్లు కొనుగోలు చేసేందుకని రుణాలు తీసుకుని వాటిని ఓ తమిళ సినిమా నిర్మించేందుకు ఉపయోగించినట్లు ఎస్‌బీఐ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఆ సినిమా విడుదలపై స్టేను కోరుతూ ఎస్‌బీఐ అధికారులు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి సీవీ కార్తికేయన్ సినిమా విడుదలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 16, 2018 వరకు సినిమా విడుదల చేయొద్దంటూ నిర్మాతలకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కబడ్డీ ఆటగాడు రాజాతో సహ మరో 13 మంది కార్లు కొనుగోలు చేసేందుకు రుణాలు కోరుతూ ఎస్‌బీఐను ఆశ్రయించారు. రాజా వైట్ స్క్రీన్ ప్రొడక్షన్స్ (డబ్ల్యూఎస్‌పీ)కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. కార్లు కొనుగోలు చేసేందుకు వీరందరూ ఎస్‌బీఐ నుంచి దాదావు రూ.3,29,71,000 మేర రుణాలు తీసుకున్నారు. కానీ వాటిని కార్లు కొనుగోలు చేసేందుకు ఉపయోగించకుండా తమిళ సినిమాను నిర్మించేందుకు ఉపయోగించారు. ఆటోలోన్ కౌన్సిలర్ చిత్ర సహాయంతో బ్యాంకు కంప్యూటర్లను హ్యాక్ చేసినట్లు అధికారులు గుర్తించారు. వెళ్లచెరీ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సాధారణ తనిఖీలు నిర్వహించగా.. కారు రుణాల జారీలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. చిత్ర లోన్ ఆరిజినేటింగ్ సాఫ్ట్‌వేర్ యూఆర్‌ఎల్‌ను హ్యాక్ చేసి రుణాలు నేరుగా వాళ్ల చేతికి వచ్చేలా చేసినట్లు విచారణలో తేలింది.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖపై ప్రసార భారతి ఛైర్మన్ మండిపాటు



న్యూఢిల్లీ: ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ చానళ్ల నిర్వహణ సంస్థ ప్రసార భారతి కేంద్ర సమాచార ప్రసార శాఖ తీరు పట్ల ఆగ్రహంతో ఉంది. ప్రసార భారతి సర్వ స్వతంత్ర సంస్థ కాగా, ఇందులో కేంద్ర ప్రసార శాఖ జోక్యం పట్ల సంస్థ ఛైర్మన్ సూర్య ప్రకాష్ తీవ్రంగానే స్పందించారు. ప్రసార భారతి, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి స్మృతి ఇరానీ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వార్తలు వస్తుండడంతో సూర్య ప్రకాష్ స్పందిస్తూ, ప్రసార భారతి చట్టం లేదన్నట్టుగా సమాచార, ప్రసార శాఖల ఉద్యోగుల పనితీరు ఉందన్నారు. వార్షిక పనితీరు మదింపు నివేదికపై మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాలపైనా ఆయన మండిపడ్డారు. ప్రసార భారతి అనేది స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. పార్లమెంటు చట్టం కింద ఏర్పాటు చేసినది. స్వతంత్రంగా పనిచేసే పూర్తి అధికారం ఉంది. ఈ చట్టంలో ఏవైనా మార్పులు చేస్తే అది పార్లమెంటు ధిక్కారమే అవుతుంది అని ప్రకాష్ అన్నారు. నరేంద్ర మోదీ సర్కారు ప్రసార భారతి స్వతంత్రను కాపాడుతుందని భావిస్తున్నట్టు చెప్పారు.

యూట్యూబ్ ఫ్యాన్‌ఫెస్ట్‌లో మెరిసిన తారలు



హైదరాబాద్: నగరంలో మొదటిసారిగా జరిగిన యూట్యూబ్ ప్యాన్‌ఫెస్ట్‌కు అద్భుతమైన ఆదరణ లభించింది. వేలాదిమంది అభిమానులు తమ అభిమాన యూట్యూబ్ తారలను చూసి వారిని ఉత్సాహపరిచే అవకాశాన్ని పొందారు. శిల్పకళావేదిక ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో యూట్యూబ్‌లో అత్యంత ప్రతిభావంతులైన తారల్లో కొందరు ఒకే వేదికపైకి చేరారు. అమృత నాయక్, విజయ తువురాలు అద్భుతమైన హిందీ, తెలుగు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. జబర్దస్త్ హిట్స్, జింపక్ చిపక్, తిపిరి తిపిరిలతో తెలుగు వన్ అలరించింది. యూట్యూబ్ సెన్సేషన్, దేశంలో అత్యంత ఆరాధనీయ కొరియోగ్రాఫర్స్‌లో ఒకరైన మెల్విన్ లూయిస్ బాలీవుడ్ హాటెస్ట్ నెంబర్స్‌తో వీక్షకులను సమ్మోహనపరిచారు. అంతేగాకుండా దక్షిణాది తొలి వైరల్ క్రియేటర్ అయిన వైవా, చాయ్ బిస్కెట్, మహాతల్లితో సహా ఇతర స్థానిక కమెడియన్లు తమ స్టాండప్ కామెడీతో, హాస్యభరిత స్కిట్‌లతో నవ్వులు వూయించారు. ఈ సందర్భంగా భారతదేశంలో యూట్యూబ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ హెడ్ సత్యరాఘవన్ మాట్లాడుతూ, ఈ రోజున హైదరాబాద్‌లో లభించిన స్పందన మాకెంతో ఆనందం కలిగించిందన్నారు.



మీ కార్ల దిగుమతిపై పన్నేస్తాం

ఐరోపా దేశాలకు ట్రంప్ డొనాల్డ్ హెచ్చరిక

● ఉక్కు, అల్యూమినియంపై భారీగా దిగుమతి పన్ను వేస్తామన్న అమెరికా ● దీనిపై మండిపడ్డ ఐరోపా యూనియన్ ● తామూ అమెరికా ఉత్పత్తులపై అదే చర్య తీసుకుంటామని హెచ్చరిక ● అలా చేస్తే తాము సులభంగా ఐరోపా కార్లపై పన్నేస్తామన్న ట్రంప్



న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఐరోపా యూనియన్ దేశాలకు తాజా హెచ్చరిక పంపారు. తమ దేశంలోకి దిగుమతి అవుతున్న ఉక్కుపై 25 శాతం, అల్యూమినియం ఉత్పత్తులపై 10 శాతం పన్ను విధిస్తున్నట్టు రెండు రోజుల క్రితమే ట్రంప్ ప్రకటన చేశారు. దేశీయ పరిశ్రమలను బలోపేతం చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాల కల్పన కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. అయితే, దీనిపై ఐరోపా దేశాల కూటమి, చైనా తదితర దేశాలు మండిపడ్డాయి. ఇది వాణిజ్య యుద్ధానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. దీనికి ప్రతిగా తాము కూడా అమెరికా నుంచి దిగుమతి అయ్యే హార్లే డేవిడ్సన్ మోటారు బైకులు, బోర్బాన్ విస్కీ, లెవిస్ జీన్స్ పై పన్ను రేట్లు పెంచుతామని ఐరోపా యూనియన్ హెచ్చరించింది. దీనిపై తాజాగా ట్రంప్ గట్టిగా స్పందించారు. ఒకవేళ ఐరోపా యూనియన్ అమెరికా కంపెనీలపై భారీ స్థాయిలో విధిస్తున్న పన్నులను ఇంకా పెంచాలనుకుంటే, మేం సింపుల్ గా వారి కార్లపై పన్ను వేస్తాం. ప్రస్తుతం అవి ఏ పన్ను లేకుండా అమెరికాలోకి దిగుమతి అవుతున్నాయి అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ హెచ్చరిక ఆ దేశాలను నిజంగా ఆలోచింపజేసేదే. ఎందుకంటే అమెరికా ప్రస్తుతం ఏటా 12 లక్షల ఐరోపా కార్లు (బీఎండబ్ల్యూ, వోక్స్ వ్యాగన్) దిగుమతి చేసుకుంటోంది.

ఇన్వెస్టర్ హాండ్‌బుక్స్‌ను ఆవిష్కరించిన ఏపీ సీఎం



హైదరాబాద్: దేశంలో నాల్గవ అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు ఎస్ బ్యాక్ తాజాగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డు(ఏపీఈడీబీ)తో కలిసి టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై వేర్ నేచర్ బీకాన్స్ అండ్ హిస్టరీ ఎవైట్స్ పేరిట రూపొందించిన హ్యాండ్ బుక్‌ను సీఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం పేరిట రూపొందించిన నివేదికను కూడా ఆవిష్కరించారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో వీటి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బ్యాంకు ఎండీ అండ్ సీఈవో రానా కపూర్ మాట్లాడుతూ సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పరిపాలన కార్యక్రమాలను ఎస్ బ్యాంకు తోడ్పాటునందిస్తుందని తెలిపారు.

చరిత్ర సృష్టించిన పుణె చాయ్ వాలా

● నెలకు రూ.12 లక్షల ఆదాయం ● పుణెలో ప్రముఖ టీస్టాల్‌గా మారిన యెవ్లే టీ హౌస్ ● నగరంలో మూడు బ్రాంచ్‌లు ● చాయ్ అమ్మడం ద్వారానూ ఉద్యోగాలు సృష్టించవచ్చన్న నవ్‌నాథ్ యెవ్లే

న్యూఢిల్లీ: వూణెలోని ఓ చాయ్‌వాలా చరిత్ర సృష్టించాడు. కేవలం టీ విక్రయించడం ద్వారా నెలకు రూ.12 లక్షలు సంపాదిస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాడు. నగరంలోని యెవ్లే టీ హౌస్ ఇప్పుడు ప్రముఖ టీ స్టాల్‌గా మారిపోయింది. యెవ్లే టీ హౌస్ సహ వ్యవస్థాపకుడైన నవ్‌నాథ్ యెవ్లే మాట్లాడుతూ త్వరలోనే తమ బ్రాండ్‌ను అంతర్జాతీయంగానూ విస్తరిస్తామని పేర్కొన్నాడు. పకోడా వ్యాపారంలా కాకుండా టీ అమ్మడం ద్వారానూ దేశంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు సృూఎష్టించవచ్చని పేర్కొన్నాడు. తన వ్యాపారం బాగా సాగుతున్నందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. ప్రస్తుతం యెవ్లే టీ హౌస్‌కు నగరంలో మూడు సెంటర్లు ఉన్నాయి. ప్రతీ సెంటర్‌లో 12 మంది పనిచేస్తున్నారు. నెలకు రూ.12 లక్షలకు పైగా ఆదాయం లభిస్తోంది.



ఆరె కటిక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి : ఈశ్వర్ చౌదరి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః వచ్చే బడ్జెట్‌లో ఆరె కటికల అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలంగాణ ఆరె కటిక సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చి నాలుగేళ్లు పూర్తవుతున్నా.. తమ సామాజిక వర్గాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు మారుతాయని ఎంతో ఆశించామని, కానీ తమ సామాజిక వర్గానికి నిరాశే మిగిలిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దేశంలో ఆరె కటికలు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్న విధంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపడతామని కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. బీసీలలోని అత్యల్ప కులాలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఇంత వరకు ఆరె కటికలకు ఏం చేశారో చెప్పాలన్నారు. ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులతో పాటు స్థలం కేటాయించారని, గొల్ల కురుమలకు భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించారని, అలాగే రెడ్డి సంక్షేమ భవన్‌కు నిధులు, స్థలం కేటాయించడం అభినందనీయమేనని, కానీ ఆరె కటికలు ఏం పాపం చేశారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రత్యేక రాష్ట్రంలో కూడా తమకు న్యాయం జరగపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆరె కటికలకు ఫెడరేషన్, పాలక మండలిని ఏర్పాటు చేయాలని, సంక్షేమ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఈశ్వర్ చౌదరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రణరంగంగా మారిన పులివెందుల

● అగ్ని రాజేసిన అభివృద్ధి చర్చ ● ఇరు పార్టీ నేతల హౌస్ అరెస్టు ● అయినా పులివెందులలో వైసీపీ టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ ● పోలీసుల దిగ్బంధంలో పులివెందుల ● ఇతర ప్రాంతాల నుంచి పార్టీ నేతలు రాకుండా చెక్‌పోస్ట్‌లు ● ఇరు పార్టీల ఘర్షణలో ట్రాఫిక్ ఎస్‌ఐకు గాయాలు-ఆసుపత్రికి తరలింపు ● పరస్పర దాడులను నియంత్రించేందుకు గాలిలో కాల్పులు జరిపిన పోలీసులు

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : అభివృద్ధిలో చర్చ అంశం కడప జిల్లా పులివెందులలో ఆగ్గిరాజేసింది. అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ శ్రేణుల పరస్పరదాడులతో పులివెందుల రణరంగంగా మారింది. ఈ దాడులను నియంత్రించేందుకు పోలీసులు గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. వైసీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో దీంతో ఏ క్షణం ఏమీ జరుగుతుందో తెలియని టెన్షన్ వాతావరణ నెలకొంది. ఏక్షణాన ఏం జరుగుతుందో అర్థంగాని పరిస్థితులు నెలకొన్నాయి. పులివెందుల అభివృద్ధిపై అధికార తెలుగుదేశం పార్టీ, విపక్ష వైసీపీలు ఇటీవల సవాళ్లు, ప్రతిసవాళ్ళు విసురుకున్నాయి. అనంతరం ఆదివారం పూలంగళ్ళ సర్కిల్‌లో బహిరంగ చర్చకు రావాలంటూ ఇరుపార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పూలంగళ్ళ సర్కిల్‌లో జరిగే చర్చకు ఇరుపార్టీల నేతలు సిద్ధమయ్యారు.. దీంతో పులివెందులలో టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో ముందస్తు జాగ్రత్తగా చర్యలో భాగంగా సమాచారమందుకున్న పోలీసులు పెద్దఎత్తున పూలంగళ్ళ సర్కిల్‌కు చేరుకున్నారు. ఇరుపార్టీల నేతలను అడ్డుకునేందుకు ప్రయత్నం పోలీసులు చేశారు. టీడీపీ, వైసీపీ నేతలు ఎదురుపడితే ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉండడంతో పోలీస్ బలగాలు పెద్దఎత్తున మోహరిస్తున్నాయి. పూల అంగళ్లు సర్కిల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు రంగంలోకి దిగి 144 సెక్షన్ విధించారు. ఇదిలావుంటే సర్కిల్ వద్దకు వైసీపీ శ్రేణులను అనుమతించని పోలీసులు మాత్రం టీడీపీ నేతలు బీటెక్ రవి,

రాంగోపాల్‌రెడ్డిని అనుమతించారిన జగన్ పార్టీ నేతలు ఆరోపించంఆరు. ఈ సందర్భంగా చోటు చేసుకొనే ఘర్షణలను అదుపుచేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు.

కడప జిల్లా పులివెందులలో రాజకీయం వేడెక్కడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికార, ప్రతిపక్ష నాయకుల సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అణువణువు తనిఖీలు చేప ట్టారు. పోలీసు దిగ్బంధంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాన్ని పులివెందులలోకి రాకుండా పోలీసు బలగాలు అడ్డుకుంటున్నాయి.

సవాల్-ప్రతిసవాల్

పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిపై ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు చర్చకు రావాలంటూ టీడీపీ నాయకులు ముందుగా సవాల్ విసిరారు. అధికార పార్టీ సవాల్‌కు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పందించారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిపై పూల అంగళ్ల సర్కిల్ వద్దకానీ, వేంపల్లె అడ్డరోడ్డులోకానీ చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని ఎంపీ ప్రతి సవాల్ చేశారు. పులివెందుల పేలంగళ్లు సర్కిల్‌లో వైసీపీ, టీడీపీ పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ, రాళ్లదాడి జరిగింది. ఈ ఇరు వర్గాల దాడిలో పులివెందుల ట్రాఫిక్ ఎస్‌ఐ చిరంజీవికి గాయాలయ్యాయి. ఇరు పార్టీలు ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాయని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ అన్నారు. తమ మధ్య సమస్యలేమైనా ఉంటే శాంతియుతంగా చర్చించుకుంటే అభ్యంతరం లేదని ఆయన అన్నారు. శాంతి భద్రతల కోసమే పలువురిని అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ అన్నారు.



ఇరువర్గాలు రాళ్ల దాడి చేసుకున్నాయి. అడ్డుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ రాళ్లదాడిలో ఎస్ఐకి గాయాలయ్యాయ. దీంతో ఆయన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇదిలావుంటే పులివెందుల అభివృద్ధిపై అటు టీడీపీ, ఇటు వైసీపీ నేతలు సవాళ్ళు, ప్రతిసవాళ్ళు విసురుకున్న విషయం తెలిసిందే. దీంతో పులివెందుల పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంతేగాక ఆదివారం సాయంత్రం చర్చకు రావాలంటూ ఇరు పార్టీల నేతలు సవాల్ విసురుకున్నారు. ఈ చర్చకు ఇతర నియోజకవర్గాలకు చెందిన రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. ఘర్షణలు తలెత్తే అవకాశాలుండడంతో పోలీసులు సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎవరినీ పట్టణంలోకి రానీయకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకొన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా పులివెందుల ఇన్‌ఛార్జ్ సతీష్ కుమార్ వేంపల్లెలో హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని వేంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినా పూల అంగళ్లు సర్కిల్‌లో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది.

పులివెందుల సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు

కడప జిల్లాలోని పులివెందుల సరిహద్దులో పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అంతేగాక పెద్దఎత్తున మోహరించారు. పులివెందుల అభివృద్ధిపై అటు అధికార టీడీపీ, ఇటు విపక్ష వైసీపీ నేతలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు విసురుకున్న నేపథ్యంలో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంతేగాక ఆదివారం సాయంత్రం పూలంగళ్ళ సర్కిల్‌లో జరిగే చర్చకు రావాలంటూ ఇరు పార్టీల నేతలు సవాల్ విసురుకొన్న విషయం తెలిసిందే. దీంతో చర్చకు వచ్చేందుకు ఇరు వర్గాలు వస్తుండడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరుపార్టీల నేతలు ఎదురుపడితే ఘర్షణలు తలెత్తే అవకాశాలుండడంతో పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. అంతేగాక నియోజకవర్గం నుంచే గాక జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి కూడా ఇరు పార్టీల కార్యకర్తలు పులివెందులకు వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎవరినీ పట్టణంలోకి రానీయకుండా చేశారు.

అధికార పార్టీ కుట్ర

పోలీసులు అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. తమ పార్టీకి చెందిన పులివెందుల మండల నాయకులను పోలీస్‌స్టేషన్‌కు రావాలని హుకుం జారీ చేశారని, సాయంత్రం వరకు స్టేషన్‌లో ఉండాలని వేధిస్తున్నారని వైసీపీ నాయకులు తెలిపారు. చర్చకు సిద్ధంగా లేకపోవడం వల్లే టీడీపీ ఇలాంటి కుట్రలు చేస్తోందంటున్నారు. అయితే చర్చకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా బందోబస్తు పెంచినట్టు వెల్లడించారు.

నేనొక్కడినే వెళతా : అవినాష్‌రెడ్డి

చర్చ పేరుతో ఘర్షణలు జరిగే అవకాశమున్నందున ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటి వద్ద కూడా పోలీసులను పెద్ద సంఖ్యలో మోహరించారు. చర్చకు రావొద్దంటూ అవినాష్‌రెడ్డిని పోలీసులు కోరారు. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతుందనుకుంటే తానొక్కడినే చర్చకు వెళతానని, అధికార పార్టీ నాయకులు ఎంతమంది వచ్చినా తనకు అభ్యంతరం లేదని పోలీసులతో అవినాష్‌రెడ్డి చెప్పారు. ఆయనను గృహనిర్బంధం చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.

టీడీపీ నేతలకు వాస్తవాలు తెలుస్తాయి : అవినాష్‌రెడ్డి

పులివెందుల అభివృద్ధిపై చర్చ జరిగితే టీడీపీ నేతలకు కూడా వాస్తవాలు తెలుస్తాయని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. అర్థవంతమైన చర్చ జరిగేందుకు పోలీసులు సహకరించాలని ఎంపీ కోరారు. పులివెందులలో ఆదివారం ఉదయం నుంచి ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి పార్టీ శ్రేణులతో భేటీ అయ్యారు. అందరూ సంయమనం పాటించాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దన్నారు. చట్టాన్ని, పోలీసులను గౌరవించాలన్న అవినాష్‌రెడ్డి సాయంత్రం 5గంటల వరకు ఇక్కడే ఉంటామని తెలిపారు.

వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్ట్, ఉద్రిక్తత

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని పోలీసులు ఆదివారం మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అక్కడి నుంచి పోలీస్‌స్టేషన్‌కు తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా వైసీపీ కార్యకర్తలు మార్గమధ్యలో అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

చర్చకు బదులు రచ్చ చేశారు : అవినాష్ రెడ్డి

తెలుగుదేశం నేతలు చర్చకు బదులు రచ్చ చేశారని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి మండిపడ్డారు. చర్చ జరగాలన్న ఉద్దేశం సతీష్ రెడ్డికి లేదని అందుకే చర్చ పేరుతో రచ్చ చేశారని అన్నారు. టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడినా తాను, తమ పార్టీ కార్యకర్తలు చట్టాన్ని గౌరవించి సంయమనం పాటించామని తెలిపారు. అంతేకాకుండా పోలీసుల వైఖరిని అవినాష్ రెడ్డి తప్పుపట్టారు. వైసీపీ కార్యాలయం ముందు వందలాది మంది పోలీసులను మోహరించారని, కానీ తెలుగుదేశం కార్యాలయం వద్ద ఎందుకు పోలీసులను పెట్టలేదని ప్రశ్నించారు. తెలుగుదేశం నేతలు ప్లాన్ ప్రకారం దాడికి పాల్పడ్డారని, అధికారం అండతో రాళ్లతో జరిపిన దాడుల్లో పార్టీ కార్యకర్తలతో పాటు, ఓ ఎస్‌ఐకి కూడా గాయాలయ్యాయని తెలిపారు. తమ అధినేత, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ ఓర్వలేక పోతున్నారని అందుకే పులివెందులలో రచ్చ చేయాలని టీడీపీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. రాళ్లతో, కర్రలతో దాడులకు దిగిన తెలుగుదేశం నేతలు వైసీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తెలుగుదేశం నేతల్లా కాదని, చట్టాలపై గౌరవం ఉందని, పార్టీ నేతల కార్యకర్తలు చట్టాన్ని గౌరవిస్తారని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ తమ దగ్గరకు వచ్చి శాంతియుత వాతావరణ నెలకొల్పేందుకు సహకరించమని కోరితే వెంటనే అంగీకరించామని తెలిపారు. పులివెందుల అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పులివెందులకు వైఎస్సార్ ఏం చేశారో చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. కుంటి సాకులు చెప్పకుండా టీడీపీ నాయకులు ఏం చేశారో చర్చకు రావాలన్నారు. ఫలప్రదమైన చర్చ జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

రాహుల్‌కు ఎంత చెప్పినా వినలేదు


కాంగ్రెస్ ఓటమిపై మమతా బెనర్జీ కీలక వ్యాఖ్య



కోలకతా : త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా ఎన్నికల్లో ముందుగానే చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని బరిలోకి దిగాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి తాను ఎంతగానో చెప్పానని, పొత్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే కాంగ్రెస్ వైఫల్యం చెందిందని, అదే ఎత్తుగడతో బీజేపీ విజయం సాధించిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై తనదైన శైలిలో స్పందించిన మమత బీజేపీని ఓడించాలంటే ప్రాంతీయ పార్టీలతో భాగస్వామ్యమే ముఖ్యమని రాహుల్‌కు సూచించినా తన మాటను వినలేదని అన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం బీజేపీకి ఆయువుగా మారిందని, కాంగ్రెస్ నేతలు ఎవరి మాట వింటారో అర్థం కావడం లేదని, సొంత తప్పుల కారణంగానే ప్రతి ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతోందని అన్నారు. ఫలితాల అనంతరం పశ్చిమ బెంగాల్, ఒడిశా, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తే బీజేపీకి స్వర్ణ యుగం వచ్చినట్టేనని అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిప్పుల వర్షం కురిపించిన మమతా బెనర్జీ నెమలి పింఛాలను పెట్టుకున్న బొద్దింకలు, తాము నెమళ్లైపోయినట్టు కలగంటున్నాయని, వారి కలలను 2019 పార్లమెంట్ ఎన్నికలు కల్లలుగా మారుస్తాయని అన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని ధన బలంతోనే బీజేపీ గెలిచిందని ఆమె అన్నారు. త్రిపురలో అధికారంలోని వామపక్ష ఫ్రంట్‌కు, బీజేపీ కూటమికి 5 శాతం మాత్రమే వోట్ల తేడా వచ్చిందని, అంత మాత్రానికే గొప్పలకు పోవడం ఎందుకని ఎద్దేవా చేశారు.

లెఫ్ట్ నాట్ రైట్.. లెఫ్ట్ పార్టీలకు దేశంలో చోటు లేదు: అమిత్ షా

న్యూఢిల్లీ : లెఫ్ట్ పార్టీలు ఈ దేశంలోని ఏ ప్రాంతా నికి సరిపోవని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పేర్కొన్నారు. త్రిపుర ఎన్నికల ఫలితాల అనంత



రం ఆయన మాట్లాడుతూ లెఫ్ట్ నాట్ రైట్ అని వ్యా ఖ్యానించారు. దేశంలోని ఏ ప్రాంతానికీ అవి సరిపో వన్నారు. త్రిపుర ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రధా ని నరేంద్ర మోడీ 'యాక్ట్ ఈస్ట్' పాలసీనే కారణమన్నారు. వివిధ రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయానికి దోహదపడుతుం దని అమిత్ షా పేర్కొన్నారు. తమకు విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞ తలు తెలిపారు. మోడీ నాయకత్వంపై ఈశాన్య రాష్ట్రాల ప్రజలు అచంచల విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ రోజురోజుకు కునా రిల్లుతోందని, తాజా ఎన్నికల్లో అది నిరూపితమైందని అన్నారు. త్రిపురలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేశారు. త్రిపుర, నాగాలాండ్‌లో చాలా మంది కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కలేద న్నారు. దేశంలోని ఏ ప్రాంతంలోనూ లెఫ్ట్‌కు చోటు లేదన్న విషయం ఈ ఎన్నిక లతో తేలిపోయిందన్నారు.

ఏపీకి ప్రత్యేక హొదా కోసం తమిళనాడులో నిరసన

చెన్నై చెపాక్ స్టేట్ హౌస్ వద్ద ఆందోళన

చెన్నై : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెంటనే ప్రత్యేక హోదాను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తమిళనాడులో నిరసనలు జరుగుతున్నాయి. చెన్నైలోని తెలుగు ఫోరం ఆధ్వర్యంలో పలువురు తెలుగువారు నిరసనలు తెలిపారు. చెపాక్‌లోని స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో చెన్నైలోని ఐటీ కంపెనీల్లో పని చేస్తున్న పలువురు ఉద్యోగులు, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొని ప్రత్యేక హోదా కోసం నినాదాలు చేశారు. ఏపీలో యువతకు ఉద్యోగావకాశాలు దగ్గర కావాలంటే ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా వస్తే, వివిధ ప్రాంతాల్లో సెటిలైన వారంతా తిరిగి రాష్ట్రానికి చేరుకుంటారని, దాంతో అభివృద్ధి మరింత వేగవంతం అవు తుందని వారు వెల్లడించారు. ఇదే సమయంలో విభజన చట్టంలో పేర్కొన్న హా మీలను అన్నింటినీ నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, హామీల ను నెరవేర్చకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

తొలి అస్త్రమే రాజీనామా

నేర్పుతున్నారని ఎద్దేవా చేశారు. హోదా కోసం ఆఖరిఅస్త్రంగా మంత్రులతో రాజీనామా చేయిస్తామని చంద్రబాబు చెబుతున్నారని కానీ ఇప్పటికే నాలుగేళ్లు గడిచాయి కనుక ఆఖరి అస్త్రంగా కాకుండా మొదటి అస్త్రంగానే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆదివారం ప్రకాశం జిల్లా అద్దంకి బహిరంగ సభలో పాల్గొన్న వైఎస్ జగన్ నాలుగేళ్ల చంద్రబాబు పాలనపై నిప్పులు చెరిగారు. "ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ మార్చి1న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేసింది. వైసీపీ నేతలు ప్రత్యేక రైలులో ఇప్పటికే ఢిల్లీ వెళ్లారు. హోదా కోసం ఢిల్లీలో ధర్నాలు చేస్తారు. మంగళవారం నుంచి పార్లమెంట్ వేదికగా వైసీపీ ఎంపీలు పోరాటం చేస్తారు. అప్పటికీ కేంద్రం దిగి రాకపోతే మార్చి 21న కేంద్రంపై అవిశ్వాసం పెడతాం. అయినా కేంద్రం స్పందించకపోతే ఏప్రిల్ 6న పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తారు. చంద్రబాబు పార్ట్‌నర్ (పవన్ కల్యాణ్)కు చిత్తశుద్ధి ఉండి ఉంటే అవిశ్వాసానికి టీడీపీ ఎంపీలతో మద్దతు ఇప్పించాలి. మొత్తం 25 మంది ఏపీ ఎంపీలు రాజీనామాలు చేస్తే కేంద్రం దిగిరాదా, చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారు. ఇప్పటికే నాలుగేళ్లు గడిచాయి. మొదటి అస్త్రంగానే భావించి చంద్రబాబు తమ పార్టీ ఎంపీలతో రాజీనామా చేయించాలని' వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

బాబుతో పాటు మళ్లీ కరువొచ్చింది

చంద్రబాబు అధికారంలోకొచ్చి నాలుగేళ్లవుతోంది. ఆయనతో పాటు ఏపీకి ఏమొచ్చిందంటే కరువొచ్చింది. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా చంద్రబాబుతో పాటు కరువు ఆయన అడుగులో అడుగు వేసింది. ఈ ఏడాది 32 శాతం కరీఫ్ పంటకు వర్షలోటు ఉంది. రబీ పంటకు 71శాతం లోటు ఉన్న పరిస్థితుల్లో రైతున్నలను బాధ్యతగల ముఖ్యమంత్రిగా ఆదుకోవాలి. కరీఫ్‌లో కరువొస్తే ఎవరైనా రబీలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలు, రుణాలు ఇప్పిస్తారు, కానీ చంద్రబాబు మాత్రం రైతులను గాలికొదిలేశారు. ఇన్‌పుట్ సబ్సిడీలు, ఇన్సురెన్స్‌లు అందించలేదు. ఆఖరికి పండించిన పంటకు కనీసం గిట్టుబాట ధర కల్పించలేని వ్యక్తి సీఎం చంద్రబాబు. గత నాలుగేళ్లలో ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. మార్కెట్‌కి తీసుకెళ్తే కనీసం రూ.4000కు కందులు అమ్ముకోలేని పరిస్థితి రైతులది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కందులు రూ. 9000 నుంచి రూ.10,000 ధర పలికేవి. కానీ కేవలం రెండంటే రెండు బస్తాలు మాత్రమే కొంటారు. అందులోనూ తేమశాతం ఉందని కుంటిసాకులు చెబుతూ రైతుల నుంచి కందులు కొనకుండా తప్పించుకుంటున్నారు. ఆ తర్వాత రైతులు దళారుల వద్దకు వెళ్తే టీడీపీ దళారులు రూ.4వేలకు కందులు కొంటారు. వాటినే చంద్రబాబు రూ.5000కు పైగా చెల్లించి కొనుగోలు చేస్తారని వైఎస్ జగన్ అన్నారు.

"ఓటుకు కోట్లు కేసుల్లో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయిన టేపులు తెలంగాణ వద్ద ఉన్నాయి. అందుకే ఏ విషయంలోనూ నోరు తెరిచి ప్రశ్నించే స్థితిలో చంద్రబాబు లేరు. ఏమైనా అడిగితే తనను జైలుకు పంపిస్తారేమోనన్న భయం చంద్రబాబులో కనిపిస్తోంది. కేసుల్లో ఇరుక్కుపోయిన వ్యక్తి కనుక కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రయోజనాలపై ప్రశ్నించే సాహసం చేయలేరు జన్మభూమి కమిటీల కారణంగా రేషన్ బియ్యం, పెన్షన్, ఆఖరికి మరుగుదొడ్లు కావాలన్న లంచం ఇవ్వాల్సిన పరిస్థితి దాపురించింది. మట్టి, ఇసుక, మద్యం ఇలా దేనిని టీడీపీ సర్కార్ వదలడం లేదు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందని పరిస్థితి. ఎడమకాలువకు 28వేల ఎకరాలకు అందాల్సి ఉండగా కేవలం 12వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిస్తున్నారు. ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే ప్రాజెక్టులకు టెంకాయలు కొడతారు. పొరుగు రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలలో రెట్లతో పోల్చితే కనీసం రూ.7 ఎక్కువగా వసూలు చేస్తూ ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారు. నాలుగేళ్ల పాలనలో మూడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. గతంలో వందలోపే వచ్చే కరెంట్ బిల్లులు, నేడు బాబు పాలనలో రూ.500, రూ.1000 వస్తుంది. గతంలో బియ్యం, చక్కెర, కందిపప్పు, పామాయిల్, గోదుమపిండి, పసుపు, చింతపండు, ఉప్పు, కిరోసిన్ ఇవన్నీ ప్యాక్‌చేసి రూ.185 లకే చేతిలో పెట్టేవారు. ప్రస్తుతం రేషన్‌షాపుల్లో బియ్యం తప్ప ఇంకేం దొరకడం లేదు. ఒకవేళ ఇంట్లో ఆరుగురుంటే ఏదో సాకుచెప్పి ఇద్దరి వాటా



బియ్యాన్ని ఎగ్గొడుతున్నారు. పిల్లలు తాగి చెడిపోతున్నారు. అధికారంలోకి వస్తూనే బెల్ట్ షాపులు తగ్గిస్తాం. చర్యలు తీసుకుంటామని గతంలో చంద్రబాబు చెప్పారు. గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఉందో లేదో కానీ మందు లేని గ్రామం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. ఫోన్ కొడితే ఇంటికి మినరల్ వాటర్ తెచ్చిస్తారో లేదో తెలియదు కానీ ఫోన్ కొడితే మద్యం సీసాలు ఇంటికి తెచ్చే పాలన అందించడమే చంద్రబాబు సాధించిన ఘనత. నాలుగేళ్లు గడిచినా చంద్రబాబు తాను చెప్పినట్లుగా డ్వాక్రా, ఇతర రుణాలు మాఫీ చేయకపోగా బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయి. అక్కాచెల్లెమ్మల ఇళ్లకు వచ్చి తాళాలు వేయడం చూస్తున్నాం. పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మల రుణాలు ఒక్క రుపాయి కూడా మాఫీ కాలేదు. జాబ్ రావాలంటే బాబు రావాలని గొప్పలు చెప్పారు చంద్రబాబు. జాబ్ రాకపోతే వారికి ఉపాధి అయినా, లేక ఉద్యోగం లేని పరిస్థితుల్లో రూ.2000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకూ చంద్రబాబు ఒక్కో నిరుద్యోగికి రూ.96,000 బాకీ పడ్డారు. ఒకవేళ చంద్రబాబు కనిపిస్తే మా బాకీ పరిస్థితి ఏంటని నిలదీయాలన్నారు. మూగ, చెవుడు కోసం కాంక్లియర్ ఇంప్లాయింట్ కోసం రూ.6-7 లక్షలు అవుతాయి. నాన్నగారి హయాంలో పిల్లలు ఆపరేషన్ చేయించుకుని నవ్వుతూ ఇంటికి వెళ్లేవారు. చంద్రబాబు హయాంలో మాత్రం ఆపరేషన్‌కు డబ్బులు లేక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతవుతున్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు బాకీ పడ్డారని, వాళ్లు వైద్య చికిత్సలు అందించడం లేదు. మేం అధికారంలోకి వస్తే నవరత్నాలతో పేదవాళ్ల జీవితంలో వెలుగులు నింపుతాం అని." అని వై.ఎస్.జగన్ భరోసా ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

నేనే లీడర్



వివిధ రంగాలకు చెందిన వందలాది మంది ప్రగతి భవన్‌కు తరలివచ్చారు. ప్రగతిభవన్‌కు తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు ఇతర వర్గాలకు చెందిన వారినుద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ తృతీయఫ్రంట్ ఏర్పాటును జాతీయస్థాయి నేతలతో సహా అన్ని వర్గాల వారు స్వాగతిస్తున్నా రని తెలిపారు. చాలామంది జాతీయ నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడుతున్నా రన్న ఆయన, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ ఫోన్ చేసి మాట్లాడారని, మనమంతా కలిసి పనిచేద్దామని చెప్పుకొచ్చారని కేసీఆర్ వివరించారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనన్న ఆయన, దేశ రాజకీయ గుణాత్మక మార్పు రావాల్సిన అవసర ముందని పేర్కొన్నారు. కేసీఆర్ కోరుకుంటున్న రాజకీయ ప్రత్యామ్నాయం, థర్డ్ ఫ్రంట్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

వచ్చే సాధారణ ఎన్నికల్లో జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న భావిస్తున్న కేసీఆర్ వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తొలుత ఫ్రంట్ ఏర్పాటుపై ప్రకటన చేయడం ఆతరువాత తన మద్దతుదారులను కూడగట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను చూస్తుంటే, రానున్నా ఎన్నికల నాటికి తృతీయఫ్రంట్ ఆవిర్భావించే అవకా శాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటున్నారు. ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు వెలువ డిన రోజే బీజేపీ జాతీయ నాయకత్వానికి షాకిచ్చేవిధంగా తృతీయఫ్రంట్ ఏర్పా టుపై కేసీఆర్ చేసిన ప్రకటన చేయడాన్ని అంతా అషామాషీగా తీసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. దేశంలో మోడీ హవా క్రమేపీ తగ్గుతోందన్న అభిప్రాయంతో ఉన్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు రానున్నా ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు మిగతా వారేవరు కేంద్రాన్ని ఢీకొట్టే సాహసం చేసే ప్రయత్నాలు చేయకపోగా, కేసీఆర్ మాత్రం నేనున్నంటూ ముందుకొచ్చి కేంద్రాన్ని ఢీకొట్టేందుకే రెడీ అయ్యారని రాజకీయపరిశీలకులు విశ్లేషిస్తున్నారు.





బడ్జెట్ బడుగులదేనా?

కేటాయించకపోతే.. వచ్చే ఎన్నికలల్లో ఆయా ప్రభుత్వాలను గద్దె దింపడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. బడుగుల సంక్షేమాన్ని విస్మరిస్తే తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు సైతం చేస్తామంటూ హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో 59శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 54శాతం ఉన్న బీసీల జనాభాకనుగుణంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించేలా తెలుగు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్ల కోటాను పెంచాలని కోరుతున్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడుగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్న ఆశాభావాన్ని బడుగులు వ్యక్తం చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఏ మేరకు న్యాయం చేయనున్నారని బీసీలు ఎదురు చూస్తున్నారు. కాగా.. గతంలో బడుగుల సంక్షేమానికి అరకొర నిధులు కేటాయించడం పట్ల విమర్శలు సైతం ఎదుర్కొన్నారు. తమ సామాజిక వర్గానికి న్యాయం చేయలేకపోయారనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతం బీసీల సంక్షేమానికి వేల కోట్లు కేటాయిస్తామన్న సీఎం కేసీఆర్ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి. గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎంబీసీల సంక్షేమానికి రూ.1000కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఇంత వరకు అందులో ఒక్క పైసా ఖర్చు చేయలేక పోయింది. రజక, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్లకు రూ.500కోట్లు కేటాయించిన ప్రభుత్వం..పూర్తిస్థాయిలో వాటిని ఆయా సామాజిక వర్గాలకు అందించలేక పోయింది. మిగిలిన ఫెడరేషన్లకు నిధులు కేటాయించలేదు. అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలను సైతం ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో బీసీలు ఆందోళన చెందుతున్నారు. నూతన రాయితీ విధానంలో భాగంగా బీసీ కార్పొరేషన్ ద్వారా 2015-16 నుంచి రా.1లక్ష-10లక్షల మధ్య 80-60శాతం సబ్సిడీలతో రుణాలు ఇస్తున్నామని ప్రకటించారు. సబ్సిడీ శాతాన్ని పెంచిన ప్రభుత్వం రుణాలను అందిండంలో విఫలమైంది. ఈ బడ్జెట్‌లోనైనా తమ సామాజిక వర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టని పక్షంలో వచ్చే ఎన్నికలల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని బీసీలు హెచ్చరిస్తున్నారు.

ఈసారి బీజేపీనే ప్రతిపక్షం

- సభకు రాకూడదని వైసీపీ నిర్ణయం
- పూర్తి సన్నద్ధతతో అధికార టీడీపీ

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బీజేపీనే ప్రతిపక్ష పాత్ర పోషించనుంది. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఈ సమావేశాలను బహిష్కరిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పాత్ర బీజేపీకి దక్కనుంది. ఏపీ అసెంబ్లీలో బీజేపీకి నలుగురు ఎమ్మెల్యేలు ఉండగా..అందులో ఇద్దరు మంత్రులు. మంత్రులు మాట్లాడలేరు కాబట్టి మిగిలిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలే మాట్లాడాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సాయం రావడం లేదని టీడీపీ ఎంపీలు పార్లమెంటులో ఆందోళనలకు సన్నద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తమ వాదనను వినిపించే అవకాశం ఉంది. రాష్ట్రానికి రావాల్సిన సాయంపై ఈ రెండుపార్టీల మధ్య మాటల యుద్ధం అసెంబ్లీలో కొంత వేడి పుట్టించే వీలుంది. రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. మంగళ, బుధవారాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు గురువారం బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఆయనకు కొనసాగింపుగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఆ తర్వాత బడ్జెట్‌పై సభలో చర్చ జరుగుతుంది. ఈసారి సమావేశాల్లో రాష్ట్రానికి కేంద్ర సాయం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పోలవరం, పంటలకు గిట్టుబాటు ధరలు, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల రాక, పంటలకు గిట్టుబాటు ధరల కల్పన, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రోడ్డు ప్రమాదాలు, పేదల గ హ నిర్మాణం, జన్మభూమి వినతుల పరిష్కారం, రాయలసీమలో హైకోర్టు, అమరావతి నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ప?థకాలపై ప్రజలకు సమాచారం ఇవ్వడానికి ఈ సమావేశాలను ఒక వేదికగా వినియోగించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ప్రతిపక్షం లేదని మంత్రులు సరైన సన్నద్ధత లేకుండా వస్తే ఊరుకొనేది లేదని, ప్రతి అంశంపైనా పూర్తి సమాచారంతో వచ్చి మాట్లాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మార్చి నెలాఖరు వరకూ సమావేశాలు ఉంటాయి.

ఈసారి రాజ్యసభ సభ్యుల ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. 3 ఎంపీ స్థానాలకు నామినేషన్ల దాఖలు చేయడానికి ఈ నెల 12వ తేదీ చివరిరోజు. ఒకవేళ పోటీ అనివార్యమైతే మార్చి 23వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఎమ్మెల్యేలు ఓట్లు వేయాల్సి ఉంటుంది.


మద్దతు ధరలేక రైతన్న కన్నీరు

ఎమ్మెల్యేలపై గంపెడాశలు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి .. కొనబోతే కొరివిగా తయా రైంది. పంట బాగా పండిందని సంబరప డితే గిట్టుబాటు ధర ఉండదు. రేటు బాగా ఉందనుకుంటే పంట చేతికి రాదు. అన్ని పంటలదీ ఈ ఏడాది ఇదే పరిస్థితి. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి చేసే యత్నాలను వ్యాపారులు, దళారులు ఏదో ఒక రకంగా తూట్లు పొడుస్తూనే ఉన్నారు. జిల్లాలో సుబాబుల్ కొనుగోళ్లు నామమాత్రంగా జరుగుతున్నాయి. పత్తికి కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా కొంటున్నారు. గత ఏడాది క్వింటాల్ 13 వేలు ధర పలికిన మినుము ప్రస్తుతం రూ. 4 వేలకు పడిపోయింది. లక్ష క్వింటాళ్లకు పైగా పత్తి పంట ఇంకా రైతుల దగ్గరే మూలుగుతోంది. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఎత్తివేయడంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారింది. కంది రైతుల వేదన మరీ దారుణంగా ఉంది. ఐదువేల క్వింటాళ్ల కొనుగోలుకు నాఫెడ్గ ఆదేశించింది. గత ఏడాది 50 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసిన అధికారులు ఈ ఏడాది పత్తా లేరు.

సాగర్ జలాల కోసం ఎదురుచూపులే

రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎన్ఎస్‌పీ రెండు, మూడో జోన్‌లో ఉన్న తిరువూరు, మైలవరం, నూజివీడు, గన్నవరం, నందిగామ నియోజకవర్గాల లోని చివరి భూములకు నాగార్జున సాగర్ జలాలు చేరడం లేదు. ఈఏడాది సైతం మన వాటా కింద రెండు, మూడు జోన్లకు కలిపి సుమారు 14 టీఎంసీలు రావాలి. కాని వచ్చింది అధికారికి లెక్కల ప్రకారం 10 టీఎంసీలు మాత్రమే. రెండు సార్లుగా వచ్చిన కొద్ది పాటి నీరు కాలువలు తడిసేందుకే సరిపోతుంది. ఆయకట్టులో సుమారు రెండు లక్షల ఎకరాలు సాగు భూములు ఉన్నాయి. గత నాలుగేళ్లుగా సాగర్ జలాలు రాకపోవడంతో ఈప్రాంతంలోని రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. మైలవరం, నూజివీడు నియోజవర్గాల్లో ఉన్న మామిడి తోటలు, ఆరుతడి పంటలకు సాగర్ జలాలతో తడులు వేద్దామని ఆశ పడిన రైతులకు అడియాశలే మిగిలాయి. ప్రస్థుతం దాళ్వా వరికి సాగర్ జలాల అవసరం ఎంతైనా ఉంది. తిరువూరు నియోజవర్గంలో సుమారు 600 ఎకరాలకు ఎన్ఎస్‌పీ నీరు కావాల్సి ఉంది. వేసవిలో పశువుల దాహార్తి



తీర్చేందుకు సాగర్ జలాలు ఒక్కటే దిక్కు. గత నాలుగేళ్లుగా ఖరీఫ్ పంటలు ముగియడంతో చెరువులు అడుగంటి పోతున్నాయి. వేసవి చెరువుల్లో చుక్క నీరు లేక పశువులు అల్లాడిపోతున్నాయి.

మౌలిక సదుపాయాలు లేక ఇక్కట్లు

విజయవాడ నగరం ఓ వైపు కొత్తందాలు సంతరించుకుంటుంటే మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. శానిటేషన్ వంటి సమస్యలు దారుణంగా ఉన్నాయి. నగర జనాభాలో 27 శాతం మంది కొండ ప్రాంతాలలోనే నవస్తున్నారు. నగరంలో తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాలలోనూ కొండ ప్రాంతాలు ఉన్నాయి. కొండ ప్రాంతా లలో నివసించే వారి ఇళ్ల పట్టాల జారీ సమస్య పరిష్కారం కాలేదు. దాదావుగా 40 వేల మందికి ఒక పండుగగా కార య్రక్రమాన్ని నిర్వహించి ఇళ్ల పట్టాలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఇంకా అడ్డంకులు తీరటం లేదు. గన్నవరం, పెనమలూరు నియోజక వర్గాల పరిధిలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కంకిపాడు, గన్నవరం రోడ్లు అభివ ద్ధి చెందాల్సి ఉంది. వీసీఐసీ వస్తే ఈ రెండు నియోజకవర్గాలు పారిశ్రామికంగా కొత్త వుంతలు తొక్కే అవకాశం ఉంది. ఇది అసెంబ్లీలో ప్రధానంగా ప్రస్తావించదగ్గ విషయమే. మైలవరం నియోజకవర్గం పరిధిలో పర్యాటకంగా అభివ ద్ధి చెందటానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. కొండపల్లి కోటను, కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌కు పర్యాటకుల సంఖ్య పోటెత్తుతోంది. వీటి అభివ ద్ధి దిశగా చర్యలు తీసుకుంటే.. పర్యాటకులు మరింత పెరుగుతారు. అంతర్జాతీయ స్థాయిలో క్రేజ్ ఉన్న కొండపల్లి బొమ్మలకు కూడా మరింత మార్కెట్ లభిస్తుంది.

ఊసే లేని మామిడి పరిశోధనా కేంద్రం

నూజివీడు మామిడిపరిశోధనాకేంద్రం ఏర్పడి 20 ఏళ్లయినా అది ఈ ప్రాంత మామిడి రైతులకు ఉపయోగపడటం లేదు. అనేక రకాల తెగళ్లు మామిడి చెట్లకు సోకుతున్నా వాటిని తట్టుకునే వంగడాలను అభివ ద్ధి చేయలేకపోతున్నారు. మామిడి పంట ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య కార్బైడ్గ నిషేధం. ప్రభుత్వం కార్బైడ్గకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా నిషేధించటం వల్ల వ్యాపారులు మామిడి కాయను కొనుగోలు చేయటానికి ముందుకు రావడం లేదు. వేసవిలో మామిడిచెట్లను కాపాడుకోవడానికి అవసరమైన తడుల కోసం ప్రభుత్వం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

పోర్టు పనులు ప్రారంభమయ్యేనా

బందరు పోర్టు పనులు ప్రారంభం కోసం ప్రజలు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఈ పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సి ఉంది. పోర్టు నిర్మాణానికి మొత్తంగా 5300 ఎకరాల భూములు కావాల్సి ఉంది. వీటిలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు 3000 ఎకరాలు కాగా, వాటికి సంబంధించిన ప్రక్రియ పూర్తయింది. పట్టా భూములు 2279 ఎకరాలకుగాను ఇప్పటి వరకు 751 ఎకరాలకు భూ సమీకరణ పూర్తయింది. మిగిలిన 1528 ఎకరాలు భూసేకరణ ద్వారా రైతుల నుంచి తీసుకోవాలనే నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది. ఇందుకోసం 750 కోట్లు అవసరం అవుతాయని గుర్తించారు. ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి రవీంద్ర క షి చేయాల్సి ఉంది. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో పోర్టు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా దీనిపై సీరియస్‌గా ద ష్టి పెట్టాల్సి ఉంది.

కేంద్రంపై విమర్శలు ఎక్కుపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం

29 అంశాలపై చర్చించాలని ప్రభుత్వం యోచన



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి మొదలవుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఈసారీ బహిష్కరణ బాటనే ఎంచుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో ఓటింగ్‌కు మాత్రమే హాజరవుతామని స్పష్టం చేసింది. మిత్రపక్షాలైన టీడీపీ, బిజెపిలే శీతాకాల సమావేశాల్లో మాదిరిగా ఈసారీ సభలో ఉంటాయి. సభలో వాతావరణం మాత్రం అప్పటిలా ఉండకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో రెండు పార్టీల మధ్య ఎంత వరకు సుహ ద్భావ సంబంధాలు కొనసాగుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. విభజన చట్టంలోని అంశాలు, హామీల అమల్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని శాసనసభ వేదికగా గట్టిగా చాటి చెప్పాలని ప్రభుత్వం భావిస్తోంది. సభలో చర్చకు చేపట్టేందుకు ప్రభుత్వం ఎంపిక చేసిన అంశాల్లో ఐదు అవే ఉన్నాయి. భాజపా రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో... వారికి సమాధానంగా రాయలసీమ అభివద్ధి గురించి ప్రధానంగా చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంశాలు చర్చకు వచ్చినవ్పుడు భాజపా ఎలా వ్యవహరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కేంద్ర ప్రభుత్వంపై తెదేపా విమర్శలు ఎక్కుపెడితే, బిజెపి కూడా దానికి దీటుగా బదులిచ్చేందుకు ప్రయత్నిస్తుంది. కేవలం భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాత్రమే మాట్లాడతారా? ఆ పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులూ స్పందిస్తారా? అన్నది వేచిచూడాలి. అలాంటి పరిస్థితే వస్తే భాజపానే ప్రతిపక్ష పాత్ర పోషించే అవకాశం ఉంది.

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో సభలోనే వివరించాలని ఇప్పటికే నిర్ణయించింది. తెదేపా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలయ్యాయన్న అంశంపైనా దష్టి సారించింది. కేంద్రం ఇచ్చిన హామీల్ని అమలు చేయలేదని తెదేపా సభ్యులు దాడికి దిగితే బిజెపి ఈ అంశాల్ని ప్రస్తావించే అవకాశం ఉంది.

ప్రాథమికంగా 18 పనిదినాల్లో సమావేశాలు

శాసనసభ, శాసనమండలిలో చర్చించేందుకు టీడీపీ శాసనసభాపక్షం మొత్తం 29 అంశాల్ని ఎంపిక చేసింది. వీటిలో ఎన్ని అంశాలు చర్చకు చేపట్టేదీ శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో నిర్ణయిస్తారు. బడ్జెట్ సమావేశాల్ని 18 పనిదినాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ నెల 5 నుంచి 29 వరకు సమావేశాలు జరుగుతాయి. బీఏసీలో తుది నిర్ణయం జరుగుతుంది.

అనంతరం ఆ రోజుకి శాసనమండలిని వాయిదా వేస్తారు. శాసనసభలో మంగళ, బుధవారాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవా దాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఈ నెల 8న ఆర్థిక మంత్రి యన మల రామక ష్ణుడు బడ్జెట్ ప్రవేశపెడతారు. శుక్రవారం నుంచి మూడు రోజు లు సెలవులు ఉంటాయి. సోమవారం నుంచి మళ్లీ సమావేశాలు మొదలవు తాయి.




రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాలపై చర్చ :శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం ఎంపిక చేసిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సహకారం, విభజన చట్టం లోని అంశాలు, హామీల అమలు, ప్రత్యేక హోదా వల్ల ఒనగూరే ప్రయోజనాలు వంటివి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పిన జాతీయ విద్యా సంస్థలు ఏ పరిస్థితిలో ఉన్నాయి? 2014 నుంచీ కేంద్రం అందజేసిన ఆర్థిక ప్రయోజనాలపైనా చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులు, అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చ జరుగుతుంది. సభలో చర్చించేందుకు ప్రభుత్వం ఎంపిక చేసిన 29 అంశాల్లో విశాఖలో నిర్వహించిన మూడు భాగస్వామ్య సదస్సుల్లో వచ్చిన పెట్టుబడులు, రాయలసీమలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివద్ధి, ఐదో విడత జన్మ భూమిలో వచ్చిన అర్జీల పరిష్కారం, రాజధాని అమరావతి అభివద్ధి, రాష్ట్రంలో కరవు మండలాలు, రాయలసీమలో పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులు, పోల వరం ప్రాజెక్టు నిర్మాణం, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పురోగతి, గోదావరి-కష్ణా-పెన్నా నదుల అనుసంధానం, రియల్‌టైం గవర్నెన్స్‌ల వంటివి ఉన్నాయి.

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఆస్తి పన్ను వసూళ్లలో వెనుకబాటు

- కృష్ణాలో రూ. 229.18,కోట్ల గుంటూరులో రూ.208.47 కోట్ల లక్ష్యం
- నగర పంచాయతీల్లో ఫర్వాలేదు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : నగర, పురపాలక సంఘాలకు కీలక ఆదాయ వనరులుగా భావించే ఆస్తి పన్ను వసూళ్లలో రెండు జిల్లాల్లో ఆశించిన పురోగతి లేదు. ఈనెలాఖరుతో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి దాకా కష్ణా, గుంటూరు రెండు జిల్లాల్లో ఎక్కడ చూసినా వసూలైన పన్నుల ఆదాయం 60 శాతానికి మించిలేదు. ఇప్పటికే సగటున ఏవురపాలక, నగర పాలక సంస్థలో చూసినా 70-80 శాతం మధ్య పన్నులు వసూలు కావల్సి ఉంది. సాధారణ నిధుల్లో అత్యంత కీలకమైనది ఆస్తి పన్నుల ఆదాయమే. గుంటూరు జిల్లాలో 13, కష్ణాజిల్లాలో 9 వురపాలక, నగరపాలక సంస్థలు ఉన్నాయి. కష్ణా జిల్లాలో వసూలు చేయాల్సిన లక్ష్యం రూ.229.18 కోట్లకు ఈనెల 2వరకు పరిశీలిస్తే రూ.93.25 కోట్లు వసూలైంది. అంటే నిర్దేశిత లక్ష్యంలో ఇది 40.69 శాతం కాబోతుంది. అదే గుంటూరు జిల్లాలో వసూలు చేయాల్సిన లక్ష్యం రూ.208.47 కోట్లు. ఇప్పటిదాకా రూ.85.61 కోట్లు వచ్చింది. అంటే లక్ష్యంలో 41.07 శాతం మాత్రమే సాధ్యపడింది.

సర్వేక్షణ్, ఓటర్ల నమోదు విధులు : గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి దాకా ప్రతి వురపాలక సంఘంలో ఉండే బిల్‌కలెక్టర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు స్వచ్ఛసర్వేక్షణ్ పనులు, ఓటర్ల నమోదు కార్యక్రమాల్లో పాలుపంచుకు



న్నారు. దీంతో ప్రతి వురపాలక, నగరపాలక సంస్థల్లో ఆ మూడు నెలలపాటు పన్నుల వసూళ్లకు అంతరాయం ఏర్పడింది. సహజంగా ప్రస్తుతం పన్నుల వసూళ్లు ఆన్‌లైనయ్యాయి. దీంతో ఏడాదికి చెల్లించాల్సిన పన్ను డిమాండ్గ నోటీసులను ప్రతి ఎస్సెస్‌మెంట్‌కు(ఇల్లు) అధికారులే పంవుతారు. ఆ నోటీసులను అందుకున్న యజమానులు ఆర్నెల్లకు ఒకసారి లేదా ఏడాదికి సరిపడా పన్నుమొత్తాలను ఒకేసారి చెల్లించుకునే వెసులుబాటు ఉంది. నగర, వురపాలక కార్యాలయాల్లో ఉండే పన్నుల వసూలు కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో సైతం ఎక్కడైనా చెల్లించొచ్చు. ఎవరైనా తొలుత ఆర్నెల్ల పన్ను కట్టలేదో వారిని గుర్తించి నోటీసులు ఇచ్చి ఆమేరకు వారు పన్నులు చెల్లించేలా చర్యలు చేపట్టాలి. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే ఏప్రిల్ మాసంలో నిర్దేశిత పన్ను మొత్తం చెల్లిస్తే రుసుములపై 5 శాతం రాయితీ ప్రకటించారు. దీంతో ఉద్యోగ, సంపన్న వర్గాలు దాన్ని బాగా సద్వినియోగం చేసుకున్నాయి. ప్రస్తుతం ఇప్పటి దాకా పన్నులు చెల్లించని వారిలో అత్యధికులు వ్యాపారవర్గాలు, లీజుదారులే ఉంటారని అధికార వర్గాలు అంటున్నాయి. వీరంతా అవసరమైతే వడ్డీ చెల్లించి ఆఖరిలో చెల్లించొచ్చని లేదంటే ఏదైనా రాయితీ ఇస్తారేమోనని ఎదురుచూస్తూ చెల్లింపులను నిలిపివేస్తారని, అలా ఎవ్వరూ కూడా ఆగాల్సిన పనిలేదని అధికారులు చెబుతున్నారు. విజయవాడ, గుంటూరు రెండు చోట్ల ఇప్పటికీ కనీసం 50 శాతం వసూలు కాలేదు. అదే వినుకొండ లాంటి నగర పంచాయతీల్లో పన్ను వసూళ్లు శాతం బాగా ఉంది. గతేడాది కూడా వినుకొండ వురపాలక సంఘం గుంటూరు జోన్ పరిధిలోనే ముందంజలో నిలిచింది. ఈఏడాది కూడా వినుకొండ పన్ను వసూళ్లలో ముందంజలో ఉంది. అదేవిధంగా కష్ణాజిల్లాలో పెడన వురపాలక సంఘంలో 71 శాతం ఆదాయంతో ఆ జిల్లాలో ముందంజలో ఉంది. వినుకొండలో రూ.1.80 కోట్లకు రూ.1.70 కోట్లు (94.50 శాతం), పిడుగురాళ్ల, తాడేపల్లి, పొన్నూరు, తెనాలి, రేపల్లె తదితర వురపాలికల్లో 70 నుంచి 78 శాతం వసూలయ్యింది. గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, మాచర్ల, మచిలీపట్నం, విజయవాడ లాంటి చోట్ల 50 శాతం మాత్రమే వసూలు అయ్యాయి.

ఎయిమ్స్ నిర్మాణ పనులు వేగవంతం

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): ఎయిమ్స్ (ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) నిర్మాణంలో తొలి దశగా రూ.300 కోట్లతో చేపట్టిన పనులను కేఎంవీ సంస్థ పరుగులెత్తిస్తోంది. ఇప్పటికే 193 ఎకరాల చుట్టూ రూ.8.85 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రహరీ పనులు దాదావు ముగిశాయి. తొలిదశ నిర్మాణ పనుల కింద ఓపీడీ బ్లాకుతో పాటు దాదావు అన్నీ నివాసిత భవనాలను నిర్మిస్తున్నారు. తొలిదశ పనులను రూ.272 కోట్ల అవార్డు ఒప్పందంతో కేఎంవీ ప్రాజెక్టు సంస్థ చేపట్టి గత సెప్టెంబరులో పనులను ఆరంభించింది. ప్రాంగణంలో తూర్పు దిశగా ఆసుపత్రి, వైద్య కళాశాల భవన సముదాయాలు రానుండగా పశ్చిమ దిశగా హాస్టళ్లు, ఇతర సిబ్బంది భవనాల

ఎయిమ్స్ నిర్మాణాలు	
భవనం పేరు	ఎత్తు(అంతస్తులు)
రెసిడెన్షియల్ ఏరియా	
యూజీ హాస్టల్ (పురుష)	జీ+12
యూజీ హాస్టల్ (మహిళ)	జీ+5
పీజీ హాస్టల్ (పురుష)	జీ+13
పీజీ హాస్టల్ (మహిళ)	జీ+11
పీజీ హాస్టల్ (వివాహితులు)	జీ+13
నర్సింగ్ హాస్టల్ (పురుష)	జీ+12
నర్సింగ్ హాస్టల్ (మహిళ)	జీ+12
ఎమినిటీస్ బ్లాక్-1	జీ
ఎమినిటీస్ బ్లాక్-2	జీ
ఎమినిటీస్ బ్లాక్-3	జీ
స్టాఫ్ హౌసింగ్ టైప్-2	జీ+8
స్టాఫ్ హౌసింగ్ టైప్-3	జీ+2
స్టాఫ్ హౌసింగ్ టైప్-4	జీ+5
స్టాఫ్ హౌసింగ్ టైప్-5	జీ+6
డైరెక్టర్స్ బంగ్లా	జీ+1
అతిథి గృహం	జీ+1
ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా- 1	
ఓపీడీ బ్లాక్	జీ+5

ను నిర్మిస్తున్నారు. రూ.559 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండోదశ పనులకు సంబంధించి టెండరు ప్రక్రియ ముగింపుదశలో వుంది. మరికొద్ది రోజుల్లోనే ఈ రెండోదశ పనులు కూడ ప్రారంభం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం పీఎంఎస్ఎస్‌వై నాల్గవ దశకింద దేశంలో మంగళగిరితో పాటు నాగపూర్ (మహారాష్ట్ర), కల్యాణి (పశ్చిమ బెంగాల్) పట్టణాలకు ఎయిమ్స్ అసువ్రులను మంజూరుచేసింది. యాద చ్ఛికంగా ఈ మూడు ఎయిమ్స్ ఆసువ్రుల తాలూకు తొలిదశ పనులను కేఎంవీ సంస్థే దక్కించుకోవడం విశేషం.

తూర్పువైవు హాస్పిటాలిటీ : మంగళగిరి ఎయిమ్స్‌కు కేటాయించిన 193 ఎకరాల చుట్టూ రూ.8.85 కోట్లతో 4,560 మీటర్ల పొడవునా ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ కాంట్రాక్టును కూడ ఎయిమ్స్ నిర్మాణ కాంట్రాక్టు సంస్థ కేఎంవీ ప్రాజెక్టు లిమిటెడ్గ ముందుగానే దక్కించుకుంది. ఈ పనులు దాదావుగా పూర్తికావొచ్చాయి. మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఎయిమ్స్‌కు సంబంధించి హాస్పిటాలిటీకి చెందిన భవనాలన్నింటిని తూర్పు దిక్కుగాను, ఇతరత్రా హాస్టల్స్, సిబ్బంది క్వార్టర్స్, అతిథి గ హ భవన సముదాయాలన్నింటిని పశ్చిమ ప్రాంగణంలోనూ నిర్మించనున్నారు.

నిధుల వ్యయమిలా : ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని రెండు దశలుగా చేపట్టనున్నారు. దీని నిర్మాణం కోసం కేటాయించిన రూ.1,618 కోట్లలో సుమారు రూ.వెయ్యి కోట్లను భవన నిర్మాణాలు, ఇతరత్రా మౌలిక సదుపాయాల కోసం వెచ్చిస్తారు. మిగతా రూ.600 కోట్లను వైద్య పరికరాలు, ఫర్నిచర్ కోసం వినియోగించన్నుట్టు సమాచారం. తొలిదశ భవన నిర్మాణాల కింద ప్రధానమైన అవుట్ పేషెంట్ డిపార్టుమెంట్ బ్లాకుతో పాటు నివాసిత భవనాల రూపంలో మరో 16 భవనాలను నిర్మించనున్నారు. మరో ఎనిమిది సర్వీసు భవనాలుగా వున్నాయి.

రెండో దశ : ఓ పక్క వీటి నిర్మాణాలు జరుగుతుండగనే...రెండోదశ నిర్మాణ పనులను కూడ త్వరలోనే ప్రారంభిస్తారు. ఈ రెండో దశలో ఆసుపత్రికి సంబంధించిన నిర్మాణాలే ఎక్కువగా వున్నాయి.

మౌలిక వసతుల కల్పన : ఇంకోవైపు ఎయిమ్స్ అవసరాలకు అనుగుణంగా కల్పించాల్సిన మౌలికసదుపాయలపై రాష్ట్ర ప్రభుత్వం ద ష్టిపెట్టింది. సుమారు రూ.15 కోట్ల వ్యయంతో క ష్ణా జలాలను ఎయిమ్స్ ప్రాంగణంలోకి తీసుకు వచ్చేవిధంగా పథకాన్ని చేపడుతోంది. మరో రూ 16కోట్ల వ్యయంతో 33/11కెవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. తూర్పువైవు 16వ నెంబరు జాతీయరహదారి నుంచి నేరుగా ఎయిమ్స్‌లోనికి చేరుకునేలా రూ పదికోట్ల వ్యయంతో 1.6 కిలోమీటర్ల పొడవునా నాలుగు లేన్ల రహదారిని కొత్తగా నిర్మిస్తుంది.

ఎయిమ్స్‌కు అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతగా రమారమి రూ యాభై కోట్ల పైబడి ఖర్చు చేస్తుంది. ఇవిగాక, సర్వీస్ ఏరియా పేరుతో ఎస్‌టీపీ- 1, జీటీపి- 1 భవనం, అంతర్గత ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ల నిమిత్తం మరో ఆరు భవనాలను వేర్వేరుచోట్ల నిర్మించనున్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

మొదట్లో గుర్తిస్తే మరణాలు తగ్గుతాయి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంచు కోవాలని మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్. విద్యాసాగర రావు అన్నారు. ఈ వ్యాధిని మొదట్లోనే గుర్తిస్తే మరణాలు తగ్గుతా యని చెప్పారు. దీనిపై అవగాహన లోపించే దేశంలో లక్షల మంది ఈ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మహిళలు అధికంగా క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని, దీంతో ప్రతి 8 నిమిషాలకు ఓ మహిళ చనిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సంవత్సరంలో పది లక్షల మంది కొత్తగా క్యాన్సర్ బాధితులుగా మారుతున్నారని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని గుర్తించి నివారించే క్రమంలో వైద్యులు పరిశోధకులు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరంగల్ అర్బన్ జిల్లా ఆరేపల్లి కూడలి వద్ద పది ఎకరాల విస్తీర్ణంలో 150 కోట్ల వ్యయంతో 200 పడకలు గల అధునాతన వైద్య సౌకర్యాలతో నిర్మించనున్న ప్రతిమా క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి గవర్నర్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి మధుసూదనాచారి, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు ఈటెల రాజేందర్, చందూలాల్, ఎంపీలు వినోద్ కుమార్, సీతారామ్ నాయక్, పసునూరి దయాకర్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. క్యాన్సర్ వ్యాధి వస్తే ఆ కుటుంబం అంతా నరకయాతన పడుతుందని స్పీకర్ మధుసూధనాచారి అన్నారు. వరంగల్‌లో ఈ ఆసుపత్రి రావడం తనకు కలగా ఉందన్నారు. వరంగల్ అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఈ నగరాన్ని ప్రాంతీయ వైద్య కేంద్రంగా మార్చాలన్నదే సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల, సాధారణ ఆసుపత్రి నిర్మాణాలు చేసి రోగులకు సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలకు ఈ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సదుపాయాలందించాలని మంత్రులు ఈటెల రాజేందర్, చందూలాల్ ఆకాంక్షించారు.

రాష్ట్రంలో నాలుగు కొత్త పారిశ్రామికపార్కులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మరో నాలుగు కొత్త ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ పారిశ్రామిక పార్కులను ప్రభు త్వం ప్రకటించింది. ఇప్పటికే ఐటీ సెజ్‌లోని నానక్ రాంగూడ, గచ్చిబౌలి ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లుగా ప్రభుత్వం గుర్తించింది. కొత్తగా మాదాపూర్, ఇబ్రహీం పట్నం, కుత్బు ల్లాపూర్, వరంగల్‌లో నాలుగు ప్రాంతాలను ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ పారిశ్రామిక పార్కులుగా గుర్తిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. మాదాపూర్ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ పారిశ్రామిక పార్కు పరిధిలోకి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ రాయదుర్గం, మియాపూర్, కుత్బుల్లాపూర్ పరిధిలోకి గాజులరామారం ఇండస్ట్రియల్ పార్కు, ఇబ్రహీం పట్నం పరిధిలోకి కొంగరకలాన్, వరంగల్ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ పారిశ్రామిక పార్కు పరిధిలోకి ఐటీ పార్కు, టెక్స్‌టైల్ పార్కు మణికొండ, కాకతీయ టెక్స్‌టైల్ పార్కులను తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, ఐటీఈఎస్, సెజ్‌ల అభివృ ద్ధికి టీఎస్ఐఐసీ సహకరిస్తున్నదని ఆయన తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియా లోక్ అథారిటీ పారిశ్రామిక పార్కులలోని రహదారులు, సరస్సులు, నీటిపారు దలతోపాటు పార్కుల పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, జీహెచ్ఎంసీ వంటి స్థానికసంస్థల పరిధిలో సేవలు అందించేలా పారిశ్రామికపార్కులు, టౌన్‌షిప్‌లు పనిచేయాలని టీఎస్ఐఐసీ వైస్‌చైర్మన్, ఎండీ కోరారు. వీటిద్వారా ఆయా సంస్థలకు 35 శాతం ఆదాయం సమకూరే అవకాశాలున్నాయని అరవింద్‌కుమార్ స్పష్టంచేశారు. నిష్పత్తి ప్రకారం స్థానికసంస్థలకు ఆదాయ వనరులు సమకూరాలని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు ప్రత్యేక హోదాకై దీక్ష చేయాలి



(విశాఖపట్నం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ప్రత్యేక హోదా కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరవధిక నిరాహార దీక్షకు కూర్చొని రాష్ట్రానికి, రాజకీయ పార్టీల కు నాయకత్వం వహించాలని కాంగ్రెస్ నాయకుడు సి.రామచంద్రయ్య సూచించారు. ఇతర పార్టీలను నిందించే బదులు, ప్రత్యేక హోదా ఉద్యమాన్ని ఆయనే ముందుండి నడిపించాలని విశాఖలో కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో ప్రత్యామ్నాయం (ఫ్రంట్) అంటూ ప్రకటనలు చేస్తుంటే, చంద్రబాబు దాని వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. చంద్రబాబు ఓటుకు నోటు కేసు, కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరుక్కో బట్టే ఈ రకమైన వైఖరిని ఇద్దరు చంద్రులు తీసుకున్నారని రామచంద్రయ్య వ్యాఖ్యానించారు. రాష్ట్రం లక్షన్నర కోట్ల అవ్పుల్లో ఉంటే చంద్రబాబు విలాసాలకు ప్రజాధనం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా ఆస్తుల నిర్మాణం జరగడం లేదు కానీ చంద్రబాబు సొంత ఇంటిని మాత్రం నిర్మించుకున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తన రాజకీయ జీవితం నాలుగు పదులు నిండిన సందర్భంగా అనేక విషయాలు చెప్పారని, చీకటి కోణాలను మాత్రం విస్మరించారని అన్నారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను కోల్పోవడానికి చంద్రబాబే కారణమని రామచంద్రయ్య ఆరోపించారు

బిజెపి ఎదుగుదలను ఓర్వలేకే విమర్శలు

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు రమేష్ నాయుడు




(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : దక్షిణ భారతంలో భాజపా ఎదుగుదలను ఓర్వలేని కొన్ని పార్టీలు ఆంధ్రప్రదేశ్‌కు ఆ పార్టీ ఏమీ చేయలేదంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నాయని బిజెపి యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు విజయవాడలో అన్నారు. మిత్రపక్షమైన బిజెపిపై టీడీపీ నేతలు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పవన్ జేఎఫ్‌సీ నివేదిక చిన్నపిల్లలను ఆట పట్టించే విధంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. భాజపాపై నిందలు మోపేలా జేఎఫ్‌సీ నివేదికలో చూపిద్దామనుకొని పవన్ ఫెయిల్ అయ్యారన్నారు. ఏపీకి ఏం కావాలో పవన్ ఢిల్లీ వెళ్ళి ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. అనంతవురం జిల్లాలో పరిశ్రమలు వస్తాయని పలువురు టీడీపీ నేతలు రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కొన్న మాట వాస్తవం కాదా? అని రమేష్ నాయుడు ప్రశ్నించారు. పెనుగొండ మండలంలో కియో మోటార్స్ ప్రాంతంలో 275 ఎకరాలను పల్లె, పయ్యావుల రైతుల నుంచి బెదిరించి భూములను తీసుకున్నారని.. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న భూములపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్గ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ త తీయ ఫ్రంట్‌కు నాయకత్వం వహిస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రత్యేక హోదా ఏపీకి ఇస్తే మా రాష్ట్రానికీ కావాలని కెసీఆర్ అడగరా? అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల్లో భాఆజపా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఇకనైనా మాయమాటలు మానండి : సీపీఐ రామకృష్ణ

విజయవాడ, సూర్య బ్యూరో : విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక లోటును భర్తీ చేసే క్రమంలో 45 నెలలుగా కేంద్రం మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గురు మాజీ ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (జేఎఫ్‌సీ) కేవలం 14 రోజుల్లో లెక్కలు తేలిస్తే, కేంద్రం మూడున్న రేళ్ళుగా లెక్కలు తేలడంలేదని చెప్పడం ఏపీ ప్రజలను మోసగించడమే అవుతోంద న్నారు. ఇకనైనా మభ్యపెట్టే మాటలను కట్టిపెట్టి రాష్ట్రానికి ప్రత్యేక తరగతి దా సహా విభజన చట్టంలోని అన్ని హామీలను నెరవేర్చేం దుకు ముందుకు రావాలని ఆయన డిమాండు చేశారు. ఆదివారం జరిగిన విలేకరుల సమాశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య, వుట్టా హరినాథరెడ్డితో కలసి మాట్లాడారు. విశేష అనుభవం కలిగిన మాజీ ఐఏఎస్ అధికారులు పద్మనాభయ్య, చంద్రశేఖర్, ఐవైఆర్ కృష్ణారావుతో కూడిన జేఎఫ్‌సీ జరిపిన పరిశీలనలో రాష్ట్రానికి రూ.74,542 కోట్లు రావలసి ఉందని గుర్తించారన్నారు. నిష్ణాతులైన నిపుణులతో కూడిన ఎంతో పెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కేంద్ర, రాష్ట్ర ఆర్థికశాఖలు 45 నెలలు గడచినా లెక్కలు తేలలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనిని బట్టి రాష్ట్రానికి సాయం చేయడం మోడీ ప్రభుత్వానికి ఇష్టంలేదని స్పష్టంగా తేలిపోయిందన్నారు.ఏపీకి ప్రత్యేక దా ఇవ్వకూదదని 14వ ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదని జేఎఫ్‌సీ స్పష్టం చేసిందన్నారు. ఏపీకి అది చేసాం.. ఇది చేస్తాం.. అంటూ మూడున్నరేళ్లుగా కాలక్షేపం చేసిన ఏపీ బీజేపీ నేతల ప్రస్తుత వ్యవహారశైలిని చూస్తుంటే నవ్వాలో, ఏడ్వాలో తెలియకుండా ఉంద`ని రామకృష్ణ ఎద్దేవా చేశారు. ఎంపీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు విభజన హామీలు సహా విశాఖ రైల్వే జోన్ గురించి ఎక్కడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. దా విషయమై రాష్ట్రంలో పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతుంటే రాయలసీమలో సమావేశంపెట్టి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే పనికి బీజేపీ పూనుకొనడం ఆపార్టీ దిగజారుడుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని రామకృష్ణ విమర్శించారు.



బడ్జెట్ సమావేశాలకు భారీ బందోబస్తు







వెలగపూడి, సూర్య బ్యూరో : రాజధాని అమరావతిలో సోమవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాలకు వచ్చే వారికి భద్రతపరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. రహదారులపై ట్రాఫిక్ ఐరన్ బారికేడ్లు, ఇనుప కంచెను తీసుకొచ్చి రహదారులపై అందుబాటులో ఉంచారు. బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆందోళనకారులు ఏమైనా అసెంబ్లీ ప్రాంగణానికి వచ్చినా వారిని నిలువరించటానికి అవసరమైన సామగ్రితో బందోబస్తుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. సచివాలయానికి అందరూ ఒకే మార్గంలో కాకుండా వేరువేరుగా చేరుకునేలా పలు మార్గాలను ఎంపిక చేశారు. ఆయా మార్గాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు మొత్తం రెండు షిఫ్టుల్లో బందోబస్తు విధుల్లో ఉండేలా పోలీసులను పలు ప్రాంతాల నుంచి రప్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు రక్షణ దళం(ఏపీఎస్‌పీ) నుంచి నాలుగు ప్లాటూన్లు రాబోతున్నాయి. వీరంతా ఆదివారం సాయంత్రానికి వెలగపూడలోని సచివాలయం వద్దకు చేరుకుంటారు. ఆదివారం అర్ధ రాత్రి నుంచే సచివాలయ పరిసరాల్లో బందోబస్తు ఆంక్షలు ప్రారంభమవుతాయి. మొత్తం 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక రూపొందింది.

మావోల సంచారంతో :నల్లమడ అడవుల్లో మావోల తాకిడి ఉందని గతంలో కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలకు మంత్రులు అంతా హాజరవుతారు. దీన్ని ద ష్టిలో పెట్టుకుని మావోల వ్యాపకాలపై ఆరా తీయటానికి కొందరు ప్రత్యేక పోలీసులను పిలిపించనున్నారు. ఇంతకు ముందు మహిళా మావోయిస్టు ఒకరు రాజధాని ప్రాంతంలోని తమ బంధువుల ఇంటికి వచ్చి తలదాచుకోగా ఆమెను పోలీసులు అదువులోకి తీసుకున్నారు. అన్ని కోణాల్లో బందోబస్తు విధులు నిర్వహించటానికి పోలీసు యంత్రాంగాన్ని సమయాత్తం చేశామని రూరల్ జిల్లా ఎస్పీ వెంకటఅప్పలనాయుడు వివరించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను అదువులోకి తీసుకోవటానికి ఫిన్స్ వంటి పరికరాలను కూడా వినియోగించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సమకూర్చుకున్న 30 స్కానర్లతో పాటు మరికొన్ని స్కానర్లను తీసుకొచ్చి బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులకు ఇవ్వాలని నిర్ణయించారు. తెనాలిలో ఇప్పటికే అమలు చేస్తున్న 'భద్ర బ్లూ కోట్స్ ' వాహనాలను బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రాజధానిలోనే అందుబాటులో ఉంచనున్నారు. ఏ ప్రాంతంలో అయినా ఏదైనా అలజడి జరిగిందని సమాచారం రాగానే వీరు వెంటనే అక్కడకు వెళ్లేలా వీరికి విధి నిర్వహణ అప్పగించనున్నారు.

అర్బన్ జిల్లాలో : అర్బన్ జిల్లా పరిధిలో కూడా బడ్జెట్ సమావేశాలను ద ష్టిలో పెట్టుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు వెల్లడించారు. ఈమేరకు ఆయన ఉండవల్లిలోని సీఎం నివాసం నుంచి వెలగపూడికి వెళ్లే మార్గంలో అర్బన్ ప్రాంతం అంతటా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 400 మంది పోలీసులతో సమావేశాలు ముగిసే వరకు భద్రత కొనసాగేలా ఏర్పాట్లు చేశారు.

మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాల్లో సెక్షన్ 30 అమల్లోకి తీసుకొచ్చారు. దీనివల్ల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు చేయకూడదు. చలో అసెంబ్లీల పేరుతో ఆకస్మిక ముట్టడికి పిలుపిస్తే వాటిని అడ్డుకోవడానికి పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. బడ్జెట్ సమావేశాలు జరిగే సమయంలోనూ ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఇసుక, గ్రావెల్ తరలించే లారీలు రాకుండా చర్యలు చేపట్టారు. శాసనసభ నుంచి 5 కి.మీ పరిధిలో శనివారం నుంచి 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మొత్తం 3 అంచెల భద్రత చర్యలు చేపడుతున్నారు. శాసనసభ సమావేశాలు జరిగే సమయంలో అన్ని రహదారుల్లో ప్రత్యేక బలగాలతో పహారా కాయనున్నాయి.

సచివాలయ సమావేశాల సందర్భంగా : విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బస ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ స్థాయి అధికారులకు అతిథిగ హం, ఇతర సిబ్బందికి వసతిగ హాల్లో బస ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను నార్త్ సబ్ డివిజన్ పోలీసు అధికారి గోగినేని రామాంజనేయులు పర్యవేక్షించారు. ఏఎన్‌యూ ఎదురుగా ఉన్న ఖాళీ మైదానంలో శాసనసభ విధులకు వచ్చిన పోలీసులతో సమావేశమయ్యారు.

అమరావతి కరకట్టపై గవర్నర్ వాహనశ్రేణి ట్రయిల్‌రన్...
గవర్నర్ వాహనశ్రేణి ఎలా వెళ్లేది అధికారులు ట్రయిల్‌రన్ నిర్వహించారు. విజయవాడ నుంచి అమరావతి కరకట్ట మీదుగా శాసనసభ వరకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిపివేసి ట్రయిల్‌రన్ పూర్తిచేశారు. 5న బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ వస్తున్నందున ముందస్తుగా ఇది నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణాల్లో దేశానికే ఆదర్శం మంత్రి నారాయణ



విజయవాడ, సూర్య బ్యూరో : విశాఖ జిల్లాలో పురపాలక మంత్రి నారాయణ పర్యటించారు. అనకాపల్లి వద్ద నిర్మిస్తున్న పేదల గ హాలను మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ విశాఖ నగరంలో పేదల కోసం మొత్తం 77,549 ఇళ్ళు మంజూరు చేశామన్నారు. అనకాపల్లిలో సత్య నారాయణ పురం వద్ద 2520 ఇళ్ళు నిర్మిస్తు న్నామన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదనే ముఖ్యమంత్రి గారి లక్ష్యాన్ని నెరవేరుస్తామన్నారు. భారతదేశంలోనే ప్రప్రథమంగా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నా మన్నారు. 15 నెలల్లో ఇళ్ళను లబ్ధిదారులకు అందించబోతున్నాం, ఇది భారత దేశంలో ఇది ఒక రికార్డు అన్నారు. ధనవం తుల ఇళ్ళలో ఉండే అత్యున్నత ప్రమాణాలు, అన్ని సౌకర్యాలతో పేదల ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు. భూకంపా లను కూడా తట్టుకునే సామర్ధ్యంతో ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు. పాఠశాల, హాస్పిటల్ వంటి సామాజిక సౌకర్యాలు కల్పిస్తు న్నాం, ఇది దేశంలోనే ప్రత్యేకమ న్నారు. గత పదేళ్ళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ళ పేరుతో 4500 కోట్లు దుర్విని యోగం చేసిందన్నారు. ఈ ప్రభుత్వం చంద్రబాబు సారధ్యంలో ఇళ్ళ నిర్మాణా ల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంద`న్నారు.

మంత్రి సోమిరెడ్డిని కలిసిన నన్నపనేని రాజకుమారి



అమరావతి, సూర్య బ్యూరో : నెల్లూరు పర్యటనకు వచ్చి స్థానిక రోడ్లు భవనాలు అతిథిగహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూ ర్వకంగా రాష్ట మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి కలిశారు.

మంత్రి పదవి ఉన్నప్పుడు ఒకలా.. లేనప్పుడు మరోలా!

పార్టీ మారే ఉద్దేశంతోనేనని జిల్లా నేతల రుసరుసలు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : పార్టీ జెండా ఒక్కరోజు కూడా మోయలేదు. కనీసం సభ్యత్వం కూడా లేదు. తటస్థుల కోటాలో టికెట్ చేజిక్కించుకుని ఎమ్మెల్యే పదవే కాకుండా సీఎం చంద్రబాబు దయతో ఏకంగా మంత్రి పదవినే చేజిక్కించుకున్న మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ఇటీవల వ్యవహరిస్తున్న తీరుపై పార్టీలో అంతర్గతంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆయన వ్యవహారంపై తాడోపేడో తేల్చుకునేందుకు జిల్లాకు చెందిన పార్టీ సీనియర్లు ముఖ్యమంత్రి వద్ద త్వరలో పంచాయతీ పెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. స్వయంక త అపరాధంతో మంత్రి పదవిని పోగొట్టుకున్న నాటి నుంచి కూడా రావెల వ్యవహరిస్తున్న తీరు పార్టీ వర్గాలకు ఏ మాత్రం రుచించడం లేదు. ప్రస్తుతం ఆయనకు ఎమ్మెల్యే టిక్కెట్ తిరిగి దక్కుతుందా లేదా అనే అభద్రతాభావం కూడా ఎక్కువైందని ఆ పార్టీ వర్గాలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నాయి. అందువల్లే ఆయన మరో పార్టీ వైపు పక్క చూపులు కూడా చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం రాయబారాలు కూడా నడువుతున్నట్లు జిల్లా రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఆ పార్టీ నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ లభించలేదని కూడా చెబుతున్నారు.

మైనింగ్ అక్రమాలపై రగడ : రెండు రోజుల క్రితం రావెల తన నియోజకవర్గ పరిధిలో మైనింగ్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ, ఇప్పుడే ఆయన ద ష్టికి వచ్చినట్లు పెద్ద రగడ స ష్టించారు. జిల్లాలో ఎంతోకాలంగా మైనింగ్ అక్రమ తవ్వకాల్లో కొందరు తెలుగుదేశం, వైసీపీ నేతల పా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందనేది బహిరంగ రహస్యమే. వారందరినీ వదిలివేసి కావాలనే కొందరి పేర్లను బహిర్గతం చేస్తూ రావెల విమర్శలు చేయడం విశేషం. మంత్రిగా ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో నీరు – చెట్టు పేరుతో జరిగిన చెరువుల తవ్వకాల్లో ఆయన కళ్ళెదుటే పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆ నియోజకవర్గంలోని పార్టీ వర్గాలే అప్పట్లో వాపోయాయి. ఆయన పీఏలుగా చెలామణి అయిన వారు ఒక్కో చెరువు నుంచి అప్పట్లో రూ.లక్ష చొప్పున వసూలు చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పనుల కేటాయింపుల్లో కూడా ఆయన అనుయాయులు గా చెలామణి అయిన వారు మంత్రి పేరు చెప్పి పర్సంటేజీలు వసూలు చేశారనే విమర్శలు వినిపించాయి.

నాటి కథనాలపై మౌనం: ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ఓబులునాయుడు పాలెంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ఆంధ్రజ్యోతిలో ఐదారునెలల క్రితమే వరుస కథనాలు వచ్చాయి. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న రావెల ఏనాడూ ఆ వార్తలపై స్పందించలేదు. కనీసం ఆ తవ్వకాలను ఆపేందుకు ప్రయత్నించలేదు. ఇప్పుడే అక్కడ అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తన ద ష్టికి వచ్చినట్లుగా రావెల హడావిడి చేయడం ఆశ్చర్యంగా ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అలాంటి పరిస్థితి ఉంటే పార్టీలో ఉండి పార్టీ నేతలపై బహిరంగంగా విమర్శలు చేయడం ఏమిటని, కూతవేటు దూరంలోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చుగా అని పార్టీ హితైషూలు వాపోతున్నారు.

కావాలనే ఇలా : రావెల కావాలనే గతంలోను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడనే విమర్శలూ ఉన్నాయి. అప్పట్లో మంద క ష్ణ మాదిగ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుండగా అదే సమయంలో మంత్రి పదవి పోగొట్టుకున్న రావెల ఆయనకు పరోక్షంగా మద్దతు పలికారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమానికి మద్దతుగా మంద క ష్ణ అప్పట్లో వేసిన ఫ్లెక్సీలపై రావెల ఫొటోలు ఉన్నప్పటికీ ఆయన ఏ మాత్రం ఖండించకపోవడం కూడా చర్చనీయాంశమైంది. అక్రమ మైనింగ్ వంకతో పార్టీ ప్రతిష్ఠను బజారుకెక్కించే ప్రయత్నం చేసిన రావెల కిషోర్‌బాబు విషయంలో తాడోపేడో తేల్చుకునేందుకు పార్టీలో సీనియర్ నాయకులు సన్నద్ధమవుతున్నారు.


దమ్మున్న నాయకుడు కె.సి.ఆర్.

తమిళనాడు తెలుగు యువశక్తి



విజయవాడ, సూర్య బ్యూరో : దమ్మున్న నాయకుడు కె.సి.ఆర్ అని తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు దక్షిణాదికి నాయకత్వం వహించాలి. తెలుగు వాడి సత్తా ఏమిటో దేశానికి చూపించుతాను అన్న కె.సి.ఆర్. మాటలు తరతరాలుగా విభజించు పాలించు అనే సూత్రంతో దక్షిణాదిని వివక్షకు గురిచేస్తున్న ఉత్తరాది నాయకత్వం నాకు ఒక చేంప పెట్టని, వారి నాయకత్వంలో దక్షిణాది నాయకులందరూ నడిచి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దక్షిణాది వాడి సత్తా ఉత్తరాది వారికి చూపించి దేశాన్ని ఒక గుణాత్మకమైన మార్పుతో ఒక నూతన బాట దిశగా ముందుకు నడిపించుటకు నాయకులందరూ పార్టీలకు అతీతంగా, మేమంతా ఒకటే అనే సంకేతంను తెలిపి, కేంద్ర నాయకత్వం బుద్ధి చెప్పటానికి ప్రజలందరూ కదలి రావాలని, పార్టీలన్నీ కలసిరావాలని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త రాజకీయ సమీకరణాలు గుణాత్మకమైన మార్పు కొరకు అవసరం ఉందని తెలియచేసిన కేసీఆర్ నాయకత్వంలో దక్షిణాది నాయకులందరూ నడిచి ఉత్తరాది వారికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పి దేశాన్ని ముందుకు తీసుకొనిపోవుటకు కషి చేయాలని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పిలుపునిచ్చారు

భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : గుంటూరు జిల్లా ఉండవల్లిలోని గ్రీవెన్స్‌సెల్ హాలులో రాష్ట్ర, జిల్లా, గ్రామీణస్థాయి ఆరోగ్య బులిటెన్, చిన్నారుల ఆరోగ్యం కోసం పలకరింపు కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, వైద్యశాఖ ముఖ్యకార్య దర్శి పూనం మాలకొండయ్యతోపాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆశా, అంగన్‌వాడీ, మెప్మా కార్యకర్తలు పాల్గొన్నారు. మార్చి ఐదు నుంచి నెలాఖరు వరకు 21 రోజులపాటు పలకరింపు కార్యక్రమం జిల్లా, గ్రామాల్లో కొనసాగుతుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల 86 వేల ఇళ్లను సందర్శించి– 50 లక్షల మంది చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోడానికి ప్రతినెల నాలుగో తేదీన రాష్ట్రంలో పలకరింపు కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. అదే రోజు నెలవారీ ఆరోగ్య బులిటెన్‌ను విడుదల చేస్తామన్నారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు అందించడం, పోషక లోపాలున్న పిల్లలను గుర్తించి తగిన జాగ్రత్తలు, సూచనలు అందిస్తూ పౌష్టికాహారం పొందేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.

తాను వైద్యుడిని కాకపోయినా ప్రజల సాదకబాధకాలు– అనారోగ్య సమస్యలపై తనకు ఉన్న అవగాహనతో ఈ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్య సిబ్బంది ఆరోగ్యానికి ప్రతిరూపంగా నిలబడాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకప్పుడు జనాభా నియంత్రణను తాను ప్రోత్సహించానని కానీ ఇప్పుడు జనాభా తగ్గుదల ఓ ప్రమాదకరమైన అంశంగా మారినట్లు అధ్యయనంలో తేలిందని అన్నారు. భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా మారిన పరిస్థితుల నుంచి ఇప్పుడు చదువుకున్న పిల్లలు సైతం సంపద వారి చేతిల్లోకి వచ్చే సరికే పిల్లలు వద్దనే భావనతో ఉండడం ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రన్న పాలనలో దళితుల జీవితాల్లో వెలుగులు



- దళితుల అభ్యున్నతి సంక్షేమ పథకాలు అమలు
- ఆర్థికోన్నతికి బ్యాంకు రుణ సదుపాయాలు
- చర్మకారులు, డప్పు కళాకారులకు రూ 1500 పెన్షన్ సదుపాయం
- పార్టీలకు అతీతంగా దర్శి నియోజకవర్గం అభివృద్ధి
- మోటుపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభం
- 'దళిత తేజం-తెలుగు దేశం'లో 30 వైకాపా కుటుంబాలు టిడిపి తీర్థం
- రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు సమక్షంలో పార్టీలోకి చేరిక

దర్శి, మేజర్‌న్యూస్ : దళితుల అభ్యున్నతికే తెలుగు దేశం ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పోతవరం పంచాయితీలోని మోటుపల్లి కాలనీలో 'దళిత తేజం – తెలుగు దేశం' కార్యక్రమంలో మంత్రి శిద్ధా రాఘవరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా మోటుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో రూ 3.50 లక్షల నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, రూ 7లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్, సైడ్ కాల్వల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 20 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేశారు. 56 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ రూ 27, 82, 844 నగదు చెక్కులను పంపిణీ చేశారు. జరిగిన సభలో మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. దళితుల సంక్షేమానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దళితుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించాలన్న ఉద్దేశ్యంతో చర్మకారులకు, డప్పుల కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ 1500 పెన్షన్ సదుపాయం ప్రకటించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో దర్శి నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధిక నిధులు హెచ్చించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సుమారు రూ 1850 కోట్లపై నిధులు ఖర్చు చేసి దర్శి నియోజవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పక్కా ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి గృహ నిర్మాణం చేపట్టి ఇస్తామన్నారు. మోటుపల్లి గ్రామంలో 96 మందికి భూమి పట్టాలు మంత్రి పంపిణీ చేశారు. 30 వైకాపా కుటుంబాలు తేదేపా తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి వ్యవసా య మార్కెట్ అధ్యక్షులు సూరే చిన్న సుబ్బారావు, దర్శి ఎంపీపీ పూసల సంజీవ య్య, ముండ్లమూరు ఎంపీపీ ఏం వెంకట్రావు, ఐస్ ఎంపిపి మారేం శ్రీనివాస్ రెడ్డి, కనీస వేతనాల అమలు బోర్డ్ డైరెక్టర్ శోభారాణి, దర్శి మండల పార్టీ అధ్యక్షులు నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, దర్శి ప్రత్యేక అధికారి బి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎంఆర్‌పీఎస్ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపిఎం ఆర్‌పీ ఎస్ నూతన రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఆదివారం ఎపి ఎంఆర్ పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.రాజు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో ఎపిఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కమిటీ, ఎపిఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘా లకు నూతన కమిటీల నియా మకాలు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఎపిఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుతు జన్ని రమణయ్య మాదిగ మాట్లాడు తూ ఎపిఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలను ఏర్పాటుచేసుకుని మూడేళ్ళు కావస్తున్న సందర్భంగా కమిటీలలో చేర్పులు, మార్పులను చేపట్టి నూతన కమిటీలను నియమించటం జరిగిందన్నారు. అధ్యక్షత వహించిన ఎపిఎంఆర్ పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.రాజు మాదిగ నూతన కమిటీలను ప్రకటించి వారికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఎపిఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంగ్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ, తెలు గు రాష్ట్రాల సలహాదారుల ఛైర్మన్ కలివెల ఏలిషాకుమార్, తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ, తెలుగు రాష్ట్రాల ఉపాధ్య క్షులు జి.వరదరాజులు, ఎపిఎంఆర్‌పీఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ పమిడి పాటి కోటయ్య, మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు మాది గ, మాదిగ మహిళా సమైఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీరామ్ దేవమణి మాదిగ, మాదిగ విద్యార్థి సమైఖ్య రాష్ట్ర కన్వీనర్ పేటేటి రాజా మాదిగ, అను బంధ సం ఘాలు రాష్ట్ర కమిటీ, ఎపిఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధులు, రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు తదితరులు ఎన్నిక జరిగింది.

ఏపీకి ప్రత్యేక హెూదా కోరుతూ చెన్నైలో నిరసన

(చెన్నై సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను డిమాండ్గ చేస్తూ చెన్నై తెలుగు దేశం ఫోరం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చెన్నైలోని చెపాక్‌లోని స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి చెన్నైలో వివిధ ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగావకాశాలు పెరగాలంటే ప్రత్యేక హోదా కావాల్సిందేనని డిమాండ్గ చేశారు. అప్పడే వివిధ రాష్ట్రాలలో ఉద్యోగాలు చేస్తున్న ఆంధ్రులు తిరిగి సొంత రాష్ట్రానికి వచ్చేందుకు వీలవుతుందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను కేంద్రం నెరవేర్చాలని నినదించారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా రాకపోతే తమ ఆందోళనను మరింత ఉధ తం చేస్తామని హెచ్చరించారు.

టిడిపి ప్రభుత్వంతోనే మహిళలకు ఆర్థిక ఆలంబన

మేయరు అబ్దుల్ అజీజ్



అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ఆర్థిక భరోసా కల్పించేలా బహత్తర ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని నగర మేయరు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. స్థానిక 42వ డివిజను విరాట్ నగర్ లోని ప్రతిపాదిత వత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం నిర్మాణ ప్రదేశాన్ని మేయరు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివాసం ఉండే ఈ ప్రాంతంలో బీడీ, చుట్ట తయారీ రంగం కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో మహిళలు ఆర్థిక లబ్ది పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యాన్ని నాశనం చేసే ఆయా రంగాల నుంచి విముక్తిని కల్పించి స్త్రీలకు ఆర్థిక స్వతంత్రం చేకూరేలా వ త్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను నగరంలోని ప్రతీ డివిజనులో ఏర్పాటు చేసేందుకు సంకల్పించామని మేయరు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆహార ఉత్పత్తుల తయారీ, ఫ్యాషన్ డిజైనింగ్, ఉద్యోగ ఆధారిత నైపుణ్యాల శిక్షణ వంటి రంగాల్లో నిపుణుల చేత శిక్షణ ఇప్పిస్తామని మేయరు వివరించారు. తయారీ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయించే అవకాశాలను ప్రభుత్వం ద్వారా కల్పిస్తూ, మహిళలకు ఇంగ్లీష్ బాషా శిక్షణ, కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో ప్రావీణ్యం పెంచి ప్రోత్సాహం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని మేయరు వివరించారు. స్థానిక డివిజనులో రూ.2 కోట్లతో 85 అంకణముల స్థలంలో నిర్మిస్తున్న భవన సముదాయంలో బ్రెడ్డ, ఊరగాయలు, ఐస్ క్రీమ్, అప్పడాల తయారీలను మహిళల ద్వారా నిర్వహించి మార్కెటింగ్ చేయడానికి, లేదా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ సంక్షేమ రుణాలను మంజూరు చేస్తామని మేయరు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, జిలా మన్త్రులు నారాయణ, చంద్ర మోహన్ రెడ్డి, ఇంచార్జి మంత్రి అమరనాథ్ రెడ్డిల సహకారంతో నగరంలోని ప్రతీ మహిళా స్వయం శక్తిగా ఎదిగేందుకు అవసరమైన ఉత్తమ సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని మేయరు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజావలి, జరీనా సుల్తానా, నన్నే సాహెబ్, రాజానాయుడు, జకీర్, జాఫర్, చెంగయ్యాచారి, మాధవయ్య, సాబీర్ ఖాన్, ఇక్బాల్, కార్పొరేషన్ అధికారులూ పాల్గొన్నారు.

శుభకార్యాలకు మొక్కలను పంపిణీ చేయాలి: స్పీకర్ కోడెల



విజయవాడ, సూర్య బ్యూరో : పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంలో భాగంగా ప్రతి ఇంట్లో శుభకార్యాలకు మొక్కలను పంపి ణీ చేయాలని పిలుపుని చ్చిన ఏపీ స్పీకర్ డాక్ట ర్ కోడెల శివప్రసాదరావు. స్పీకర్ కోడెల పిలువుమేరకు తన కుమార్తె వివాహం సంద ర్భం గా స్పీకర్ కోడెల శివప్రసాదరావు, టీడీపీ యు వనాయకులు డాక్టర్ కోడెల శివరామ్ చేతులమీదుగా సత్తెనపల్లి 21వ వార్డు కౌన్సిలర్ సావిత్రి మొక్కలు పంపిణీ చేశారు.

సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
features@suryaa.com
సూర్య
హైదరాబాద్
సోమవారం
5 మార్చి 2018



కమ్యూనిస్టు కోటలో కమల వికాశం చేసిన బాహుబలి



ముక్తభారత్ నినాదంతో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది లగాయతూ... వరుసగా దేశంలోని ఒక్కో రాష్ట్రాన్ని తన వశం చేసుకుంటు విజయదరహాసంతో ముందుకు సాగుతోంది. ఉత్తరాదిని పూర్తిగా ఆక్రమించిన కమలనాధులు ఈశాన్యరాష్ట్రాలవైపు దృష్టి సారించారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో కమలం సత్తాచాటింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ ప్రజలు బీజేపీకి స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టారు. త్రివురలో బీజేపీ హిస్టరీ క్రియేట్ చేసింది. నిజాయితీపరుడైన ముఖ్యమంత్రిగా మాణిక్ సర్కార్‌కు ఉన్న పేరు కూడా సీపీఎంను ఓటమి నుంచి కాపాడలేకపోయింది. పాతికేళ్ల కమ్యూనిస్టు కంచుకోటను బద్దలు కొట్టడం వెనుక బిజేపి వ్యూహాలకు పక్కాగా రూపకల్పన చేస్తూ అమలు చేసి, విజయయతీరాలకు నడిపించిన యోధుడు సునీల్ దియోదార్. ఎన్నికల హడావిడి లేక ముందే మూడేళ్లుగా త్రివురలోనే తిష్టవేసి కమ్యూనిస్టులపై పట్టుసాధించి, కమల వికాసం జరిగేలా చూసిన సునీల్ దియోదార్ గురించి... ప్రత్యేకంగా మీకోసం...









త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడంతో కమలం పార్టీ కార్యకర్తల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. 25 ఏళ్ల పాటు వామపక్షాలు అధికారంలో ఉన్న ఈశాన్య రాష్ట్రంలో... ఒక జాతీయ పార్టీ, అందులోనూ అసలు ప్రాతినిధ్యం లేని పార్టీ విజయం సాధించడం మామూలు విషయం కాదు. అయితే ఈ విజయం వెనుక ఓ పదేళ్ళుగా కృషి ఉందంటే నమ్ముతారా? అవును ఆయనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేత సునీల్ దియోదర్. ఆయన కృషి వల్లే ఇది సాధ్యమైందని తెరవెనుక భాజపా వ్యూహాలు రచించిన వారికి మాత్రమే తెలుసు. 2014లో త్రిపుర పార్టీ ఇంచార్జా బాధ్యతలు స్వీకరించి... అప్పటి నుంచి బీజేపీ గెలుపు కోసం చాలా కష్టపడ్డారు. భారతీయ జనతా పార్టీ ప్రారంభమైంది లగాయతూ రెండు స్థానాల నుంచి కేంద్రంలో అధికారం అందుకునే స్థాయికి ఎదిగింది. తొలినాళ్లలో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా [illegible] ఆ పార్టీకి కలిసి వచ్చింది. ఉత్తరాదిన ఎంతో ప్రభావం చూపగలిగే కమలం పార్టీకి దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటకలో అధికారం [illegible] వృథా అనిపించింది.

ఏపీలో భారీ పెట్టుబడులు

రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. [illegible] రంగంలో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఇటీవల అమరావతిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో అమలు చేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) సెంటర్‌ను అంబానీ సందర్శించారు. దీని పని తీరును చంద్రబాబు స్వయంగా ముఖేష్ అంబానీకి వివరించారు. రిలయన్స్ ప్రాథమికంగా అంగీకరించిన దాని ప్రకారం తిరుపతిలో 150ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ పార్కు ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందులో ఏటా కోటి జియో సెల్‌ఫోన్లు తయారు చేసారు. జియో ఫోన్లు, చిప్ డిజైన్, బ్యాటరీలు, సెట్‌టాప్ బాక్సుల వంటివన్నీ ఈ ఎలక్ట్రానిక్స్ పార్కులో తయారుచేసే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ [illegible] విద్యార్థులకు ఇందులోనే శిక్షణ కూడా ఇవ్వనున్నారు. దీంతోపాటు అమరావతిలో 50 ఎకరాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెలికాం, డేటా సెంటర్ [illegible] సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖేశ్ అంగీకరించారు. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో 1500మెగావాట్ల సోలార్ ప్లాంట్, డేటా సెంటర్ [illegible]

ఇదంతా నాలుగేళ్ల క్రితం మాట ఇప్పుడు దేశంలో సీన్ అంతా రివర్స్ అయింది. ఈశాన్యంలో ఉన్న ఏడు రాష్ట్రాలకు గానూ బీజేపీ ఇప్పటికే మూడు రాష్ట్రాలను కైవలం చేసుకుని అధికారంలో ఉంది. తాజాగా జరిగిన ఎన్నికలలోనూ త్రివుర, నాగాలాండ్‌లలోను విజయదుం దుభి మోగించింది. పాలనా పగ్గాలందుకోబోతోంది. అంటే నిన్నటి వరకు ఈశాన్యంలో కనుచూపు మేరలో కూడా కనిపించని కమలం పార్టీ, ఒక్కసారిగా ఐదు రాష్ట్రాలను పరిపాలిస్తోందిప్పుడు. ఇక. పశ్చిమ బెంగాల్ తర్వాత సీపీఎంకు త్రివురదే రికార్డ్. గత ఇరవై అయిదేళ్లుగా సీపీఎం అధికారంలో ఉండగా అనూహ్య వ్యూహాలతో ఆ రికార్డ్ బద్దలగొట్టి దేశం నివ్వెరపోయేలా చేసింది. గత ఎన్నికలలో కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా లేని చోట ఏకంగా అధికారమే కైవసం చేసుకునేటన్ని సీట్లు దక్కించుకుని అంతా అసాధ్యమనుకున్న దానిని కమలనాధులు సుసాధ్యం చేసి చూపించారు.

నిజానికి త్రివురలో. మాణిక్ సర్కార్ నేతృత్వంలో పాతికేళ్లుగా కమ్యూ నిస్టు పార్టీ తిరుగులేకుండా ఈ రాష్ట్రంలో పాతుకు పోయింది. కానీ తాజా ఎన్నికల్లో లెఫ్ట్ ప్రస్తానానికి బీజేపీ వేసిన బ్రేకులు వేసింది. 60 అసెంబ్లీ స్థానాలకుగాను 2013లో బీజేపీకి ఉన్న ప్రాతినిథ్యం సున్నా. అదే సీపీఎం 49 స్థానాల్లో గెలిస్తే.. తాజా ఎన్నికలలో సీపీఎం 18 స్థానాలకు పడిపోయింది. బీజేపీ ఏకంగా సున్నా నుంచి నలభై స్థానాలకు ఎగబాకింది. త్రివురలో బీజేపీ గెలువు వెనుక ధీటైన పాత్ర పోషించిన సునీల్ దియోదర్ పేరు మారుమ్రోగుతోంది ఇప్పుడు.

సునీల్ దియోదర్ గురించి

49 ఏళ్ల సునీల్ దియోదర్.. చిన్న వయసులోనే ఓ రాష్ట్రానికి బీజేపీ చీఫ్గావున్న నేత! త్రివుర యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా వుచ్చుకున్న దేవ్, మాస్టర్ డిగ్రీ కోసం ఢిల్లీకి షిఫ్ట్ అయ్యారు. అక్కడ జిమ్ ఇన్స్ట్రక్టర్‌గా పని చేశారు కూడా! అదే సమయంలో ఆర్ఎస్ఎస్ వాలంటీర్గా వున్నారు. మేఘాలయలో నివాసం ఉంటారు. దియోదర్‌కు 1991నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో పనిచేసిన అనుభవం ఉంది. 2013లో దక్షిణ డిల్లీకి ఇంచార్జిగా ఉన్న దియోదర్ పది సీట్లకు గాను ఏడు సీట్లు బీజేపీ గెలవడానికి కృషి చేశారు. 2014లో మహారాష్ట్ర కోసం బీజేపీ ఆయనను రంగంలోకి దింపింది. ఈ సారి ఆయనకు 32 నియోజకవర్గాల బాధ్యతను అప్పగించారు. అయితే దీనిని శివసేన తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో సునీల్ దియోదర్ను పాల్ఘర్‌కు పంపించారు. అప్పటికే అక్కడ సీపీఎం హవా కొనసాగుతోంది. పాల్ఘర్ స్థానంలో సీపీఎంను ధీటుగా ఎదుర్కొని బీజేపీ అభ్యర్థి గెలిచేలా వ్యూహాలు రచించితన సత్తా చూపించారు సునీల్. 2014లో వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసినప్పుడు ఆతనికి మేనేజర్‌గా కూడా పని చేసిన అనుభవం వెంటరావటంతో ఈశాన్యరాష్ట్రాలపై దృష్టి సారించిన బిజెపి అధిష్టానం త్రివురలో పాతికేళ్ల కమ్యూనిస్టు కంచుకోటను బద్దలు కొట్టడానికి తగిన వ్యక్తి సునీల్ అని నిర్ధారించి ఆ పని అప్పగించింది.

నిజాయితీపరుడైన ముఖ్యమంత్రిగా పేరున్న మాణిక్ సర్కార్‌కు వ్యతిరేకంగా ఫలితాలు తీసుకురావటం అంటే ఆషామాషి వ్యవహారం కాదు. 2013లో బీజేపీ కేవలం 1.4 శాతం ఓట్లు సాధించింది. సీపీఎం 48.11 శాతం ఓట్లు సాధించింది. దీన్ని నిలువరించడమే లక్ష్యంగా భావించింది బీజేపీ. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్టానం, ప్రధాని మోడీ సేవలం అందుకుంటూనే లక్ష్యం అందుకున్న బీజేపీకి ఓహిస్టరీ క్రియేట్ చేసేందుకు సునీల్ ఉత్సాహంతో ముందుకు సాగారు. కమలం పేరెత్తితేనే దాడులు జరిపే కమ్యూనిస్టులున్న రాష్ట్రంలోకి అడుగు పెట్టాడు. సొంత రాష్ట్రమైన మేఘాలయ నుంచి వ్యవహారాలు ప్రారంభించాడు అంతేకాదు మేఘాలయాలో కూడా ఎనిమిదేళ్ల పాటు ఆరెస్సెస్ ప్రచారక్‌గా పని చేశారు. త్రివురలో ప్రజలు మాట్లాడే అన్ని భాషలు దియోదర్2చు వచ్చు అది కూడా కలసి వచ్చింది. అదే ప్రజలతో మమేకమయ్యేందుకు ఉపయోగపడింది. ప్రజలతో కలసి వారి భాషలోనే మాట్లాడుతూ, బిజెపి గురించి ఒంటరిగానే వివరించడం ప్రారంభించారు.

ఆపై సునీల్ దియోదర్ త్రివురలోనే మకాం వేసి రచించిన వ్యూహాలను రూపొందించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో లెఫ్ట్ ప్రభుత్వం నుంచి ఆయన ప్రాణాలకు ముప్పు కూడా ఉన్నాయనే సందర్భాలు ఏర్పడ్డాయి. అయినా వెనుచూడలేదాయన. కొందరు స్మగ్లర్లు, సంఘ వ్యతిరేకులు దియోదర్‌ని హత్య చేసేందుకు ప్లాన్లు వేస్తున్నారని తెలిసిందని, దియోదర్‌కు భద్రత కల్పించాలని 2017లో విపక్షానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒకరు మాణిక్ సర్కార్‌ని కోరంటంతో పాటు ఇందుకోసం ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే పంపిన లేఖ సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్ర రాజకీయాలలో పెద్ద దుమారాన్నే రేపింది.

ఈక్రమంలోనే సునీల్ బీజేపీ నేతలు నిర్వహించిన ప్రచారం ప్రజల్లోకి బాగా వెళ్లింది. మార్పు, అభివృద్ధి నినాదంతో తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తమో చిన్న చిన్న పుస్తకాలు, ప్రచార సామగ్రితో రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో ప్రచారం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీలకు పట్టు ఉండటం, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలలోనూ వామపక్షవాదులదే పైచేయి కావటంతో దాడులు జరిగే ఆస్కారం ఉన్నా ముందుకు వెళ్లింది. కమ్యూనిస్టులకన్నా కాంగ్రెస్‌పై దృష్టపెట్టి వారిని పార్టీలోనికి రప్పించడంతో పాటు పార్టీని చిన్న చిన్న శాఖలుగా ప్రారంభించి ప్రచారం ప్రారంభిస్తూ, సంస్థాగతంగా పార్టీని వేళ్లూరుకునేలా చేసారు. అలాగే బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. కార్యకర్తల్ని, నేతల్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. ఆరెస్సెస్ ప్రచారక్‌గా అనుభవం సునీల్‌కి బాగా కలసి వచ్చింది. మోడీ దూత్ యజ్ఞ పేరుతొ 2009లో కేవలం 10 వేలమంది సభ్యులున్న బిజెపి పార్టీని నేడు 4 లక్షల మంది ధీటైన సుశిక్షత కార్యకర్తలున్న పార్టీగా తీర్చి దిద్దారంటే ఆశ్చర్యం కలగక పోవచు,

మేఘాలయ నుంచి త్రివురకు నివాసం మార్చుకున్న నాటి నుంచి బిజెపిని బలీయమైన శక్తిగా మార్చేందుకు యత్నించారు సునీల్. ఈ క్రమంలోనే త్రివుర భాజపాలో కీలక నేతగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తవాదులతో పాటు ఇతర పార్టీ నేతలను, కార్యకర్తలను పార్టీలోనికి రప్పించే యత్నం చేసారు. ఇందుకు క్షేత్ర స్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను కూడా రంగంలోకి దింపారు. ఆపై ఇంటింటి ప్రచా రం చేపట్టి భాజపా విజయం ఎందుకు అత్యవసరమో ప్రజలకు విడమరచి చెప్పసాగారు. ఈ ఇంటింటి ప్రచారం ప్రజలను బాగానే ప్రభావితం చేసింది. ఈ దశలోనే మోడీ నిత్యం నినదించే ముక్త భారత్ కాంగ్రెస్ నినాదాన్ని కాస్త మార్చి ముక్త్ త్రివుర కమ్యూనిస్టు నినాదాన్ని ఇచ్చాడు. త్రివురలోని పలు ప్రజా సమస్యలను బీజేపీ ఎత్తిచూపడం కూడా అక్కడి ప్రజలను ఆకట్టుకునేలా చేసింది. . ప్రధానంగా నిరుద్యోగం, అవినీతి విషయాల్లో త్రివుర సర్కార్ విఫలమైందన్న విమర్శలు చేస్తూ, ఇందుకు. లేబర్ బ్యూరో డేటా ప్రకారం.. దేశంలో అత్యధికంగా 19.7శాతం నిరుద్యోగం త్రివురలో ఉందంటూ ఆధారాలతో సహా లెక్కలు ప్రజల ముందు ఉంచారు.

వామపక్ష పాలనలో గిరిజన ప్రాంతాలలో ఏర్పడిన వర్గాల సమస్యలపై రాష్ట్రసర్కారు దృాఎష్టి సారించక పోవటంతో స్వయంగా కలుగు జేసుకుని ఇరువర్గాల మధ్య సామరస్య వాతావరణం ఏర్పడేలా చూసాడు సునీల్. దీనికి తోడు నిరుద్యోగం పెరిగి పోవటం కనీసం పనిచేసేందుకు ఉపాధి దొరక్క వలసలు పోతున్న ప్రజలకు భరోసా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

అలాగే విద్యుత్ కొరత సమస్యతో అల్లాడుతున్నా మాణిక్ సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కరెంటు కోతలు పెరుగుతుండటం గమనించి, కరెంటు లేని కారణంగా రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావటం లేదని, తాము అధికారంలోకి రాగానే కరెం టు కష్టాలను తీర్చేలా చూడటంతో పాటు పరిశ్రమలను ఏర్పాటు చేయించి రాష్ట్ర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వలస లని పూర్తిగా అరికడతామంటూ ప్రచారం చేయటం బిజెపికి బాగా కలసి వచ్చింది.

బీజేపీ ఎన్నికల ర్యాలీల్లో నిరుద్యోగ సమస్యను హైలైట్ చేయడం ఆ పార్టీకి కలిసొచ్చింది. సీపీఎం సుదీర్ఘ పాలనలో నిరుద్యోగల సంఖ్య 25 వేల నుంచి 7.33లక్షలకు పెరిగిందని, ఇదే ఆ పార్టీ సాధించిన ఘనత అని బీజేపీ ప్రచారం చేసింది. ఈ ప్రచారం అక్కడి ప్రధాన సామాజిక వర్గమైన గిరిజన యువతను బాగా ఆకర్షించింది. మోడీని అభివృద్ధికి మారుపేరుగా ప్రచారం చేయడం కూడా వారిని ఆకట్టుకుంది. దీనికి తోడు బీజేపీ సోషల్ మీడియా క్యాంపెయిన్ కూడా యువతను పెద్ద ఎత్తున ఆకర్షించింది. దీనిని అందిపుచ్చుకోకుండా సంప్రదాయ ఓటర్ల పేరుతో మానిక్ సర్కారు కేవలం గ్రామీణ ప్రచారానికి మాత్రమే పరిమితమైపోవటం బిజెపికి బాగా కలసి వచ్చిందనే చెప్పాలి. అలాగే గడిచిన మూడేళ్లలో పలువురు కేంద్రమంత్రులు చాలాసార్లు త్రివుర వెళ్లి మోడీ ప్రభుత్వ పథకాల గురించి, అభివృద్ధి గురించి ప్రచారం చేస్తూ వచ్చారు. ఎన్నికల నాటికి మోడీ, అమిషాలు కూడా రంగంలోకి దిగడంతో నాటు పలు పర్యాయాలు రాష్ట్ర పర్యటనకు వచ్చేలా చూసారు. ఉత్తర ప్రదేశ్ సిఎంతో పాటు మరిందరు ప్రభావ వంతమైన నేతలతో చిన్న రాష్ట్రమైనా ప్రతి చోటా ప్రచారం చేసి ప్రజలను ప్రభావితం చేయటం వెనుక సునీల పాత్ర అంతా ఇంతా కాదు. కాంగ్రెస్ పార్టీకి కూడా సాధ్యం కాని గెలుపును బీజేపీ సులువుగా దక్కించుకుందంటే అంతా సునీల్ మహత్యమే.

అందరికీ కృతజ్ఞతలు

బీజేపీ గెలువుపై దియోదర్ స్పందించారు. తనపై నమ్మకాన్ని ఉంచిన అమిత్ షాకు కృతజ్ఞతలు తెలిపారు. మాణిక్ సర్కార్ ప్రజలకు చేసింది ఏమీ లేదని... రాష్ట్రంలో 67శాతం ప్రజలు పేదరికంలోనే మగ్గుతున్నారని చెప్పారు. అందుకే ప్రత్యామ్నాయంవైవుగా అందరూ ఆలోచించారని... అలాగేమోదీ ప్రవేశపెట్టిన పథకాలు కూడా ఆకట్టుకున్నాయని చెప్పుకొచ్చారు. తనను సీఎం చేస్తారన్న వార్తల్ని ఖండించారు... పార్టీ తనకు మంచి స్థానాన్ని, గౌరవాన్ని ఇచ్చింది అది చాలని చెప్పడం విశేషం.







సూర్యకు సూపర్ క్రేజ్

అల్లు అర్జున్ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న 'నా పేరు సూర్య-నా ఇల్లు ఇండియా'కు రోజురోజుకూ క్రేజ్ పెరిగిపోతూ ఉంది. ముఖ్యంగా ఇటీవల విడుదల చేసిన యాక్షన్ లుక్‌కి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది.

పలు హిట్ చిత్రాలకు కథలందించిన వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని నాగబాబు సమర్పణలో లగడపాటి శ్రీధర్ నిర్మిస్తున్నారు. బన్నీ వాస్ సహనిర్మాత. అల్లు అర్జున్ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం మే 4న విడుదల కానున్న విషయం తెలిసిందే.

నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. 'నా పేరు సూర్య' మెగాభిమానులు పెట్టుకుంటున్న అంచనాలకు ఏమాత్రం తీసిపోదు. బన్నీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచేంత అద్భుతంగా రూపొందుతోంది. ఈ చిత్రం కోసం బన్నీ లుక్స్ పరంగా, డాన్సులు పరంగా బాగా హార్డ్ వర్క్ చేస్తున్నాడు. అదంతా తెర మీద కనిపిస్తుంది' అన్నారు!!

ఆయనకు 15.. ఈయనకు 55



కామెడీ కింగ్ అల్లరి నరేష్, టాప్ ప్రొడ్యూసర్ అనిల్ సుంకర కాంబినేషన్ లో వచ్చిన 'ఆహా నా పెళ్లంట, యాక్షన్ 3డి, జేమ్స్ బాండ్' చిత్రాలు మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ హ్యాట్రిక్ హిట్ అనంతరం అల్లరి నరేష్-అనిల్ సుంకరల కాంబినేషన్ లో నాలుగో చిత్రం రానుంది. ఎటీవి సమర్పణలో రామబ్రహ్మం సుంకర నిర్మాణ సారథ్యంలో 'నందిని నర్సింగ్ హోమ్" చిత్రంతో దర్శకుడిగా తన అభిరుచిని ఘనంగా చాటుకొన్న పి.వి.గిరి దర్శకత్వంలో అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కనున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలు జరిగాయి. అల్లరి నరేష్ నటించే 55వ సినిమా కాగా.. నిర్మాణ సంస్థ ఎకె ఎంటర్ టైన్మెంట్స్‌కిది 15వ సినిమా కావడం గమనార్హం. ఈ చిత్రానికి కెమెరా: నగేష్, కళ: గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికపాటి,!!

సన్నాఫ్ ఫైట్ మాస్టర్ విజయ్



ప్రముఖ ఫైట్ మాస్టర్ విజయ్ తనయుడు రాహుల్ హీరోగా వి.ఎస్.క్రియేటివ్ వర్క్స్ బేనర్‌పై ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. రాము కొవ్వుల దర్శకుడు. దివ్య విజయ్ నిర్మాత.

ఈ చిత్రం టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది.

ఈ సందర్భంగా దర్శకుడు రాము కొవ్వుల మాట్లాడుతూ.. 'సినిమా టాకీ పార్ట్ అంతా అనుకున్న విధంగా పూర్తయ్యింది. సినిమా చాలా బాగా వచ్చింది. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. రాహుల్ బాడీ లాంగ్వేజ్‌కి సరిపోయే కథ' అన్నారు.

నిర్మాత దివ్య విజయ్ మాట్లాడుతూ- 'డైరెక్టర్ రాముగారు రాహుల్‌ను చాలా చక్కగాతెరకెక్కిస్తున్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సినిమా అందరినీ మెప్పించేలా ఉంటుంది. రాహుల్, కావ్య థాపర్ జోడి స్క్రీన్‌పై చక్కగా ఉన్నారు. మణిశర్మ మంచి బాణీలను అందించారు. అలాగే శ్యామ్ కె.నాయుడుగారి సినిమాటోగ్రఫీ సినిమాకు మరో ఎసెట్ అవుతుంది' అన్నారు!!

నితిన్ సరసన మేఘా ఆకాష్



ప్రస్తుతం నితిన్‌తో 'ఛల్ మోహన్ రంగా' చేస్తున్న మేఘా ఆకాష్.. ఆ సినిమా విడుదల కాకుండానే మరో సినిమా ఛాన్స్ కొట్టేసింది. త్రినాధరావు దర్శకత్వంలో రామ్ హీరోగా దిల్ రాజు నిర్మిస్తున్న చిత్రం కోసం మేఘా ఆకాష్‌ని ఎంపిక చేశారని తెలుస్తోంది.

ఇంకా పేరు పెట్టని ఈ చిత్రం కోసం ఇప్పటికే అనుపమ పరమేశ్వరన్‌ని ఎంపిక చేశారు. ఇప్పుడు తాజాగా మేఘా ఆకాష్ ఎంపికైంది. ఈ చిత్రం త్వరలో సెట్స్‌కు వెళ్లనుంది. 'మంత్రి గారి అల్లుడు' అనే టైటిల్ ఈ చిత్రం కోసం పరిశీలిస్తున్నారని సమాచారం!!



అమీర్‌పై మనసు పారేసుకొన్న మానుషి!

అమీర్‌ఖాన్‌లాంటి సూపర్‌స్టార్ ఎవరైనా ఓ కొత్త అమ్మాయిని ఎంకరేజ్ చేద్దామని నిర్ణయించుకొని అవకాశమిస్తే ఏమవుతుంది? రాత్రికి రాత్రి ఆ అమ్మాయి దశ తిరిగిపోతుంది. ఆ విషయం మానుషి చిల్లర్‌కి బాగా తెలుసు. ఆమాత్రం తెలివితేటల్లేకుండానే ఆమె మిస్ వరల్డ్‌గా ఎంపికవుతుందని ఎవరైనా అనుకుంటారా?

'అమీర్‌ఖాన్ అంటే నాకు చాలా ఇష్టం. అతనొక సూపర్‌స్టార్ అని మాత్రమే కాదు. అతను హీరోగా చేసే సినిమాలు కానీ, అతను నిర్మించే సినిమాల్లో కానీ, అంతర్లీనంగా ఓ సందేశం ఉంటుంది. అలా ఉండేలా ఆయన అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అందుకే ఆయనంటే నాకు అంతులేనంత ఇష్టం' అంటూ అమీర్‌ని ఆకాశానికి ఎత్తేస్తోంది మానుషి చిల్లర్.

2017 సంవత్సరానికిగాను 'మిస్ వరల్డ్'గా ఎంపికైన మానుషి చిల్లర్.. సినిమా ఛాన్సుల కోసం గత కొన్ని రోజులుగా గట్టి ప్రయత్నాలు చేస్తోంది. అయితే.. చిన్న సినిమాలు, లేదా మీడియం రేంజ్ సినిమాలు మాత్రమే మానుషికి వస్తున్నాయి. వాటిని అంగీకరించడం ఇష్టం లేని ఈ బ్యూటీ విత్ బ్రెయిన్స్ అమీర్‌ఖాన్ దృష్టిలో పడేందుకు పడరాని పాట్లు పడుతోంది!!

స్వామినాధన్ సిఫార్సులు అమలు చేసిననాడే అన్నదాత సుఖీభవ



స్నేహాచిత్ర పిక్చర్స్ పతాకంపై ఆర్.నారాయణమూర్తి రూపొందిస్తున్న చిత్రం 'అన్నదాతా సుఖీభవ'. ఈ సినిమా గురించి ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'పొద్దు వాలకముందే నాగలిని భుజాన వేసుకుని పొలానికి వెళ్లి.. అందరికీ అన్నం పెట్టే రైతు పరిస్థితి నేడు ఎలా ఉంది? రైతు తన ఉనికిని కోల్పోతున్నాడు. దేశానికి వెన్నెముక అన్న రైతు వెన్నెముక విరిగిపోతుంది. రైతే రాజు అన్న నానుడి ఇప్పుడు లేదు. రైతు దయనీయంగా తయారవుతున్నాడు. అన్నదాతా సుఖీభవ కాస్త.. అన్నదాతా దుఃఖీభవ అయిపోయింది. కారణం ఏంటంటే రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడమే. 2009 నుండి నేటి వరకు మూడు లక్షల 25 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అది మన దౌరాగ్యం. రైతు బ్రతకాలి. ప్రపంచాన్ని బ్రతికించాలి. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం స్వామినాథన్ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. డా.స్వామినాథన్ కమిటీ చేసిన సిపార్స్ ఏంటంటే... రైతు పంటకు ఉన్న ధర కంటే 50 శాతం అదనంగా ఇవ్వాలని చెప్పారు. అప్పుడే రైతు బావుంటాడని ఆనాడు స్వామినాథన్ చెప్పిన సిపార్స్ ఇప్పటి వరకు అమలు కాలేదు. దాన్ని అమలు చేయాలని చెప్పడమే మా సినిమాలోని కాన్సెప్ట్. నేడు సామాజికంగా వెనుకబడ్డ వర్గమేదని అంటే అది రైతులు మాత్రమే.

లాల్ బహదూర్ శాస్త్రి అప్పట్లో రైతుకు గిట్టుబాటు ధరలిచ్చి అదుకున్నారు. కానీ నేడు ఎవరు అలా చేయడం లేదు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని చెప్పే చిత్రమే అన్నదాతా సుఖీభవ. ఈ సినిమాలో బాలసుబ్రమణ్యంగారు వంగపండు రాసిన పాటను ఎంతో గొప్పగా పాడారు. ఆయనకు హ్యాట్సాఫ్. గద్దరన్న, గోరేటి వెంకన్న, సుద్దాల అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాను మా గురువుగారు దాసరి నారాయణరావుగారికి అంకితం చేస్తున్నాం' అన్నారు.

థియేటర్స్ బంద్ గురించి నారాయణమూర్తి మాట్లాడుతూ..

'డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ దోపిడీకి వ్యతిరేకంగా నేడు దక్షిణాది సినిమా పరిశ్రమ చేస్తున్న పోరాటం చాలా గొప్పది. చాలాసార్లు మన ప్రతినిధులు వారితో చేసిన చర్చలు విఫలమయ్యాయి. డిఎస్‌పి సంస్థలు అగ్రిమెంట్ ప్రకారం రేట్లు ఆపకపోగా పెంచుకుంటూ పోతున్నారు. హాలీవుడ్, బాలీవుడ్ సినిమాలకు లేని రేట్స్ మన రీజనల్ సినిమాపైనే ఎందుకు? దీనికి ప్రజలు కూడా సహకరించాలి' అన్నారు!!

14 ఏళ్ల తర్వాత..



14 ఏళ్ల క్రితం నితిన్‌తో నిర్మించిన 'దిల్' సినిమాతో రాజు పేరు కాస్తా 'దిల్ రాజు' అయిపోయింది. అయితే ఎందుకనో ఆ సినిమా తర్వాత వీరిద్దరి కలయికలో మరో సినిమా రాలేదు. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఆ సినిమా పేరు శ్రీనివాస కల్యాణం. గత ఏడాది జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రజాదరణ పొందిన 'శతమానం భవతి' చిత్రాన్ని రూపొందించిన డైరెక్టర్ సతీశ్ వేగేశ్న ఈ సినిమాకు దర్శకుడు. నితిన్ సరసన రాశీఖన్నా, నందితశ్వేత హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

మార్చి 16 నుండి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. తొలి షెడ్యూల్ మార్చి 30 వరకు జరుగుతుంది. జూన్‌కి చిత్రీకరణను పూర్తి చేయడమే కాకుండా.. నిర్మాణానంతర కార్యక్రమాలను కూడా కంప్లీట్ చేసి జూలై చివరి వారం లేదా ఆగస్ట్ మొదటి వారంలో సినిమాను విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి మిక్కి జె.మేయర్ సంగీతాన్ని, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు!!

గీతాంజలిని మళ్లీ పరిచయం చేస్తున్నట్లుంది! -నాని



అసిన్ మూవీ క్రియేషన్స్ పతాకంపై హైద్రాబాద్ నవాబ్స్ మూవీ ఫేమ్ లక్ష్మీకాంత్ చెన్నా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పరిచయం'. ఈ చిత్రం టీజర్ మరియు ఫస్ట్‌లుక్‌ని న్యాచురల్ స్టార్ నాని విడుదల చేసారు. విరాట్ కొండూరు హీరోగా పరిచయం అవుతున్న ఈ మూవీలో సిమ్రత్ కౌర్ హీరోయిన్.

నాని మాట్లాడుతూ.. 'టీజర్ చాలా ఫ్రెష్‌గా ఉందని చూస్తుంటే మణిరత్నంగారి 'గీతాంజలి' మూవీ గుర్తుకు వస్తుందని మళ్ళీ మళ్ళీ చూడాలని ఎంచేలా ఉందని' అన్నారు. నిర్మాత రియాజ్ నాని టీజర్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసినందుకు థాంక్స్ చెప్తూ, షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో ఉందని, ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం" అని అన్నారు.

దర్శకుడు లక్ష్మీకాంత్ చెన్న మాట్లాడుతూ.. 'మా మూవీకి సపోర్ట్ చేసేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చి, ఈ చిత్రాన్ని 'గీతాంజలి'తో పోల్చిన నానిగారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం' అన్నారు!!

పిర్జాదా వీర ప్రేమగాధ!

కృష్ణగాడి వీరప్రేమగాధ' చిత్రంతో తెలుగు తెరంగేట్రం చేసిన మెహరీన్ పిర్జాదాకి వరుసగా మూడు విజయాలు సొంతమయ్యాయి. 'కృష్ణగాడి వీరప్రేమగాధ' అనంతరం మెహరీన్ నటించిన 'మహానుభావుడు, రాజా ది గ్రేట్' చిత్రాలు ఓ మాదిరి ప్రేక్షకాదరణకు నోచుకున్నాయి. అయితే ఆ తర్వాత మెహరీన్ నటించిన 'కేరాఫ్ సూర్య, జవాన్' చిత్రాలు నిరాశపరిచాయి.

అందుకే తన తాజా చిత్రం 'పంతం'పై మెహరీన్ బోలెడు ఆశలు పెట్టుకొంది. గోపీచంద్ ఇందులో హీరో. ఇది కాకుండా తమిళంలోనూ ఓ సినిమా చేస్తున్న మెహరీన్ 'తొలిప్రేమ' వంటి బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ చేయాలని ఆశపడుతోందని సమాచారం. రాశీ ఖన్నా, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి వంటి హీరోయిన్లు సూపర్ స్పీడ్‌తో దూసుకుపోతుండడంతో.. తనకు మళ్లీ తన తొలి చిత్రం 'కృష్ణగాడి వీరప్రేమగాధ' వంటి మంచి ప్రేమకథాచిత్రం పడాలని మెహరీర్ బలంగా కోరుకుంటోంది. మరి మెహరీన్ పిర్జాదా ఆశలు ఏమేరకు నెరవేరతాయో వేచి చూడాల్సిందే!!





సూర్యుడు ఎర్రగా అస్తమించి కాషాయ రంగులో ఉదయిస్తాడు

- త్రిపుర విజయంపై మోడీ ట్వీట్
- ఎన్నికల విశ్లేషకులు ఇప్పటికైనా దృక్పథం మార్చుకోవాలి
- శూన్యంలో నుంచి శిఖరాలకు చేరుకోవచ్చని నిరూపించాం
- త్రిపురలో విజయం అనంతరం మోడీ ట్వీట్

న్యూఢిల్లీ : త్రిపుర ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి సీపీఎం 25 ఏళ్ల పాలనకు చరమగీతం పాడింది. త్రిపురలో తొలిసారి విజయం సాధించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేస్తూ, సూర్యుడు ఎర్ర రంగులో అస్తమిస్తాడని, కాషాయ రంగులో ఉదయిస్తాడని సీపీఎంను ఉద్దేశించి పేర్కొన్నారు. దేశంలోని ఎన్నికల విశ్లేషకులు ఇప్పటికైనా ఓ విషయాన్ని అర్థం చేసుకుంటే మంచిదని, ఎవరూ లేని దగ్గర ఒక్కరిగా ఎదగవచ్చని, శూన్యం నుంచి శిఖరాలకు చేరుకోవచ్చన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. త్రిపుర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 59 సీట్లకు గాను బీజేపీ 43 స్థానాలను గెలుచుకుని సర్కారు ఏర్పాటుకు సిద్ధమవుతోంది. అధికార సీపీఎం కేవలం 16 స్థానాలకే పరిమితమైంది. మొత్తం మూడు రాష్ట్రాలకు ఎన్నికలు జరగగా మేఘాలయలో కాంగ్రెస్ 21, ఎన్‌పీపీ 19, ఇతరులు 17, బీజేపీ రెండు స్థానాల్లో గెలిచాయి. కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించినా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం లేకపోవడంతో స్వతంత్రుల మద్దతు కీలకంగా మారింది. నాగాలాండ్‌లో 60 స్థానాలకు ఎన్నికలు జరగగా బీజేపీ 29, ఎన్‌పీఎఫ్ 29, ఇతరులు రెండు స్థానాల్లో విజయం సాధించారు.


త్రిపుర ముఖ్యమంత్రిగా జిమ్ ట్రైనర్?

- ముఖ్యమంత్రి అభ్యర్థుల రేసులో ముందు వరుసలో బిప్లబ్ కుమార్ దేవ్
- ఒకప్పుడు ఢిల్లీలో జిమ్ ట్రైనర్‌గా జాబ్
- అన్నీ అనుకున్నట్టు జరిగితే ఆయనే బీజేపీ సీఎం

అగర్తలా : ఒకప్పటి జిమ్ ట్రైనర్ ఇప్పుడు త్రిపుర ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందు వరుసలో ఉన్నారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టు కంచుకోటను బద్దలు చేసి బీజేపీ ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఈ ఈశాన్య రాష్ట్రాన్ని పాలించే సమర్థుడైన నేత కోసం వెతుకులాట ప్రారంభించింది. అధిష్ఠానం దృష్టి 48 ఏళ్ల బిప్లబ్ కుమార్ దేవ్‌పై పడినట్టు తెలుస్తోంది. పార్టీ అయనకే వోటువేస్తే కనుక ఈశాన్య రాష్ట్రాల్లో ఆయన నాలుగో బీజేపీ సీఎం అవుతారు. ప్రస్తుతం అసోంకి శర్బానంద సోనోవాల్, అరుణాచల్ ప్రదేశ్‌కు పెమా ఖండు, మణిపూర్‌కు బిరేన్ సింగ్ ముఖ్యమంత్రులుగా ఉన్నారు. త్రిపురలో మొత్తం 59 స్థానాలకు పోటీ జరగగా బీజేపీ అనూహ్యంగా 43 స్థానాలను దక్కించుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. విజయం అనంతరం దేవ్ మాట్లాడుతూ, ఇది ప్రజావిజయమని అభివర్ణించారు. దక్షిణ త్రిపురలోని ఉదయ్‌పూర్‌లో జన్మించిన దేవ్ త్రిపుర యూనివర్సిటీ నుంచి 1999లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తరువాత న్యూఢిల్లీలో ఆరెస్సెస్‌లో పూర్తి స్థాయి శిక్షణ తీసుకున్నారు. ఈ సమయంలో కొంత కాలం ఢిల్లీలో జిమ్ ట్రైనర్‌గానూ పని చేశారు. త్రిపుర బీజేపీ పరిశీలకుడు సునీల్ దేవధర్ ఒకసారి దేవ్‌ను కలిసినప్పుడు త్రిపుర ప్రజల కోసం పని చేయాలంటూ ఆయనను ఆహ్వానించారు. ఈ క్రమంలో 2016లో త్రిపుర వచ్చిన దేవ్ పార్టీలో సమూల మార్పులు తీసుకువచ్చారు. ఎన్నికల్లో గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. చివరికి విజయం సాధించారు. అధిష్ఠానం తనను సీఎం అభ్యర్థిగా ఎంచుకుంటే ఆ బాధ్యత తీసుకుంటానని విజయానంతరం దేవ్ పేర్కొన్నారు. అధికారంలో రాగానే మేనిఫెస్టోను అమలు చేస్తామని, ఇద్దరు జర్నలిస్టుల హత్యపై సీబీఐతో దర్యాప్తు జరిపిస్తామని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, రామ్ మాధవ్, హిమంత బిస్వా, శర్మ, సునీల్ దేవధర్ వంటి వారితో కలసి పని చేసి దేవ్ విజయం సాధించారని ఆయన సతీమణి నీతి తెలిపారు. ఢిల్లీలోని భారతీయ స్టేట్ బ్యాంక్ పార్లమెంట్ హౌస్ బ్రాంచ్‌లో ఆమె డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఈ విజయం క్రెడిట్ మొత్తం తన భార్య నీతికి చెందుతుందని దేవ్ పేర్కొన్నారు. తన కోసం, తన ఇద్దరు పిల్లల కోసం ఆమె ఎంతో శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు.



20 ఏళ్లు సీఎం పదవిలో ఉన్న పేద వ్యక్తి ఇక అధికారానికి దూరం



అగర్తలా : మాణిక్ సర్కార్... అధికారంలో ఉంటే డబ్బు సంపాదనే పరమావధిగా పని చేసే ముఖ్యమంత్రులు ఎందరో ఉన్న ఈ రోజుల్లో 20 సంవత్సరాల పాటు త్రిపుర సీఎంగా పని చేసి కూడా అత్యంత పేద ముఖ్యమంత్రిగా నిలచి చరిత్ర సృష్టించిన వ్యక్తి. 1998లో సీఎం పదవిని చేపట్టి, వరుసగా నాలుగు సార్లు తన పార్టీని విజయ పథంలో నిలిపి, పశ్చిమ బెంగాల్‌లో జ్యోతి బసు తరువాత అత్యధిక కాలం సీఎంగా కొనసాగిన రికార్డును సొంతం చేసుకున్న మాణిక్ సర్కార్ ఇప్పుడు గద్దె దిగారు. త్రిపురలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం సాధించడంతో తన పదవికి మాణిక్ సర్కార్ ఆది వారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ తథాగత రాయ్‌కి సమర్పించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసే వరకూ ఆ పదవిలో కొనసాగాలని మాణిక్ సర్కార్ కు గవర్నర్ సూచించారు. అనంతరం, మాణిక్ సర్కార్ మీడియాతో మాట్లాడుతూ, ఇన్నేళ్లు తమకు సహకరించిన ప్రజలు, అధికారులకు ధన్యవాదాలని, వారి సహకారం వల్లే ఇన్నేళ్ల పాటు తమ పాలన కొనసాగిందని అన్నారు. ఇప్పటికీ సొంత ఇల్లు లేని మాణిక్ సర్కార్ ముత్తాతకు చెందిన అతి చిన్న ఇంటిలో ఉంటూ, తనకు వచ్చే జీతాన్ని సీపీఎం పార్టీకి ఇస్తూ, పార్టీ ఇచ్చే రూ. 5 వేలు, తన భార్యకు వచ్చే పెన్షన్‌తో నెట్టుకొస్తున్నారు. రోజూ ఓ చార్మినార్ సిగరెట్ ప్యాకెట్, కాస్తంత నస్యం ఉంటే తనకు పూట గడిచిపోతుందని చెప్పే మాణిక్ సర్కార్ రాష్ట్రంలో నిరుద్యోగం పెరగడం, అభివృద్ధి లేమితో ప్రజల్లో పెరిగిన అసహనం, కొనసాగుతున్న నరేంద్ర మోడీ హవా తదితర కారణాలతో అధికారానికి దూరమయ్యారు.

కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే షాక్

- మేఘాలయలో కమలం వ్యూహం
- ప్రాంతీయ పార్టీలతో కలపి కూటమి
- బీజేపీతో కూడిన సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్
- సింగిల్ లార్జెస్ట్ పార్టీ అయినప్పటికీ హస్తానికి మరోసారి చుక్కెదురు

న్యూఢిల్లీ : తాజాగా జరిగిన ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం మేఘాలయలోనైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పరువు నిలుపుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఆ అవకాశం చేజారుతున్నట్టే కనిపిస్తోంది. త్రిపురలో పాతికేళ్లుగా పెట్టని కోటగా ఉన్న కమ్యూనిస్టు కంచుకోటను కూల్చి నాగాలాండ్‌లోని బలమైన ఉనికితో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న బీజేపీ మేఘాలయ కూడా కాంగ్రెస్‌కు చిక్కకుండా మంత్రాంగం నడుపుతోంది. హంగ్ ఫలితాలు వెలువడ్డ మేఘాలయలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఆ పార్టీ ఇంకా పది స్థానాల దూరంలో నిలిచింది. 60 స్థానాలు ఉన్న మేఘాలయాలో కాంగ్రెస్ 21 స్థానాలు గెలుపొందగా, ఎన్పీపీ 19 స్థానాలు సాధించింది. ఈ క్రమంలో కేవలం రెండు స్థానాలు గెలిచి తొలిసారి మేఘాలయ అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్న బీజేపీ ఇక్కడ తన పాచిక విసిరి కాంగ్రెస్ అధికారం దక్కకుండా తెర వెనుక చక్రం తిప్పుతోంది. 19 స్థానాలు గెలిచిన ఎన్‌పీపీ నేతృత్వంలో ఇతర పార్టీలను ఒక చోటకు చేర్చి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఈ క్రమంలో ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకొని ఎనిమిది స్థానాలు గెలిచిన యూడీపీ- హెచ్‌ఎస్‌డీపీ బీజేపీ ఏర్పాటు చేస్తున్న కూటమిలో చేరేందుకు ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు ఆదివారం యూడీపీ చీఫ్ డాక్టర్ దొంకుపర్ రాయ్‌తో భేటీ అయి ఈమేరకు మంతనాలు సాగించారు. ఎన్‌పీపీ- యూడీపీ చేతులు కలపడంతో బీజేపీ ఆకాంక్ష మేరకు మేఘాలయలో కాంగ్రెసేతర సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ఎన్‌పీపీ కి చెందిన కాన్రాడ్ సంగ్మా తదుపరి మేఘాలయ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టబోతున్నట్టు సమాచారం. గోవా, మణిపూర్ తరహాలోనే సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఏర్పడినప్పటికీ మరోసారి మేఘాలయాలో ఆ పార్టీకి అధికార పీఠం దూరం కానుండడం షాక్‌కు గురి చేస్తోంది.



పాక్ న్యూస్ చానల్ ఘోర తప్పిదం



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ న్యూస్ చానల్ ఒకటి ఘోర తప్పిదం చేసింది. బ్రిటిష్ పాప్ సింగర్, నాలుగు సార్లు గ్రామీ అవార్డులు అందుకున్న ఎడ్ షీ రన్‌ను బ్రిటిష్ పాప్ క్వీన్‌గా పేర్కొని మహిళా సింగ ర్‌గా మార్చేసింది. బ్రిటిష్ పాప్ క్వీన్ ఎడ్ షీరన్ 2017 బెస్ట్ ఫిమేల్ సింగర్‌గా ఎంపికయ్యారు అని పేర్కొని పరువు తీసుకుంది. అంతే కాదు. ఆయన ఫోటోను చూపిస్తూ ఈ వ్యాఖ్యలు చేయడం ఇంకో విశేషం. ఇంగ్లీష్ పాటల రచయిత, గాయకుడు అయిన షీరన్‌కు ప్రపంచవ్యాప్తం గా పేరు ఉంది. అటువంటి వ్యక్తి ఎవరో కూడా ఆ ఉర్దూ న్యూస్ చానల్ ఎక్స్ ప్రెస్ న్యూస్‌కు తెలియకపోవడం విచారకరమని నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. మొత్తానికి పాక్ న్యూస్ చానళ్లు లింగ సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) పాటిస్తున్నాయని దుయ్యబట్టుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా చిరపరిచితుడైన వ్యక్తి కూ డా ఎవరో తెలియకుండా న్యూస్ చానల్ నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చానల్ పరువును బజార్లో నిలబెట్టారు. పాకిస్తాన్ మీడియా తరచూ వార్తల్లోకి ఎక్కుతోంది. ఇటీ వల ఓ న్యూస్ చానల్‌లో ఇద్దరు న్యూస్ యాంకర్లు లైవ్‌లో పోట్లాడుకోవడం సంచలనమైంది. న్యూస్ బ్రేక్‌లోనే వారిద్దరూ ఒకర్నొకరు తిట్టుకున్నా కెమెరా ఆన్‌లోనే ఉండడంతో విషయం బయటకు వచ్చింది.

బీజేపీ ఖాతాలో మేఘాలయ... తదుపరి సీఎంగా కొన్‌రాడ్ సంగ్మా

న్యూఢిల్లీ: మేఘాలయాలో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ ఝలక్ ఇచ్చింది. శనివారం వెల్లడైన మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. హస్తం పార్టీ అధికారానికి మాత్రం దూరమైంది. గతంలో గోవాలో జరిగిందే ఈశాన్య రాష్ట్రంలోనూ వునరావృతమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాలని ఎన్‌పీపీ నేత కొన్‌రాడ్ కె సంగ్మాను మేఘాలయ గవర్నర్ ఆహ్వానించారు. ఎన్‌పీపీకి 19 స్థానాలు రాగా, బీజేపీ రెండు చోట్ల గెలుపొందింది. అత్యధికంగా 22 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నప్పటికీ.. బీజేపీ మద్దతుతో ఎన్‌పీపీ కూటమికి కూడా 22 స్థానాలు ఉన్నాయి. ఆరు చోట్ల గెలుపొందిన యూడీపీ కూడా ఎన్‌పీపీకి మద్దతునిచ్చింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ కొన్‌రాడ్ సంగ్మాను ఆహ్వానించారు. మార్చి 6న కొన్‌రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని తెలుస్తోంది. ఎన్‌పీపీ సంకీర్ణానికి 29 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కానీ తనను 34 మంది ఎమ్మెల్యేలు బలపరుస్తున్నట్లు సంగ్మా చెప్పడం గమనార్హం. ఎన్‌పీపీ ఎన్డీయేలో భాగమైనప్పటికీ.. మేఘాలయ ఎన్నికల్లో మాత్రం విడిగా పోటీ చేసింది. గోవాలో ఎదురైన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని మేఘాలయలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి పరిస్థితి తలెత్తొద్దని కాంగ్రెస్ అధిష్టానం భావించింది. ఫలితాలు వెల్లడవుతుండగానే.. పొత్తుల చర్చల కోసం అహ్మద్ పటేల్, కమల్‌నాథ్‌లను షిల్లాంగ్ పంపింది. కానీ మరోసారి ఆ పార్టీకి భంగపాటు తప్పలేదు. సీఎల్పీ నేతగా ముకుల్ సంగ్మా పేరును ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ పార్టీకి గవర్నర్‌కు లేఖ అందించినా.. హస్తం పార్టీని అధికారంలోకి రానీయొద్దని బీజేపీ పట్టుదల ముందు అవేవీ ఫలించలేదు. కాగా మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టలేదు. ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. 59 స్థానాలకుగాను అధికార కాంగ్రెస్ 21 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పీపీ) 19 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. 47 స్థానాల్లో పోటీచేసిన బీజేపీ రెండు చోట్ల మాత్రమే గెలిచింది. మేఘాలయ అసెంబ్లీలోని 60కి గాను 59 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాగా మేఘాలయలో కొత్త ప్రభుత్వాన్ని ప్రాంతీయ పార్టీలతో కలిసి బీజేపీ ఏర్పాటు చేస్తుందని అసోం ఆర్థిక, ఆరోగ్య, విద్యాశాఖ మంత్రి, డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్ఈడీఏ) కన్వీనర్ హిమంత బిస్వా శర్మ తెలిపారు. ప్రాంతీయ పార్టీలు, బీజేపీ కలిపి మేఘాలయాలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలమనే నమ్మకం తమకుందని, మేఘాలయ ప్రజలు కాంగ్రెస్‌ను తిప్పికొడుతూ తీర్పునిచ్చారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు.



అసాధారణ శక్తిసామర్థ్యాలున్న మహిళగా మెలానియా ట్రంప్

వాషింగ్టన్ : అమెరికా ప్రథమ పౌరురాలు మెలానియా ట్రంప్‌కు అధికారులు ఐన్‌స్టీన్ వీసాగా పిలిచే గ్రీన్ కార్డును జారీ చేశారు. ఈబీ-1 ప్రోగ్రాంలో భాగంగా మెలానియాకు గ్రీన్ కార్డు జారీ చేసినట్టు అధికారులు తెలిపారు. సైన్స్, కళలు, విద్య, వ్యాపార రంగాలతో పాటు అథ్లెటిక్స్‌లో అసాధారణ శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులకు మాత్రమే ఈ వీసాను జారీ చేస్తారు. అకడమిక్ రీసెర్చర్లు, దేశ, విదేశాల్లో కీర్తి ప్రతిష్ఠలు అందుకున్న వారికే ఈ ఐన్‌స్టీన్ వీసా'ను ఇవ్వడం జరుగుతుందని చట్ట సభ్యులు పేర్కొన్నారు. 2006లో అమెరికా పౌరసత్వాన్ని అందుకున్న మెలానియాకు తాజాగా ఇతరులతో పాటు ఐన్‌స్టీన్ వీసాను అందజేశారు. ఇమ్మిగ్రేషన్ వీసాలపై ట్రంప్ సర్కారు ఉక్కు పాదం మోపుతున్న సమయంలో మెలానియాకు ఈ వీసా జారీ చేయడం తీవ్ర చర్చనీయమైంది. మరో వైపు, అత్యంత ప్రతిభావంతులకు మాత్రమే ఇచ్చే ఈ వీసాకు తానెలా అర్హురాలినన్న విషయాన్ని చెప్పేందుకు మెలానియా నిరాకరించారు.

హత్య చేస్తారన్న భయంతో గొడ్డు మాంసాన్ని మానేసిన ట్రంప్

- తినే ఆహారంలో విషం కలుపుతారేమోనన్న ఆందోళనలో ట్రంప్
- 'ఫైర్ అండ్ ఫ్యూరీ'లో వెల్లడించిన యుఎస్ జర్నలిస్ట్
- ఫిజీషియన్ రోనీ జాక్సన్ హెచ్చరికల కారణంగానేనంటున్న అధికారులు
- మొత్తానికి గొడ్డుమాంసం తినడం ఆపిన ట్రంప్

వాషింగ్టన్ : హంబర్గర్... సన్నగా ఉన్న మంటపై ఉడికించిన గొడ్డు మాంసం ముక్కలను బ్రెడ్ మధ్యలో ఉంచి, ఆయిల్ వేస్తూ, కాస్తంత సాస్, చీజ్, ఆనియన్స్ జత చేసి తయారు చేసే రుచికరమైన వంటకం. ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ చైన్ రెస్టారెంట్ మెక్‌డొనాల్డ్స్ ఈ వంటకానికి బిగ్ మాక్ హంబర్గర్ అని పేరు పెడితే, అది వరల్డ్ ఫేమస్ అయిపోయింది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు బిగ్ మాక్ అంటే ఎంతో ఇష్టం. అయితే, ఇప్పుడు ఆయన దానిని తినడం మానేశారు. ఎందుకో తెలుసా? విష ప్రయోగం చేస్తారేమోనన్న భయం. పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, స్వల్ప కాలంలోనే తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఆకాశానికి చేర్చిన ట్రంప్ ఇప్పుడు అమెరికాకు ప్రథమ పౌరుడు. ఇప్పుడు ఆయన గొడ్డు మాంసాన్ని మానేశారని ప్రముఖ అమెరికన్ జర్నలిస్ట్ మిచెల్ వూల్ఫ్ తాను రాసిన తాజా పుస్తకం ఫైర్ అండ్ ఫ్యూరీ'లో వెల్లడించారు. ఎవరైనా గిట్టనివారు తాను తినే ఆహారంలో విషం కలపవచ్చన్న ఆందోళనే ఇందుకు కారణమని చెప్పుకొచ్చారు. ఇది ఇలా ఉండగా, 6.3 అడుగుల ఎత్తు, 108 కిలోల బరువు ఉన్న ఆయన ఒబెసిటీకి దగ్గరగా ఉన్నారని, డైట్ పాటించకుంటే కష్టమని శ్వేత సౌధం ఫిజీషియన్ డాక్టర్ రోనీ జాక్సన్ హెచ్చరించిన కారణంగా కూడా ఆయన గొడ్డు మాంసాన్ని మానేశారని మరికొందరు అంటున్నారు.

అమెరికాకు జీవిత కాలపు అధ్యక్షుడు కావాలి : ట్రంప్

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను అమెరికా అధ్యక్షుడు పొగడ్తలతో ముంచెత్తారు. ఆయన గొప్ప వ్యక్తి అని, చైనాలో గత వందేళ్లలో అత్యంత శక్తిమంతమైన అధ్యక్షుడు ఆయనేనని కొనియాడారు. చైనాలో అధ్యక్ష పదవిని రెండు సార్లు మాత్రమే చేపట్టే నిబంధనను అక్కడి అధికారిక కమ్యూనిస్ట్ పార్టీ శనివారం తొలగించింది. దీంతో జిన్‌పింగ్ నిరవధికంగా ఆ పదవిలో కొనసాగేందుకు మార్గం సుగమం చేసింది. ఈ నేపథ్యంలో శనివారం దక్షిణ ఫ్లోరిడా ఎస్టేట్‌లో నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమంలో రిపబ్లికన్ దాతలను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడుతూ చైనా అధ్యక్షుడిపై ప్రశంశలు కురిపించారు. 'ఆయన ప్రస్తుతం జీవిత కాలపు అధ్యక్షుడు. ఎంతో గొప్ప వ్యక్తి. ఆయన అలా చేయగలిగారు. దీనిని నేను గొప్ప విషయంగా భావిస్తున్నా. అమెరికా కూడా జీవిత కాలపు అధ్యక్షుడిని ఏదో ఒక రోజు కలిగి ఉంటుంది' అని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఆ దేశ అధ్యక్షుడిగా ఒక వ్యక్తి రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశం ఉంది. గతంలో ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ 1932 నుంచి వరుసగా నాలుగు పర్యాయాలు అమెరికా అధ్యక్షుడిగా కొనసాగారు. ఆ తరువాత 1951లో అమెరికా రాజ్యాంగానికి సవరణలు చేసి ఒక వ్యక్తి అధ్యక్ష పదవిని రెండు పర్యాయాల కంటే ఎక్కువ సార్లు చేపట్టకుండా నిబంధన తీసుకువచ్చారు.



జయలలిత సమాధి వద్ద కలకలం



చెన్నై : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత సమాధి వద్ద ఓ పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కలకలం రేపింది. మదురైకి చెందిన అరుళ్ అనే వ్యక్తి మెరీనా తీరం వద్ద ఉన్న జయలలిత సమాధి వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం కూడా డ్యూటీ చేసే నిమిత్తం సమాధి వద్దకు చేరుకున్న అరుళ్ తన రైఫిల్‌తో కాల్చేసుకున్నాడు. ఈ సంఘటనతో వెంటనే అప్రమత్తమైన డ్యూటీలో ఉన్న మిగిలిన పోలీసులు అతన్ని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అరుళ్ చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. కాగా, అతని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉం దని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. సంఘటన స్థలానికి చెన్నై నగర కమిషనర్ ఏకే విశ్వనాథన్ చేరుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.

పాకిస్తాన్‌లో ఓ హిందూ మహిళకు అత్యంత గౌరవం



కరాచీ : పాకిస్తాన్‌లో ఓ అరుదైన ఘట్టం ఆవిష్కృ తమైంది. ముస్లింల ఆధిపత్యం కలిగిన ఈ దేశంలో ఓ హిందూ మహిళకు ఎనలేని గౌరవం దక్కింది. 39 ఏళ్ల కృష్ణ కుమారి కోహ్లీ బిలావల్ భుట్టో జర్దారీకి చెందిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) తరఫున ఆ దేశ ఎగువ సభ సెనేట్‌కు ఎన్నికయ్యారు. సింధ్ ప్రావిన్స్ నుంచి మహిళల కోటాలో ఆమె ఈ అవకాశం దక్కించుకున్నారు. పాక్ సెనేట్‌కు ఎన్నికైన తొలి హిందూ దళిత మహిళ ఆమే కావడం గమనార్హం. గతంలోనూ పీపీపీ తొలిసారిగా ఓ హిందూ మహిళ రత్న భగవాన్ దాస్‌ను సెనేట్‌కు ఎన్నుకుని చరిత్ర సృష్టించింది. ఈ సారి మరో అడుగు ముందుకు వేసి హిందు దళిత మహిళకు ఆ అవకాశం ఇచ్చింది.

అసలు ఆ రోజు ఏమి జరిగిందంటే...

- శ్రీదేవి మరణంపై తొలిసారి నోరు విప్పిన బోనీ కపూర్
- బాల్య మిత్రుడు కోమల్ నహ్తాకు విషయం చెప్పిన బోనీ
- రెండు రోజులు శ్రీదేవి ఒంటరిగా దుబాయిలో మాత్రమే ఉంది
- సర్‌ప్రైజ్ ఇద్దామనే దుబాయి వెళ్లాను
- తాను వెళ్లిన అరగంటలో మొత్తం జరిగిపోయిందన్న బోనీ
- నిద్రపోయి నీట మునిగి ఉండవచ్చు

ముంబయి : గత వారం దుబాయిలో ప్రముఖ నటి శ్రీదేవి మరణంపై అనేక అనుమానాలు, పలు రకాల కథనాలు ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో, ఆమె భర్త బోనీ కపూర్ తొలిసారి నోరు విప్పాడు. తన చిన్ననాటి స్నేహితుడు, ట్రేడ్ అనలిస్ట్ కోమల్ నహ్తాకు అంత్యక్రియలకు కొద్దిసేపటి ముందు అసలు ఏమి జరిగిందన్నది వెల్లడించగా, నహ్తా తమ మొత్తం సంభాషణను ట్విట్టర్ పేజీలో ట్వీట్ చేశారు. నహ్తా కథనం ప్రకారం, బోనీ ఏమి చెప్పారంటే... ఫిబ్రవరి 24న ఉదయం నేను శ్రీదేవితో మాట్లాడాను. సాయంత్రం నేను దుబాయికి వస్తున్నట్టు ఆమెకు చెప్పనేలేదు. నేను దుబాయికి వెళ్లాలన్న ఆలోచనకు జాన్వీ ఓకే చెప్పింది కూడా. శ్రీదేవి ఒంటరిగా ఉంటే భయపడుతుందని, పాస్‌పోర్ట్ తదితరాలను ఎక్కడైనా పెట్టి మరచిపోతుందన్నది జాన్వీ భయం. గడచిన 24 సంవత్సరాల్లో నేను, శ్రీదేవి కలసి విదేశాలకు కేవలం రెండు సార్లు వెళ్లాము. న్యూజెర్సీ, వాంకోవర్‌లకు శ్రీదేవి వెళ్లినప్పుడు కూడా నేను వెళ్లలేదు. అప్పుడు ఓ స్నేహితుడిని తోడుగా పంపాను. రెండు రోజులు శ్రీదేవి ఒంటరిగా విదేశాల్లో ఉండడం దుబాయిలోనే జరిగింది. ఫిబ్రవరి 20న ఓ వివాహం నిమిత్తం నేను, శ్రీదేవి, ఖుషీ దుబాయి వెళ్లాం. 22న లక్నోలో ఓ సమావేశం ఉండడంతో దానికి హాజరయ్యేందుకు నేను వెనక్కు వచ్చాను. 22, 23 తేదీల్లో జుమేరా ఎమిరేట్స్ టవర్ హోటల్‌లోని 2201 నంబర్ రూములో బస చేసిన శ్రీదేవి, జాన్వీ కోసం షాపింగ్ చేసింది. ఆమెకు సర్‌ప్రైజ్ ఇవ్వాలన్న ఉద్దేశంతో ఫిబ్రవరి 24న మధ్యాహ్నం నేను బయలుదేరాను. దుబాయి కాలమానం ప్రకారం సాయంత్రం 6.20 గంటలకు శ్రీదేవి దగ్గరికి వెళ్లాను. నన్ను చూసి ఆమె ఆశ్చర్యపోయింది. ఓ పావుగంట మాట్లాడుకున్న తరువాత ఫ్రెషప్ అయి, రొమాంటిక్ డిన్నర్‌కు వెళదామని చెప్పాను. దానికి శ్రీదేవి ఓకే చెప్పి, స్నానం చేసేందుకు బాత్ రూమ్‌కు వెళ్లింది. నేను కాసేపు టీవీ చూస్తూ గడిపాను. 8 గంటలైనా ఆమె బయటకు రాకపోవడంతో, హోటల్‌లో రద్దీ పెరుగుతుందన్న ఉద్దేశంతో నేనే రెండు సార్లు పెద్దగా పిలిచినా స్పందన లేదు. ఆపై డోర్ తట్టినా సమాధానం లేదు. లోపల ట్యాప్ ఆన్ చేసినట్టు శబ్దం వినిపించింది. ఎటువంటి మాటలూ రాకపోవడంతో ఆందోళనతో డోర్ తెరిచే ప్రయత్నం చేశాను. లోపలి వైపు బోల్ట్ పెట్టక పోవడంతో వెంటనే డోర్ తెరచుకుంది. లోపల బాత్ టబ్‌లోని నీటిలో చలనం లేకుండా శ్రీదేవి కనిపించింది. దీంతో ఒక్కసారిగా భూమి బద్దలైపోయినట్లయింది అని బోనీ కపూర్ వెల్లడించినట్టు కోమల్ వెల్లడించాడు.

మా అమ్మానాన్నల బంధాన్ని అపహాస్యం చేయకండి

- శ్రీదేవి తనయ జాన్వీ వేడుకోలు
- శ్రీదేవి, బోనీ అన్యోన్య దంపతులు
- వారి ప్రేమను కించపరచవద్దు
- అభిమానులకు జాన్వీ కపూర్ వినతి



ముంబయి : తన తల్లిదండ్రులు శ్రీదేవి, బోనీ కపూర్ ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, వారి మధ్య ఉన్న బంధాన్ని అపహాస్యం చేయవద్దని వారి పెద్ద కుమార్తె జాన్వీ వేడుకుంది. శనివారం తన మనో వేదనను తెలుపుతూ, తల్లి శ్రీదేవిని ఉద్దేశించి రాసిన ఓ లేఖను పోస్టు చేసిన జాన్వీ ఆపై మరో పోస్టు పెట్టింది. ప్రతి ఒక్కరూ వారి వారి తల్లిదండ్రులను ప్రేమించాలని, తన తల్లి ఆత్మ శాంతి కోసం ప్రార్థించాలని, అదే తనకు అభిమానులు ఇచ్చే పుట్టిన రోజు బహుమానమని చెప్పింది. తన తల్లిదండ్రులు ఒకరిని ఒకరు అర్థం చేసుకున్న అన్యోన్యమైన జంట అని, వారు ప్రేమించుకున్నారని, వారి ప్రేమను కించపరచవద్దని వేడుకుంది. వారి బంధాన్ని గౌరవించాలని కోరింది. తాను, ఖుషీ తల్లిని కోల్పోతే, తమ తండ్రి సర్వస్వాన్నే పోగొట్టుకున్నారని వాపోయింది. తామిద్దరికీ తల్లిగా, తండ్రికి సహచరిగా ఆమె తన పాత్రను సమర్థంగా పోషించిందని వెల్లడించింది.





శ్రీదేవి అభిమానులకు శిల్పా శెట్టి కానుక

అతిలోకసుందరి శ్రీదేవితో కలసి పంచుకున్న క్షణాలను వీడియో రూపంలో బాలీవుడ్ బ్యూటీ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. ఆ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. నిర్మాత కరణ్ జోహార్ తన మిత్రులైన శ్రీదేవి, శిల్పాశెట్టి, మనీష్ మల్హోత్రాలను తన ఇంటికి పిలిచి విందు ఏర్పాటు చేశారు. ఆ దృశ్యాలను వీడియోలో చూడవచ్చు. అమ్మ వంటి శ్రీదేవితో కలసి ఉన్నామని ఈ వీడియోలో వారంతా చెప్పారు. శ్రీదేవి నటించిన 'మామ్' చిత్రం త్వరలోనే విడుదల కాబోతోందని సూచిస్తూ, దానిని అందరూ థియేటర్లకు వెళ్లి చూడాలని వారు కోరారు. శ్రీదేవితో సరదాగా గడిపిన వీడియోను శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. 'ఈ సంతోషకరమైన ఆదివారం నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నేను ఎప్పుడూ నిన్ను ప్రేమతో ఇదే విధంగా గుర్తు పెట్టుకుంటాను. శ్రీదేవిని ప్రేమించే వారి కోసం ఈ వీడియో' అని శిల్పా శెట్టి తన సందేశంలో పేర్కొంది.

'వైట్ హౌస్'పై కాల్పులు జరిపి ఆపై...



వాషింగ్టన్ : గుర్తు తెలియని వ్యక్తి ఒకరు అమెరికా అధ్యక్ష భవనం 'వైట్ హౌస్' భద్రత సిబ్బందికి, ఉన్నతాధికారులకు ముచ్చెమటలు పట్టించాడు. ఏకంగా వైట్ హౌస్‌పై కాల్పులు జరిపిన ఆ దుండగీడు తనకు తానే కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. వైట్ హౌస్ సిబ్బంది కథనం ప్రకారం, ఓ సాయుధుడు శనివారం మధ్యాహ్నం అధ్యక్ష భవనం వద్దకు చేరుకున్నాడు. తన వెంట తెచ్చుకున్న తుపాకీతో పెన్సిల్వేనియా అవెన్యూ వద్ద కొన్ని రౌండ్లు కాల్పులు జరిపాడు. కాల్పుల ఘటనలో ఒక్కసారిగా అప్రమత్తమైన సిబ్బంది సాయుధుడిని పట్టుకునేందుకు చూడగా తుపాకీతో కాల్చుకుని బలవన్మరణం పొందాడు. కాల్పుల నేపథ్యంలో వైట్ హౌస్ వద్ద చోటు చేసుకున్న భయానక పరిస్థితులకు సంబంధించిన వీడియో ట్వీటర్‌లో వైరల్‌గా మారింది. కాగా, శనివారం ఫ్లోరిడా పర్యటనలో ఉన్న ట్రంప్ దంపతులు సాయంత్రానికి వైట్‌హౌస్‌కు రావాల్సి ఉంది. వారు మరి కాసేపట్లో వైట్‌హౌస్‌కు వస్తారని అనుకున్న సమయంలో అక్కడ కాల్పులు చోటు చేసుకున్నాయి. అయితే, కాల్పులు జరిగిన సమయంలో వైట్‌హౌస్‌లో ట్రంప్ దంపతులు లేకపోవడం, వారు ఇంకా ఫ్లోరిడా పర్యటనలోనే ఉండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గత నెల 23న ఓ మహిళ తన కారుతో అధ్యక్ష భవనం వద్ద బీభత్సం సృష్టించగా, వైట్ హౌస్ సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

పంజాబ్ కోచ్‌గా వెంకటేశ్ ప్రసాద్



మొహాలి : టీమిండియా మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్‌ను పంజాబ్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. బీసీసీఐ జూనియర్ చీఫ్ సెలక్టర్ పదవికి రాజీనామా చేసిన మూడు రోజుల్లోనే ఆయన కింగ్స్ బృందంలో చేరడం గమనార్హం. ఐపీఎల్ 11వ సీజన్ సందర్భంగా కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు తమ సహాయక బృందాన్ని ప్రకటించింది. టీమిండియా మాజీ పేసర్, బీసీసీఐ జూనియర్ నేషనల్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటేశ్ ప్రసాద్‌ను జట్టు బౌలింగ్ కోచ్‌గా నియమించాం అని పంజాబ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు బ్రాడ్‌హడ్జ్‌ను మూడు సీజన్లకు ప్రధాన కోచ్‌గా ఎంపిక చేసింది. టీ20ల్లో 7000 పరుగులకు పైగా సాధించిన హడ్జ్ మాజీ డ్యాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ మార్గదర్శనంలో జట్టులో కీలక మార్పులు చేసి ముందుకు నడిపించగలడని ఆశాభావం వ్యక్తం చేసింది. ఢిల్లీ మాజీ ఆటగాడు మిథున్ మన్హాస్ సహాయక కోచ్‌గా ఎంపికయ్యారు. నిశాంత్ ఠాకూర్‌ను స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌గా, శైమల్ వల్లభ్‌జీని టెక్నికల్ కోచ్‌గా, నిషాంత బోర్డొలైను ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపిక చేశారు. వెంకటేశ్ ప్రసాద్ బౌలింగ్ కోచ్‌గా తమ బృందంలో చేరినందుకు సెహ్వాగ్ ఆనందం వ్యక్తం చేశాడు.

శ్రీలంకకు టీమిండియా


ముంబయి : శ్రీలంక, బంగ్లాదేశ్‌తో జరిగే ముక్కోణపు టీ20 సిరీస్ కోసం రోహిత్‌శర్మ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు ఆదివారం నాడు శ్రీలంకకు బయలుదేరి వెళ్లింది. ఆల్‌టైమ్ కెప్టెన్ విరాట్ కోహ్లీ, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీలకి సెలక్టర్లు విశ్రాంతి కల్పించడంతో భారత్‌కు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నాడు. ఆటగాళ్లు శ్రీలంకకు బయలుదేరే ముందు తీసిన చిత్రాలను బీసీసీఐ తన అధికారిక ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రయాణానికి మేమంతా సిద్ధం అన్న వ్యాఖ్యను జతచేసింది. సారథి రోహిత్ శర్మ, సురేశ్ రైనా, జయదేవ్ ఉనద్కత్, యజువేంద్ర చాహల్, అక్షర్ పటేల్, దీపక్ హుడా, వాషింగ్టన్ సుందర్, విజయ్ శంకర్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ తదితరులు బీసీసీఐ పోస్ట్ చేసిన ఫొటోల్లో ఉన్నారు. ముమ్మందు ఐపీఎల్‌తో పాటు ప్రపంచ కప్ టోర్నమెంట్ వంటి పెద్ద సిరీస్‌లు ఉండటంతో పేసర్లు భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. యువ ఆటగాళ్లు రిషబ్ పంత్, దీపక్ హుడా, వాషింగ్టన్ సుందర్,





మహ్మద్ సిరాజ్, ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌కు జట్టులో చోటిచ్చింది. మార్చి 6 నుంచి ఈ సిరీస్ ప్రారంభం అవుతుంది. తొలి పోరులో భారత జట్టు శ్రీలంకతో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మ్యాచ్‌లన్నీ కొలంబో ప్రేమదాస స్టేడియంలో జరుగనున్నాయి.

మ్యాచ్ రిఫరీగా క్రిస్ బ్రాడ్



శ్రీలంక, భారత్, బంగ్లాదేశ్ జట్లు పాల్గొనే టీ20 ట్రై సిరీస్ మార్చి 6న ప్రారంభంకానుంది. శ్రీలంక 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఐతే ఈ సిరీస్‌కు మ్యాచ్ రిఫరీగా క్రిస్ బ్రాడ్‌ను నియమించినట్లు సమాచారం. బ్రాడ్ ఇప్పటి వరకు 461 అంతర్జాతీయ మ్యాచ్‌లకు రిఫరీగా వ్యవహరించాడు. అందులో 93 టెస్టులు, 294 వన్డేలు, 74 టీ20 మ్యాచ్‌లున్నాయి. ఈ టోర్నమెంట్‌లో అన్ని మ్యాచ్‌లు కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరగనున్నాయి. టోర్నీలో ఆరంభ మ్యాచ్ ఆతిథ్య లంక, భారత్ మధ్య జరగనుంది. టీమిండియాకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా.. శిఖర్ ధావన్ వైస్ కెప్టెన్‌గా నియమితులైన విషయం తెలిసిందే.

కేకేఆర్ సారథిగా దినేశ్ కార్తిక్



కోల్‌కతా : గౌతమ్ గంభీర్‌ను తప్పించిన అనంతరం కోల్‌కతా నైట్ రైడర్స్ సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారన్న ఉత్కంఠకు తెరపడింది. జట్టులోని పలువురు సీనియర్ల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ.. చివరికి ఆ అదృష్టం దినేశ్ కార్తిక్‌కు దక్కింది. ఈ విషయాన్ని జట్టు సీఈవో వెంకీ మైసూర్ ఆదివారం ప్రకటించారు. ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మాట్లాడుతూ వెంకీ ఈ విషయాన్ని వెల్లడించారు. కార్తిక్‌ను ఎంచు కోవడానికి గల కారణాలను వివరించారు. జట్టులో దీర్ఘకాలిక మార్పు కోసం చూస్తున్నాం.. గౌతం గంభీర్ స్థానాన్ని భర్తీ చేయగల సామర్థ్యం ఎవరిలో ఉంది అని పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నాం. సీనియర్ ఆటగాళ్లైన క్రిస్ లీన్, రాబిన్ ఊతప్పల పేర్లు కూడా పరిశీలించి.. చివరికి దినేశ్ కార్తిక్‌కు ఆ బాధ్యతలు అప్పగించాం. రాబిన్ ఊతప్పను వైస్ కెప్టెన్‌గా నియమించాం. అని వెంకీ తెలిపారు. దినేశ్ కార్తిక్‌ను జనవరిలో నిర్వహించిన ఐపీఎల్ వేలంలో కొల్‌కతా రూ.7.4 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. తనకు జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించడంపై కార్తిక్ సంతోషం వ్యక్తం చేశాడు. గత పదేళ్లుగా కోల్‌కతా జట్టు మంచి ప్రదర్శన చేస్తూ వస్తోంది. జట్టు గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. నాకు ఈ బాధ్యతలు అప్పగించడాన్ని గౌరవంగా భావిస్తున్నా. మా జట్టులో యువ ఆటగాళ్లు, సీనియర్ ప్లేయర్లు ఉన్నారు. కోచ్ కల్లీస్ నేతృత్వంలో జట్టును మరింత ముందుకు తీసుకువెళ్తాను అని అన్నారు. కోల్‌కతాకు రెండు సార్లు ట్రోఫీ అందించిన గౌతమ్‌గంభీర్‌ను ఆ జట్టు తన వద్ద అట్టిపెట్టుకోకుండా ఐపీఎల్ వేలానికి వదిలేసింది. చివరికి గౌతీని ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్టు దక్కించుకుంది.

వన్డేలపై ఉనద్కర్ ఆసక్తి



ముంబయి : టీ20 ఫార్మాట్‌లో రాణిస్తున్న ఎడమచేతి వాటం యువ పేసర్ జయదేవ్ ఉనద్కత్ వన్డేల్లోనూ అడుగు పెట్టాలని కోరుకుంటున్నాడు. ప్రపంచకప్ జట్టులో ఆడాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. బంగ్లాదేశ్, శ్రీలంకతో జరిగే ముక్కోణపు టీ20 సిరీస్‌కు ఎంపికైన అతడు జట్టుతో కలిసి శ్రీలంక బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడాడు. జింబాబ్వేతో 2016లో జరిగిన టీ20లో అరంగేట్రం చేసిన ఉనద్కత్ ఏడాది తర్వాత డిసెంబర్‌లో శ్రీలంక సిరీస్‌లో తిరిగి చోటు దక్కించుకున్నాడు. తాజా దక్షిణాఫ్రికా సిరీస్‌లోనూ ఫర్వాలేదనిపించాడు. ఇప్పుడు నిదాస్ టీ20 ట్రోఫీకి ఎంపికయ్యాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో చోటు దక్కించుకోవాలని కోరుకుంటున్నాడు. వన్డేల్లోకి అడుగు పెట్టేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటాను. నైపుణ్యం ప్రదర్శిస్తే జట్టు మేనేజ్ మెంట్, సారథి మద్దతు లభిస్తుంది. గతంలో శ్రీలంకతో ఆడిన అనుభవం ఉంది. అదే ఇప్పుడు నాకు ఉపయోగపడుతుంది. అప్పుడూ టీ20లే ఆడాను. ఇప్పుడు ఆడేదీ టీ20 లే. అప్పుడు ఆడిన వారే ఉంటారు కాబట్టి వారికి అనుగుణంగా ప్రణాళికలు రచించి అమలు చేస్తాను అని జయదేవ్ అన్నాడు. ఈ ముక్కోణపు సిరీస్ నాకో మంచి అవకాశం. ఇప్పటికే కొన్ని సిరీస్‌లు ఆడాను కాబట్టి జట్టులో కుదురుకోగలిగాను. అంతర్జాతీయ స్థాయిలో నా నైపుణ్యాలు ప్రదర్శిస్తాననే విశ్వాసం కలిగింది. దక్షిణాఫ్రికా సిరీస్ నేను నేర్చు కోవడానికి పాఠం లాంటింది. అక్కడి వికెట్లు చాలా భిన్నంగా ఉంటాయి. అక్కడ బౌలింగ్ చేసిన అనుభవం పనికొస్తుంది అని ఉనద్కత్ పేర్కొన్నాడు.

చేతికొచ్చిన అవకాశాలు వృథా చేసి...!

చివరికి 1-1తో డ్రా

అజ్లాన్ షా హాకీ టోర్నమెంట్



ఇఫో (మలేసియా) : చావు తప్పి కన్ను లొట్టబోయింది అన్న చందంగా ఉంది భారత హాకీ జట్టు ప్రదర్శన. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా తొమ్మిది పెనాల్టీ కార్నర్ అవకాశాలను వృథా చేసింది సర్దార్ సింగ్ నేతృత్వంలోని యువ భారత జట్టు. చివరికి తగిన మూల్యమే చెల్లించుకుంది. అజ్లాన్ షా హాకీ టోర్నీలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌ను 1-1తో డ్రాగా ముగించింది. యువ ఆటగాడు శీలానంద్ లర్కా (14వ నిమిషం) భారత్ తరఫున ఏకైక గోల్ నమోదు చేశాడు. అతడి కెరీర్‌లో ఇదే తొలి గోల్. 53వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు మార్క్ గ్లెగ్‌హార్న్ పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసి మ్యాచ్‌ను 1-1తో ముగించాడు. ప్రస్తుత డ్రాతో టోర్నీలో భారత్ ఆరో స్థానంలో నిలిచింది. తొలి మ్యాచ్‌లో ఒలింపిక్ ఛాంపియన్ అర్జెంటీనా చేతిలో 2-3తో ఓడిన టీమిండియా ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో పూర్తిగా అనుభవలేమిని ప్రదర్శించింది. అందివచ్చిన తొమ్మిది పెనాల్టీ కార్నర్ అవకాశాల్లో కనీసం నాలుగింటిని గోల్స్‌గా మలచలేకపోయింది. ఇంగ్లాండ్ డిఫెన్స్ విభాగం భారత్ దాడులను బాగా అడ్డుకుంది. తొలి క్వార్టర్ చివర్లో శీలానంద్ గోల్ చేసి భారత్‌ను 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. ఆ తర్వాత రెండు జట్లు గోల్ కోసం బాగానే పోరాడాయి. ముఖ్యంగా టీమిండియా గోల్స్ చేయడంలో విఫలం కాగా ఇంగ్లాండ్ డిఫెన్స్ విభాగం అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆ జట్టు గోల్ కీపర్ హారీ గిబ్సన్ భారత్ గోల్స్ చేయకుండా అడ్డుకున్నాడు. చివర్లో మార్క్ గోల్ చేయడంతో 1-1తో మ్యాచ్ ముగిసింది. భారత్ మంగళవారం ప్రపంచ నంబర్ వన్ ఆస్ట్రేలియాతో తలపడనుంది.

అదే బౌలర్.. మరో రాకాసి బంతి

- మైదానంలో తలకు బంతి తగిలి విలవిల్లాడిన బ్యాట్స్‌మన్
- ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్ టోర్నీలో మరో ప్రమాదం
- ప్రాణాపాయం తప్పడంతో ఊపిరిపీల్చుకున్న క్రికెట్ లోకం



మెల్‌బోర్న్ : తలకు రాకాసి బంతి తగిలి మైదానంలోనే ప్రాణాలు విడిచాడు ఆస్ట్రేలియా యువ క్రికెటర్ ఫిలిప్ హ్యూస్. ఆ రోజు అతడికి బౌలింగ్ వేసింది సీన్ అబాట్. అదే బౌలర్ మరోసారి ఇలాంటి ఉదంతంలోనే చిక్కుకున్నాడు. చివరికి బ్యాట్స్‌మన్‌కు ఆపద ఏమీ లేదని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నాడు. ఆస్ట్రేలియా దేశావాళీ క్రికెట్ టోర్నీ షెఫీల్డ్ షీల్డ్‌లో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఫాస్ట్ బౌలర్ సీన్ అబాట్ న్యూ సౌత్ వేల్స్ తరఫున ఆడుతున్నాడు. మెల్‌బోర్న్ జంక్షన్ ఓవల్‌లో మ్యాచ్ జరుగుతోంది. విక్టోరియా బ్యాట్స్‌మన్ విల్ పుకోవ్‌స్కీకి షార్ట్ పిచ్‌లో బంతి విసిరాడు. అయితే ఆ బంతి అనూహ్యంగా వచ్చి బ్యాట్స్ మన్ హెల్మెట్‌లో చిక్కుకుంది. దీంతో మైదానంలో నిలబడేందుకు తడబడిన పుకోవ్‌స్కీ వద్దకు వైద్య సిబ్బంది హుటాహుటిన చేరుకొని చికిత్స కేంద్రానికి తరలించారు. బంతి తగిలిన తర్వాత కోలుకోవడానికి బ్యాట్స్‌మన్‌కు చాలా సమయం పట్టడం గమనార్హం. పాపం! పుకోవ్‌స్కీకి చికిత్స జరుగుతున్నంత సేపూ అబాట్ ఇబ్బందికరంగా కనిపించాడు. 2014 నవంబర్‌లో సిడ్నీ క్రికెట్ మైదానంలో అతడు విసిరిన రాకాసి బంతికే హ్యూస్ చనిపోవడంతో అతనెంతో కుంగి పోయాడు. ఈ రోజూ పుకోవ్‌స్కీ కోలుకునేంత వరకు బాధపడుతూనే ఉన్నాడు. భావోద్వేగానికి గురైన అతడు స్థిమితపడేంత వరకు తిరిగి బౌలింగ్ చేయలేదు. మరోవైపు 20 ఏళ్ల పుకోవ్‌స్కీ హెల్మెట్‌కు బౌన్సర్లు తగలడం కొత్తేమీ కాదు. గతంలో అతడికి బంతి తగలడం తో మూడు నెలల వరకు క్రికెట్ ఆడలేదు.

ఒక్క పరుగు వ్యవధిలో 5 వికెట్లు

అద్భుతాన్ని ఆవిష్కరించిన తాహీర్



షార్జా : క్రికెట్ అనేది ఫన్నీ గేమ్. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అస్సలు ఊహించలేం. అందులోనూ టీ 20 క్రికెట్ వచ్చిన తర్వాత ఈ గేమ్ స్వరూపమే మారిపోయింది. బంతికో ఫోర్.. బంతికో వికెట్‌గా అన్న మాదిరిగా టీ20 ఫార్మాట్ తయారైందనడంలో ఎటువంటి సందేహం లేదు. తాజాగా పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో ఒక జట్టు పరుగు వ్యవధిలో ఐదు వికెట్లను కోల్పోవడమే ఇందుకు ఉదాహరణ. శనివారం క్వెట్టా గ్లాడియేటర్స్-ముల్తాన్ సుల్తాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గ్లాడియేటర్స్ 15.4 ఓవర్లలో 102 పరుగులకు కుప్పకూలింది. 101 పరుగుల వద్ద ఆరో వికెట్‌ను కోల్పోయిన గ్లాడియేటర్స్.. మరో పరుగు మాత్రమే చేసి మిగతా వికెట్లను నష్టపోయింది. దాంతో పరుగు వ్యవధిలో ఐదు వికెట్లను కోల్పోయి స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఇందులో ముల్తాన్ సుల్తాన్స్ తరఫున ఆడుతున్న దక్షిణాఫ్రికా స్పిన్నర్ తాహీర్ హ్యాట్రిక్ వికెట్లను సాధించడం మరొక విశేషం. తాహిర్ స్పిన్ దెబ్బకు గ్లాడియేటర్స్ విలవిల్లాడుతూ హ్యాట్రిక్‌ను సమర్పించుకుంది. చివరి ఐదు వికెట్లలో మూడు డకౌట్లు ఉండటం గమనార్హం. ఇది పీఎస్ఎల్ చరిత్రలో మూడో హ్యాట్రిక్‌గా నమోదైంది. ఆపై 103 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ముల్తాన్ సుల్తాన్స్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. కుమార సంగక్కరా (51 నాటౌట్), షోయబ్ మస్సూద్ (26 నాటౌట్), అహ్మద్ షెహజాద్ (27)లు తమ జట్టు ఘన విజయానికి సహకరించారు.

అర్హత దక్కేది ఎవ్వరికో..?

- నేటి నుంచే ప్రపంచకప్ అర్హత టోర్నీ
- అందరి దృష్టి వెస్టిండీస్ ఆటతీరుపైనే



హరారే : వన్డే ప్రపంచకప్ ముగింట మరో మినీ సమరం..టోర్నీలో మిగిలున్న రెండు బెర్తులు దక్కించుకోవడం కోసం అసోసియేట్ దేశాలతో పాటు వెస్టిండీస్, జింబాబ్వే, అఫ్గానిస్థాన్ లాంటి జట్లు ఈసారి బరిలో ఉన్నాయి. ముఖ్యంగా రెండుసార్లు ఛాంపియన్ (1975, 1979) తొలిసారి క్వాలిఫయర్స్ టోర్నీ ఆడే పరిస్థితిని తెచ్చుకుంది. క్రిస్ గేల్ లాంటి విధ్వంసక ఆటగాడు ఉన్న విండీస్.. మరి ఈ సవాల్‌ను ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

10 జట్లు... రెండు గ్రూపులు : క్వాలిఫయర్స్ టోర్నీలో పాల్గొనే 10 జట్లను గ్రూప్‌కు ఐదు జట్ల చొప్పున ఏ, బి గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టూ తమ గ్రూపులోని అన్ని జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. గ్రూపులో తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్‌సిక్స్ చేరతాయి. సూపర్ సిక్స్‌లో టాప్ రెండు స్థానాల్లో నిలిచిన జట్లు 2019 ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తాయి.

రహానెకు రూ.7లక్షలు.. రోహిత్‌కు ఆరు

ముంబయి టీ20 లీగ్ కోసం వేలం



ముంబయి : త్వరలో ఆరంభంకానున్న ముంబయి టీ20 లీగ్ కోసం నిర్వహించిన వేలంలో టీమిండియా వైస్ కెప్టెన్ అజింక్య రహానె, ముంబయి ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అత్యధిక ధర రూ.7లక్షలు పలికారు. ముంబయి నార్త్ రహానెను.. ముంబయి నార్త్ ఈస్ట్ సూర్యకుమార్‌ను పోటీపడి కొనుగోలు చేశాయి. వేలంలో వీరిద్దరికే అత్యధిక ధర లభించడం విశేషం. మరోవైపు టీమిండియా స్టార్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మకు రూ.6లక్షలు వెచ్చించి ముంబయి నార్త్ వెస్ట్ కొనుగోలు చేసింది. విరాట్ కోహ్లీ స్థానంలో శ్రీలంకలో మార్చి 6 నుంచి 18 మధ్య జరిగే టీ20 ట్రైసిరీస్‌లో భారత జట్టుకు రోహిత్ సారథిగా వ్యవహరించనున్న విషయం తెలిసిందే. మరోవైపు ట్రై సిరీస్‌లో చోటుకోల్పోయిన శ్రేయాస్ అయ్యర్‌ను ముంబయి నార్త్ సెంట్రల్ రూ.5లక్షలకు సొంతం చేసుకుంది. సీనియర్ ఆల్‌రౌండర్ అభిషేక్ నాయర్‌ను ముంబయి సౌత్, ముంబయి సౌత్ సెంట్రల్.. సిద్దేశ్ లాడ్‌ను రూ.4లక్షలు వెచ్చించి ప్రధాన ఆటగాడిగా ఎంపిక చేసుకున్నాయి. అండర్-19 ప్రపంచకప్‌లో టీమిండియాకు నాయకత్వం వహించిన పృథ్వీ షాను ముంబయి నార్త్ రూ.2.80 లక్షలు, పేసర్ ధవళ్ కులకర్ణిని ముంబయి నార్త్ ఈస్ట్ రూ.1.50లక్షలకు వేలంలో కొనుగోలు చేశాయి. వాంఖడే స్టేడియంలో మార్చి 11 నుంచి 21 మధ్య టీ20 లీగ్ జరగనుంది.

అరుణారెడ్డి ప్రభుత్వం నజరానా

- రూ.2 కోట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్
- ప్రగతి భవన్‌లో ఘనంగా సన్మానం





హైదరాబాద్ : ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్‌లో జరిగిన జిమ్నాస్టిక్ ప్రపంచ కప్ పోటీల్లో గెలిచిన బుద్దా అరుణా రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ నజరానా ప్రకటించారు. ప్రపంచ పోటీల్లో హైదరాబాద్ అమ్మాయి అరుణ కాంస్య పతకం సాధించడం అభినందనీయ మన్నారు. అరుణారెడ్డికి 2 కోట్ల రూపాయల నగదు ప్రోత్సాహం ప్రకటించారు. ప్రపంచ కప్ టోర్నీలో కాంస్య పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా అరుణారెడ్డి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె ఆదివారం నాడు ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశారు. ముఖ్యమంత్రి ఆమెను అభినందించి, సత్కరించ డమే గాక నగదు ప్రోత్సాహం ప్రకటించారు. ఆమె కోచ్ బ్రిజ్ కిశోర్‌కు కూడా సాయం అందించాలని సంబంధిత శాఖల వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్రీడల మంత్రి పద్మారావు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, అరుణారెడ్డి తల్లి సుభద్రమ్మ, సోదరి పావని తదితరులు పాల్గొన్నారు.

టాప్‌టీమ్స్ ఆడుతున్నా... ఆదరణ కరువు!



దర్బన్ : ఆడుతున్నవి అగ్రశేణి జట్లు. ఆట అత్యద్భుతం. ప్రపంచంలోనే రెండు, మూడు ర్యాంకుల్లో ఉన్న జట్లు హోరా హోరీగా తలపడుతున్నాయి. అయినా అదేం విచిత్రమో! జనాలు రావడమే లేదు! సఫారీగడ్డపై కింగ్స్‌మెయిడ్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడుతున్నాయి. రెండు బృందాల్లోనూ చురకత్తుల్లా బంతులు విసిరే పేసర్లు, బంతిని ఒడుపుగా బౌండరీకి తరలించే స్ట్రోక్ ప్లేయర్లకు కొదవ లేదు. గురువారం రెండు జట్ల మధ్య మొదలైన మొదటి టెస్టుకు తొలి రోజు 3,975 మంది అభిమానులు హాజరయ్యారు. రెండో రోజు శుక్రవారం ఈ సంఖ్య 4,865కు పెరిగింది. దాదాపు 18,000 సామర్థ్యం గల ఈ స్టేడియం జనాలు లేక బోసిపోతోంది. టికెట్ల ధరలు సైతం ఎక్కువగా ఏమీ లేవు. విద్యార్థులు, పింఛన్ గ్రహీతలకు 60 ర్యాండ్లు (5.03 డాలర్లు), పెద్దలకు 100 ర్యాండ్లు (8.39 డాలర్లు). ఇక ఎక్కువ ధర వచ్చేసి 230 ర్యాండ్లు. టికెట్లు తక్కువ ధరల్లో ఉండటం వల్ల ఆహారం, పానీయాలు, పార్కింగ్‌కు ఎక్కువ డబ్బులు వినియోగించుకోవచ్చు. అయినా ఈ మైదానంలోకి జనాలు రావడం లేదు. అదేంటో 1992/93 నుంచి దర్బన్‌లో టెస్టులకు జనాలు ఎక్కువగా రారు. ఎప్పుడో గానీ 10,000కు చేరుకోరు. తాము ఎంతగా ప్రచారం చేసిన అభిమానులు స్టేడియాలకు రావడం లేదని దక్షిణాఫ్రికా క్రికెట్ సంఘం పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రగ్బీ జట్టు షార్క్స్ మ్యాచ్ జరుగుతుండటం, క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం, స్థానికులకు క్రికెట్‌పై ఆసక్తి లేకపోవడం కారణాలని వారు అంటున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·